ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 257, పేజీలు : 12 వెల : 6.50

అప్ఘాన్‌లో మూడోసారి భూకంపం 9లో

మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్‌కు 35 సీట్లు ఖాయం

# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

● విశాఖ, తిరుపతి, బెంగళూరుకు సమీపంలో ఏర్పాటు ● విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ వర్సిటీ ● కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ పార్కుపై దృష్టి: సిఎం జగన్



**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విశాఖపట్టణం, తిరుపతి,బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాంతంలోను మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం సత్వర చర్యలను ఏర్పాటు చేసింది. ఐటీరంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఈ కాన్సెప్ట్ సిటీల కార్యచరణ చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.ఎప్పటికప్పుడు ఈ అంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికార యంత్రాంగంతో కోఆర్డినేషన్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రతిపాదనలను అనుసరించి విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తారు. ఐటి కాన్సెప్ట్ సిటీల వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నది సిఎం జగన్ ఆకాంక్ష,ఇదే సందర్భంలో ఐటి రంగ అభివృద్ధిలో భాగంగానే మరో మూడేళ్లల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ,కొత్తగా వస్తున్న ఐటీ,ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించేదిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణతో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు.గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు, సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్‌తీసుకుని వెళ్లేవిధంగా ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు. గ్రామ పంచాయతీవరకు అన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్లాలన్నారు. వినియోగదారుడు ఏ సామర్థ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాల న్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై నిర్దిష్టమైన కార్యచరణను సిద్ధం చేయాలన్నారు.గ్రామాల్లో నెట్‌వర్కు పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు. దీనివల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయాటానికి అవకాశం ఉంటుందన్నారు. మానవ జీవనవిధానాల్లో ఇప్పుడు ≫2



అగ్రసేన్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

## శాంతి, సౌభ్రాతృత్వం, రాజనీతిజ్ఞతల కలబోత అగ్రసేన్ మహరాజ్

### గొప్ప పాలనాదక్షుడాయన: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ప్రధాని మోడీ నేతృత్వంలో గొప్ప ఆర్థికశక్తిగా భారత్ : యుపి మంత్రి నందగోపాల్**

**సామాజిక, ఆర్థికాభివృద్ధిలో వైశ్ సమాజానిదే కీలకపాత్ర: డా. గిరీష్ కుమార్ సంఘీ**

**ఘనంగా అగ్రసేన్ మహరాజ్ 5147వ జయంతి వేడుకలు**

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** శాంతి, సౌభ్రాతృత్వంతో సమాజంలోని అన్ని వర్గాల సంతులిత అభివృద్ధే ధ్యేయంగా అగ్రసేన్ మహారాజ్ రాజనీతిజ్ఞతతో పరిపాలన చేశాడని కేంద్ర పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అగ్రసేన్ మహారాజ్ త్యాగ నిరతి, సహృదయతకు మారు పేరుగా నిలిచారనీ, సంపద సృష్టికి మానవ వనరులను సిద్ధం చేసిన గొప్ప పాలనాదక్షుడు అగ్రసేన్ మహారాజ్ శ్లాఘించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని అగ్రసేన్ మహారాజ్ విగ్రహం వద్ద అఖిల ≫2

## జనసేనతో సమన్వయానికి టిడిపి కమిటీ

**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త:** జనసేనతో సమన్వయం కోసం తెలుగు దేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది, కమిటీ సభ్యులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయు,సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు,పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య ఉన్నారు. టిడిపి-జననేన కార్యక్రమాలను ఈ కమిటీ సమన్వయం చేయనుంది వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని రెండు పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసేందుకు జెఎస్పీ నాదెండ్ల మనోహర్‌తో ఏర్పాటు చేసుకుని ఉండేందు పవన్ చర్యలు చేపట్టారు. టిడిపి అంతర్గత నిర్మాణాన్ని బట్టి తమ అలెన్‌యన్స్ ఉంటుందని మనోహర్ తెలిపారు. టిడిపి వర్గాల సమాచారాన్ని జనసేనకు ఉభయ గోదావరి జల్లాల ప్రస్తావన లేకుండా రాజ మండ్రిలో కీలక నిర్ణయ తీసుకుంది.

# దసరా ఉత్సవాలు ఆరంభం

## కనకదుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15, ప్రభాత'వార్త' :** ఈ ఏడాది దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలా త్రిపుర సుందరిగా అభయ ప్రధానం చేస్తున్న దుర్గమ్మను వేలాదిగా భక్తజనం ఆదివారం మొదటిరోజున దర్శించుకున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి లోటు రాకుండా సులభంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. అలాగే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలందించాలని రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు ఆదేశించారు. కనకదుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కె ఎస్ రామారావు, పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**దుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు :**

దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, ఆలయ ఇఒ, చైర్మన్‌లు గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌దంపతులకు దుర్గమ్మదర్శన ఏర్పాట్లు చేసి, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా దుర్గమ్మను సోమవారం రాష్ట్ర మంత్రులు ఆర్‌కె రోజా, పినిపే విశ్వరూప్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, నగరసిపి క్రాంతిరాణాటాటా దర్శించుకున్నారు.



దర్శనానంతరం వెలుపలికి వస్తున్న గవర్నర్ దంపతులు

## చంద్రబాబుకు ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వానిదే: పవన్



**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలను అపహాస్యం చేసే నీచమైన రాజకీయాన్ని అధికార పార్టీ నాయకులు మానుకోవాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.విపక్షనేత చంద్రబాబు ఆరోగ్యవిషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.ఈ వైఖరి చాలా అమానుషమన్నారు,ఆయన పట్ల జైలులో ఎంతో అవమానవీయంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆయన ఆరోగ్య సమస్యలపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.జనసేన రాష్ట్ర కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనల్లో అధికార పార్టీ నాయకులు, గౌరవనీయ మంత్రుల స్థానంలో ఉన్నవారు, ≫2

## చంద్రబాబు జైలు గదిలో ఎసి

### ఎసిబి కోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి :** స్కిల్‌స్కామ్‌లో నేరారోపణపై చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నగదికి ఎసి ఏర్పాటు చేయాలని విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశించింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా చంద్రబాబు ఉంటున్నారు. తగిన గాలి లేనందున, అధిక ఉష్ణోగ్రత వలన ఆయనకుచ చర్మవ్యాదులు వచ్చాయని చంద్రబాబు కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యంపై జైలు అధికారులు, వైద్యుల బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఆయన ఆరోగ్యపరిస్థితి బాగుందని స్పష్టం చేసారు.అయితే తగిన గాలి అందనందున శరీరంపై ర్యాష్ ఉందన్నారు. చంద్రబాబు రెగ్యులర్‌గా వాడుతున్న మందులు కాక,ఆయన వైద్యులతో సంప్రదించిన మీదటనే మరికొన్ని మందులు అందించామని స్పష్టం చేసారు. జైలు అధికారులు వైద్యుల సూచనను ఎసిబి కోర్టుకు వివరిస్తామని,న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ క్రమంలో చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. దీనిపై జైలు అధికారులు,వైద్యులతో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చర్చించి,ఆయన గదికి ఎసి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో మీకేమన్నా అభ్యంతరమా అని ఆమె సిఐడి న్యాయవాదిని అడిగారు. న్యాయమూర్తి నిర్ణయాన్ని గౌరవిస్తామని ఆయన స్పష్టం చేసారు. చంద్రబాబుకు ఆరోగ్యపరంగా సదుపాయాలు కల్పించినా కోర్టు తెలియపర్చాలని ఆదేశించారు.



రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్న దృశ్యం

## చేతులకు తాళ్లు కట్టుకుని నారా భువనేశ్వరి నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబరు 15, ప్రభాతవార్త :** టిడిపిఅధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం రాత్రి 7గంటల నుండి 7.05 గంటల వరకు టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లోని క్యాంప్ కార్యాలయం వద్ద నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. భువనేశ్వరి తన చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. బాబుతో నేను, న్యాయానికి సంకెళ్లు అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధర్మం నశించాలి, అన్యాయం నశించాలి అని నినాదాలు చేశారు.

ఈ నిరసనలో మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అధిక సంఖ్యలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'చేయి' కలిపిన మండవ!

### ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించిన టిపిసిసి చీఫ్ రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు15:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన నేతలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లోకి వేళ్లేందుకు సన్నద్ధమయ్యారు. ఈ ఇద్దరూ టిడిపి హయాంలో చక్రం తిప్పిన నేతలే.. ప్రత్యేక రాష్ట్రం రావడం. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి హయాంలో చక్రంతిప్పిన నేతలే. ప్రత్యేక రాష్ట్రం రావడం.. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి బలగం తగ్గడంతో రేవూరి... బిజెపి తీర్థం పుచ్చుకోగా... మండవకు ఇంటికెళ్లి మరీ కెసిఆర్ గులాబీ కండువా కప్పారు. పార్టీలు అయితే మారారుకానీ.. ఏళ్లు గడుస్తున్నా ఈ ఇద్దరికీ ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదనే ఆరోపణలు మాత్రం అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో అయినా తమను గుర్తించి టిక్కెట్లు ఇవ్వడం లేకుంటే కనీస ప్రాధాన్యత అయినా పార్టీ పెద్దలు ఇస్తారని భావించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బిజెపి నుంచి బయటకు రావాలని రేవూరి... బిఆర్‌ఎస్ నుంచి బయటకు రావాలని మండవ భావించారని సమాచారం. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే ఒకప్పుడు కలిసి పనిచేసిన తన మిత్రులతో టిపిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టచ్‌లోకి వెళ్లారు. మండవ వెంకటేశ్వరరావు నివాసానికి టిపిసిసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లారు. ఆయనతో పాటు ఖమ్మం జిల్లా కీలకనేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మరో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వెళ్లారు. అదీగాక తుమ్మలకు మండవకు దగ్గరి బంధువు కూడా. మండవను కూడా తుమ్మల కాంగ్రెస్‌లో చేరమని తాజాగా మంతనాలు జరిపారని సమాచారం. అందుకే రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. మండవ వస్తే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ మరింత బలపడుతోందని,ఎన్నికల నేపథ్యంలో మరింత కలిసొస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మండవకు అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కండువా కప్పుకోక మునుపే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని... కాంగ్రెస్ అభ్యర్థిగా హైకమాండ్ ఖరారు చేసిందని తెలుస్తోంది. అక్టోబర్ 18న ములుగులో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సభ నిర్వహించ బోతున్నారు. ఈ సభా వేదికగా రేవూరి, మండవ కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నారని తెలుస్తోంది.



## బిసి బిల్లుకోసం భారీ బహిరంగ సభ: ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు15 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ మొదటి వారంలో సికింద్రాబాద్ పేరేడ్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను మోసం చేస్తున్నాయని పార్లమెంట్‌లో బిల్లు పెడితేనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన బిసి సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి బిల్లు సాధించడమే ఏకైక లక్ష్యం అన్నారు. భారీ బహిరంగ సభకు సీఎంలు స్టాలిన్, నితిష్‌కుమార్, వైఎస్ జగన్, సిద్దిరామయ్యలను ఆహ్వానించినట్లు చెప్పారు. బిసి బిల్లు పెట్టకపోతే మోది ప్రభుత్వంపై బిసిల తిరుగుబాటు తప్పదన్నారు. మహిళా బిల్లులో సబ్‌కోటా విదించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ రెండు బిల్లులకు పూర్తి మద్దతు తెలుపాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ పార్టీ కూడ పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి అగ్రకులాల పార్టీగా మారిందని, బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షపదవిలో కూర్చోబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బిసిల వ్యతిరేకి అని పొన్నాల లక్ష్మయ్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు బిసి నేతలు ఆర్‌కృష్ణయ్య సారథ్యంలో పార్టీ పెట్టి 119 నియోజక వర్గాల్లో పోటీచేయాలని కోరారు. వారికి ఆర్‌కృష్ణయ్య నచ్చజెప్పారు.

## తిరుమలలో వైభవంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు 3లో

## టిటిడి వెబ్‌సైట్ పేరు మార్పు 3లో



అగ్రసేన్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో మాంగ్యారామ్ థాయల్, తన్మయ్ అగర్వాల్, నిశికా అగర్వాల్, ఆశీష్ నరెడి, ముసద్దీలాల్ అగర్వాల్‌కు వైశ్యరత్న అవార్డులు అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

# కలబోత అగ్రసేన్ మహరాజ్

భారతీయ వైశ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 5147వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ ఆ రోజుల్లోనే నిజమైన సోషలిస్టు భావజాలంతో ప్రతీ ఒక్కరూ దేశం కోసం కష్టించాలనే తత్వాన్ని ఆచరించాడనీ, అటువంటి గొప్ప పాలకుడు భావి తరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. వైశ్ సమాజం వ్యాపారరంగంలో నిజాయితీతో ఏ విధంగా అభివృద్ధి చెందాలో ఆచరణాత్మకంగా చూపిన గొప్ప వ్యక్తి అగ్రసేన్ మహారాజ్ అని కొనియాడారు. ప్రజల అభివృద్ధి, వికాసానికి అగ్రసేన్ మహారాజ్ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇతోధికంగా తోడ్పడారనీ, కానీ నేడు ప్రస్తుత ప్రభుత్వాలు ఉచితాలతో ప్రజల శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు లబ్ది కోసం ఉచిత పథకాలతో ప్రజలను మభ్యపెడితే శ్రీలంక, పాకిస్తాన్ దేశాల మాదిరిగా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై అగ్రసేన్ మహారాజ్ ప్రాధాన్యత ఇచ్చారనీ, ఇదే స్ఫూర్తితో అగ్రసేన్ వారసులు ఉచితాలకు మద్దతు ఇవ్వొద్దని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అగ్రసేన్ మహారాజ్ విధానాలను ఆచరిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా పునః స్థాపితం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. అగ్రసేన్ మహారాజ్ స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వచ్ఛ పరిపాలన, ఉద్యోగ కల్పన, పారిశ్రామిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధిని సాధిస్తున్నదని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషితో భారత దేశం ప్రస్తుతం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో నాలుగో స్థానంలో నిలచిందని చెప్పారు. అలాగే, ఎంతగా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తే దేశం అంతగా అభివృద్ధి చెందుతుందనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.లక్షా 20 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జాతీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టామనీ, త్వరలోనే మొత్తంగా 125 విమానాశ్రయాల నిర్మాణం పూర్తవుతాయని చెప్పారు. ఉత్తరప్రదేశ్ పరిశ్రమలు, పెట్టుబడులు, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి నందగోపాల్ గుప్త మాట్లాడుతూ 2014నరేంద్ర మోడీ ప్రధాని పదవికి ముందు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాసి, ఇలా దేశంలో ఏదో ఒక ప్రాంతం బాంబుల మోతతో దద్దరిల్లేదనీ, ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రధాని పదవిని చేపట్టిన తరువాత తీసుకున్న చర్యల కారణంగా ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. గతంలో అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలపై దాడి జరిగితే ఆ దేశాలు వెంటనే తిరిగి శత్రు దేశాలపై ప్రతీకారం తీర్చుకునేవనీ, ఇటీవల పుల్వామా ఘటనలో పాకిస్తాన్ భారత దేశ సైనికులపై దాడికి పాల్పడితే వెంటనే భారత సైనికులు ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రమూకలను హతమార్చి ప్రతీకారం తీర్చుకుందని చెప్పారు. భారత ప్రధాని మద్దతు ఇస్తే తమ దేశంలో ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని ప్రపంచ దేశాలు విశ్వసించే స్థాయికి ప్రస్తుతం భారత్ చేరుకోవడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. అభివృద్ధిలో ఉత్తర ప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, రాష్ట్రంలోని వివిధ రంగాలలో రూ.3 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి త్వరలోనే పారిశ్రామికవేత్తలకు భూమి కేటాయింపులతో పాటు మిగతా అన్ని మౌలిక వసతులు కల్పించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అభివృద్ధితో దేశ స్వరూపాన్ని పూర్తిగా మార్చి వేశారని, దీంతో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఏ సమస్యను కూడా సమస్య మాదిరిగా చూడకుండా చాలెంజ్‌గా తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు.

అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ క్షత్రియుడు అయినప్పటికీ నరబలి, హింసా వాదాన్ని వ్యతిరేకించి వైశ్యుడుగా మారాడని పేర్కొన్నారు. దేశంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిలో వైశ్ సమాజ సంఘాలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని పాలకులు గుర్తించా లని సూచించారు. ప్రతీ ఇంట్లో ఉద్యోగంతో పాటు ప్రతీ గ్రామం ఎగుమతి కేంద్రంగా మారాలనీ, సంపద పంపిణీ, సామాజిక న్యాయంతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో అవినీతిని తగ్గిస్తే త్వరలోనే దేశం అభివృద్ధిలో చైనాను మించి పోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీహార్‌లో మాదిరిగా కుల గణన కాకుండా చాతుర్వర్ణ ప్రాతిపదికన జనాభా గణన చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలనీ, వ్యాపార, ఉద్యోగ రంగం ఏది ఎంచుకున్నా సమస్యలు వచ్చినప్పుడు ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య అంశాలపై తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. యూపీ మంత్రి నంద గోపాల్ స్వశక్తితో ఎదిగారనీ, ఆయనపై ఆర్డీఎక్స్‌తో దాడి జరిగినా, దేవుడు ఆయనను రక్షించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమం సందర్భంగా పలు రంగాలలో విశేషప్రతిభ కనబరచిన ముసద్దీలాల్ అగర్వాల్ (ప్రముఖవ్యాపారి), మాగేరాం తాయల్ (భాగ్యనగర్ కావాడ్ సేవా సంగ్), ఆశిష్ నరేడి (అకాడిమిసియన్), నిష్కా అగర్వాల్(ఇంటర్నేషనల్ అథ్లెటిక్), తన్మయ్ అగర్వాల్(క్రికెట్ ప్లేయర్)లకు వైశ్‌రత్న అవార్డులుఅందజేశారు. ఈ సంద ర్భంగా వారిని. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సన్మానించారు. అఖిల భారతీయ వైశ్ ఫెడరేషన్ జాతీయ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ బద్రి విశాల్ బన్సల్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి సురేశ్ అగర్వాల్ ఢిల్లీవాల,కార్యక్రమ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్, అగ్రవాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత సమాజ హితం, మానవ పరివర్తన కోసం మహారాజ శ్రీ అగ్రసేన్ చేసిన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకత్వమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. 5147 సంవత్సరాలుగా అగ్రసేన్ అగర్వాల్ జయంతోత్సవాలు నిర్వహించడం అద్భుతమన్నారు. తాను ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గిరీష్ కుమార్ సంఘీ పట్టుదల, సంకల్పంతో మహారాజ శ్రీ అగ్రసేన్ విగ్రహం ఏర్పాటు జరిగిందని, ఈ ప్రాంతాన్ని మహారాజ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. అగ్రసేన్‌జీ కోరుకున్న కుల, మత రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అగ్రసేన్ జీ ఆశీస్సులు తీసుకున్న వారెవరికైనా అంతా మంచే జరుగుతుందని, ఇది తన స్వీయ అనుభవమని వివరించారు. అంతకు ముందు మహారాజ శ్రీ అగ్రసేన్ 5147వ జయంతి ఉత్సవాలను, జ్యోతి ప్రజ్వలనంతో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, యూపీ మంత్రి నందగోపాల్, ఏఐవైఎఫ్ ఛైర్మన్ గిరీష్ సంఘీ అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్ సరైవాల, తెలంగాణ టూరిజం శాఖ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ రాజేశం గౌడ్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరదవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శారద తదితరులు పాల్గొనగా, మనీష్ కుమార్ అగర్వాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# భారీ హామీలిచ్చిన బిఆర్ఎస్

## ఆసరా పింఛన్లు రూ. 5 వేలకు పెంపు

## పేదలకోసం కెసిఆర్ బీమా

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామన్న టిఎస్ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల హామీలను మీడియాకు వెల్లడించారు. తమ పార్టీయే మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కెసిఆర్.... అనేక ప్రజాకర్షక హామీలను ప్రకటించారు. తాము మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల పరిగణలోకి తీసుకున్నామన్న సిఎం... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తొలి నుంచి తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుతుందని బలంగా విశ్వసిస్తున్నామని, మేం ఇచ్చే ఆ హామీలను మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆరు,ఏడు నెలల్లో అమలు చేస్తామన్నారు.

**సిఎం కెసిఆర్ ప్రకటించిన కీలక హామీలివే...**

కెసిఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా: తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసి ద్వారా రూ.5లక్షల జీవిత బీమా. దీని ద్వారా దాదాపు 93లక్షల కుటుంబాలకు లబ్ది. ఆసరా పింఛను రూ.5,016కి పెంపు: ప్రస్తుతం రూ.2,016 ఇస్తుండగా... తొలి సంవత్సరంలో రూ.3,016కు పెంచుతారు. ఎటా రూ.500ల చొప్పున ఐదేళ్లలో రూ.5,016 ఇస్తారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలకు పెంపు: దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంపు. ఏటా రూ.300ల చొప్పున పెంచుతాం. కెసిఆర్ ఆరోగ్య రక్షా: ఇప్పుడున్న రూ.10లక్షల ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలకు పెంపు, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కెసిఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15లక్షల వరకు ఆరోగ్య భీమా.సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేల చొప్పున భృతి చెల్లిస్తాం. అర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్.. రైతుబంధు సాయం మొత్తాన్ని రూ.16వేలకు దశలవారీగా పెంచుతాం. తొలి ఏడాది సాయాన్ని రూ.12వేల వరకు పెంపు. పవర్ పాలసీ, అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటినీ యథాతథంగా కొనసాగిస్తాం. ఇంకా అవసరమైన ఉద్దీపనలు ఏయే రంగాల్లో అవసరమో వాటిని కూడా చేసుకుంటూ ముందుకు సాగుతాం. తెలంగాణ అన్నపూర్ణ పథకం: ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుం బాలకు సన్నబియ్యం అందజేస్తాం. దళితబంధు, రైతు బీమా కొనసాగింపు. గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసా గింపు. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని పథకాలు తెస్తాం. లంబాడీ తండాలు,గోండు గూడేలను పంచాయతీలను చేస్తాం. అగ్రవర్ణాలలోని పేదల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ గురుకులం ఏర్పాటు. రెసిడెన్షియల్ పాఠశాలన్నీ డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తాం. మహిళా సంఘాల కోసం ప్రతి గ్రామంలో స్వశక్తి భవనాలు. రాష్ట్రంలో అనాథల కోసం ప్రత్యేక పాలసీ. ప్రభుత్వ ఉద్యోగుల ఓపిఎస్ కోసం కమిటీ ఏర్పాటు.

వచ్చేదిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామీకంగా అభి వృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయ న్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నా మన్నారు. నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికలకు కల్పిస్తున్నారు. కేంద్రం పారిశ్రామికరణ దిశలో మనం చేస్తున్న కృషిని అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం 18నెలల వ్యవధిలో మనం అనేక రంగాల్లో జాతీయ స్థాయిలో కీలక గుర్తింపును పొందామన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలోను మంచి ఫలితాలను సాధించే దిశలో మనం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. కొపర్తి ఎలక్ట్రానిక్ పార్కును వేగవంతంగా అభివృద్ధి చేసే దిశలో కార్యచరణ ఉండాలని అధికారులకు సూచించారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:15/10/23

| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 391745 | 1st Prize Rs.100000/- 687432 |
| 2nd Prize Rs.7000/- 12875 | 2nd Prize Rs.7000/- 58164 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27741 28105 29429 38070 43142 | 11615 12600 16124 34096 46167 |
| 48603 51916 54603 54938 69497 | 52963 79640 80608 80663 89539 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0293 0655 1327 2147 3238 3856 4030 | 1680 3277 3923 4442 4623 5267 5485 |
| 5792 5978 8036 | 5997 7232 9313 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1059 3331 3448 6350 6406 6663 7033 | 0147 0442 0480 1142 2044 3863 7437 |
| 8260 8765 8926 | 8404 8530 9483 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0279 1543 3050 4756 5763 7593 9466 | 0200 1557 2861 5118 5898 7281 9001 |
| 0365 1717 3136 4780 5881 7694 9471 | 0312 1559 3376 5194 6105 7288 9056 |
| 0510 1777 3242 4785 5952 7700 9515 | 0325 1838 3587 5203 6120 7546 9153 |
| 0594 1972 3277 4791 5957 7860 9665 | 0448 1846 3634 5226 6158 7669 9230 |
| 0617 1982 3384 4824 6390 7947 9753 | 0584 2112 3653 5231 6332 7709 9373 |
| 0686 2115 3484 4874 6434 8042 9892 | 0759 2122 3668 5292 6401 7774 9405 |
| 0705 2401 3527 5020 6607 8177 9941 | 0880 2171 3885 5360 6462 7880 9514 |
| 0707 2421 3562 5109 6800 8239 9945 | 0923 2276 4034 5392 6597 7983 9542 |
| 0745 2428 3615 5127 6823 8350 9965 | 0937 2325 4104 5401 6764 8147 9736 |
| 0762 2635 4144 5229 6877 8355 9991 | 1210 2396 4162 5578 6781 8311 9973 |
| 0840 2675 4188 5381 7106 8707 | 1212 2435 4168 5603 6788 8356 |
| 0995 2907 4388 5462 7170 8802 | 1220 2467 4264 5615 7106 8418 |
| 1295 2934 4410 5467 7354 8840 | 1293 2542 4299 5632 7110 8609 |
| 1313 2958 4489 5484 7566 8965 | 1438 2591 4732 5740 7251 8751 |
| 1542 3012 4613 5662 7571 9100 | 1555 2654 4814 5803 7252 8853 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:15/10/23

| DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 761696 | 1st Prize Rs.100000/- 886123 |
| 2nd Prize Rs.7000/- 94146 | 2nd Prize Rs.7000/- 32292 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09671 24111 38146 38257 50952 | 03945 07993 12858 38202 42352 |
| 62767 67399 68164 73989 95049 | 53276 57938 63437 74519 86961 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0095 1452 1762 1950 2397 3324 3879 | 0039 0842 1150 2230 3144 4406 4709 |
| 6643 8972 9680 | 6026 6908 7638 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0261 1270 3331 4163 4354 4445 4489 | 1704 2091 3201 3306 4663 4902 7215 |
| 5167 8481 8692 | 7428 8568 8593 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1070 3179 3878 5494 6830 8832 | 0377 1537 2828 4676 5625 7759 9290 |
| 0078 1288 3227 3937 5541 6921 8895 | 0450 1597 3110 4687 5775 7907 9350 |
| 0180 1290 3268 4241 5643 6946 8929 | 0472 1733 3722 4718 5876 7962 9383 |
| 0201 1724 3344 4324 5738 7068 8931 | 0722 1874 3723 4789 5942 7970 9540 |
| 0232 1820 3397 4526 5888 7239 9077 | 0740 1884 3761 4813 6127 8025 9607 |
| 0270 2158 3472 4567 6064 7330 9561 | 0760 1955 3967 4978 6277 8188 9645 |
| 0363 2164 3528 4596 6127 7507 9720 | 0848 2028 4167 5037 6345 8224 9705 |
| 0384 2450 3543 4672 6161 7890 9729 | 0902 2175 4199 5094 6378 8253 9720 |
| 0496 2476 3639 5009 6281 8064 9748 | 1149 2181 4252 5206 6482 8308 9800 |
| 0511 2496 3670 5045 6303 8142 9920 | 1197 2232 4293 5264 6602 8320 9973 |
| 0624 2694 3700 5176 6328 8430 | 1217 2235 4351 5297 7087 8442 |
| 0644 2712 3770 5302 6430 8665 | 1408 2581 4361 5371 7118 8465 |
| 0713 2768 3840 5350 6474 8674 | 1438 2682 4425 5530 7235 8565 |
| 1024 2777 3851 5424 6564 8736 | 1439 2716 4592 5586 7647 8658 |
| 1060 2819 3860 5476 6686 8811 | 1528 2818 4671 5593 7670 9102 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:15/10/23

| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 287501 | 1st Prize Rs.50000/- 276149 |
| 2nd Prize Rs.7000/- 91962 | 2nd Prize Rs.7000/- 36166 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27942 29821 32992 43230 46401 | 10764 12366 14292 21941 23071 |
| 50714 79710 83106 85215 99985 | 57796 71583 71700 82101 91162 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1936 2552 2960 3869 5762 6132 6355 | 1138 2430 3387 4168 4481 5143 6506 |
| 7737 9319 9631 | 7268 8846 9018 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0147 0386 1464 3637 4495 6728 7328 | 1197 1487 2745 3903 4903 5708 6242 |
| 7963 9149 9908 | 6585 7650 7707 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 2023 4025 5347 6981 8028 9137 | 0070 1323 2895 4400 6311 7395 8866 |
| 0119 2093 4360 5458 7173 8097 9288 | 0139 1454 3066 4415 6456 7424 9031 |
| 0122 2231 4395 5883 7284 8216 9384 | 0205 1617 3075 4529 6525 7665 9069 |
| 0559 2417 4417 5935 7354 8374 9424 | 0229 1642 3096 4634 6829 7794 9320 |
| 0563 2666 4489 6153 7495 8378 9445 | 0307 1779 3193 4716 6830 8009 9522 |
| 0791 2697 4562 6229 7507 8515 9571 | 0420 1828 3478 4833 6907 8155 9755 |
| 0819 2699 4709 6252 7553 8527 9600 | 0436 1841 3648 4851 6968 8206 9772 |
| 0898 2997 4754 6409 7570 8611 9659 | 0518 1926 3752 4860 6976 8268 9856 |
| 0958 3016 4825 6493 7582 8695 9807 | 0795 1935 3988 5172 7012 8529 9974 |
| 1348 3152 4838 6520 7658 8814 9896 | 0805 1958 4117 5340 7034 8554 9981 |
| 1499 3442 4847 6625 7693 8831 | 1076 2412 4181 5448 7163 8563 |
| 1625 3465 4887 6632 7738 8866 | 1106 2460 4264 5464 7170 8566 |
| 1687 3693 4908 6785 7769 8943 | 1188 2630 4275 5468 7197 8615 |
| 1868 3696 4954 6842 7787 9033 | 1205 2709 4337 5714 7198 8736 |
| 2017 3846 5049 6927 7973 9099 | 1241 2759 4339 6006 7293 8844 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:15/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 143206 | 1st Prize Rs.50000/- 379711 |
| 2nd Prize Rs.7000/- 66042 | 2nd Prize Rs.7000/- 56681 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00171 20431 34344 43528 45600 | 00158 17597 24936 25397 29194 |
| 48216 63502 73763 85935 88650 | 37375 53831 56453 59402 69873 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0078 2891 3191 3331 3624 4253 4669 | 0582 0705 1493 2073 3482 5094 5941 |
| 7175 8397 8882 | 7393 9380 9696 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1692 1809 2528 3087 4818 6412 6503 | 0379 0661 3359 3515 3654 4699 6974 |
| 7055 8225 8817 | 8173 8620 8705 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0130 1980 3420 4315 5713 7519 9150 | 0044 1765 2988 4478 5681 7329 8892 |
| 0184 2126 3448 4342 5939 7804 9160 | 0083 1803 2993 4538 5701 7407 9111 |
| 0463 2394 3532 4497 5952 7847 9279 | 0099 1875 3024 4556 5878 7658 9184 |
| 0482 2435 3534 4523 6336 8043 9298 | 0519 1903 3176 4560 6021 7692 9215 |
| 0535 2551 3580 4524 6416 8179 9462 | 0650 1958 3205 4569 6071 7761 9414 |
| 0886 2591 3767 4533 6704 8212 9665 | 0667 2095 3267 4573 6136 8010 9530 |
| 0958 2625 3963 4573 6724 8295 9695 | 0816 2172 3446 4725 6152 8018 9918 |
| 1071 2696 4125 4740 6732 8307 9769 | 0851 2182 3729 4802 6542 8150 9929 |
| 1147 2768 4143 5214 6987 8444 9958 | 1013 2440 3975 5183 6581 8317 9973 |
| 1437 2785 4158 5319 7237 8720 9965 | 1145 2558 4086 5204 6788 8441 9990 |
| 1470 2796 4160 5331 7251 8844 | 1223 2566 4193 5310 6925 8558 |
| 1653 2982 4197 5360 7390 8951 | 1278 2657 4227 5462 6980 8568 |
| 1771 3230 4221 5396 7473 9004 | 1424 2684 4245 5620 7118 8683 |
| 1921 3241 4249 5487 7504 9136 | 1691 2781 4276 5636 7126 8761 |
| 1958 3274 4254 5507 7507 9146 | 1704 2924 4377 5651 7168 8817 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:15/10/23

| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 126920 | 1st Prize Rs.50000/- 838602 |
| 2nd Prize Rs.7000/- 49600 | 2nd Prize Rs.7000/- 56696 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03240 12754 32918 35501 42743 | 13056 14088 24586 30460 40766 |
| 50113 50736 72376 76688 95917 | 50303 60580 67240 68728 84627 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1737 3477 4271 4944 6388 6528 7269 | 1480 1937 2875 3167 4575 5314 5942 |
| 8906 9620 9824 | 7329 8989 9209 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1097 1357 1449 1982 5397 5895 8119 | 1094 1178 1635 2107 2917 2952 3260 |
| 8346 8995 9784 | 4611 7053 9293 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1526 2742 4394 5660 7069 9250 | 0033 1852 3406 5269 6681 7770 9010 |
| 0135 1537 2842 4544 6038 7108 9349 | 0155 1869 3512 5297 6770 7892 9084 |
| 0240 1729 2867 4593 6045 7112 9383 | 0670 2270 3515 5356 6965 8018 9155 |
| 0350 1970 3266 4658 6260 7224 9473 | 0764 2310 3608 5601 6981 8060 9331 |
| 0359 2099 3363 4705 6292 7410 9516 | 0801 2311 3682 5712 6992 8090 9472 |
| 0388 2110 3438 4762 6335 7506 9609 | 1010 2479 3827 5930 7022 8130 9542 |
| 0666 2148 3799 4815 6403 7738 9797 | 1032 2480 4070 5972 7122 8191 9590 |
| 0679 2163 3951 5100 6414 7794 9946 | 1228 2523 4369 6054 7125 8206 9655 |
| 0704 2182 4038 5168 6577 7807 9952 | 1261 2693 4407 6089 7132 8299 9850 |
| 0818 2387 4066 5236 6625 8072 9956 | 1492 2708 4873 6152 7160 8320 9872 |
| 1065 2394 4118 5257 6888 8645 | 1576 2838 4929 6187 7232 8460 |
| 1323 2533 4186 5374 6910 8665 | 1611 2844 5052 6492 7288 8736 |
| 1336 2543 4187 5393 7013 8893 | 1638 3037 5128 6591 7349 8815 |
| 1397 2613 4237 5421 7045 8991 | 1704 3153 5130 6660 7675 8822 |
| 1432 2646 4262 5648 7049 9208 | 1742 3233 5217 6676 7687 8845 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:15/10/23

| SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 735437 | 1st Prize Rs.50000/- 967116 |
| 2nd Prize Rs.7000/- 68715 | 2nd Prize Rs.7000/- 34528 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13376 13926 35820 46689 57328 | 12477 23562 45642 56489 56889 |
| 57870 79786 81261 92237 92717 | 67703 78717 89423 91352 91844 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0846 1529 1533 1591 1715 3078 3261 | 0792 1846 2002 3797 3830 4197 4946 |
| 5859 7679 8557 | 5041 5046 8051 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0492 1526 1692 3055 3334 5477 6266 | 1138 1895 2799 2838 3338 3370 4620 |
| 7559 7666 9359 | 7629 8283 9381 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0151 1567 3340 5531 6437 7827 9029 | 0108 0841 2638 4417 5733 7517 9022 |
| 0185 1605 3616 5570 6448 7960 9215 | 0153 0942 2658 4477 6148 7627 9035 |
| 0224 1700 3636 5684 6488 8070 9391 | 0192 1089 2825 4503 6230 7677 9167 |
| 0333 1759 3820 5747 6657 8106 9453 | 0239 1190 3022 4569 6236 7869 9197 |
| 0859 1884 3875 5773 6736 8294 9539 | 0267 1294 3337 4770 6244 7929 9356 |
| 0965 1956 3919 5863 6758 8323 9639 | 0298 1295 3483 4886 6311 8007 9426 |
| 1073 2433 4070 5882 6855 8344 9658 | 0325 1429 3536 4948 6589 8161 9453 |
| 1093 2722 4330 5887 7082 8582 9738 | 0444 1563 3624 4949 6813 8259 9691 |
| 1214 2800 4338 5909 7174 8625 9873 | 0467 1693 3671 5047 6926 8341 9865 |
| 1234 2809 4382 5910 7186 8713 9973 | 0505 1702 3798 5156 6983 8445 9869 |
| 1339 2831 4690 6101 7306 8753 | 0516 1939 3873 5199 7051 8469 |
| 1404 2882 4738 6283 7323 8783 | 0587 2057 4011 5284 7195 8504 |
| 1519 3093 4857 6287 7344 8798 | 0638 2294 4023 5291 7217 8601 |
| 1538 3225 5136 6336 7632 8976 | 0675 2503 4067 5470 7393 8851 |
| 1562 3253 5262 6364 7716 9003 | 0729 2566 4226 5539 7476 9004 |



అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# బాధ్యత ప్రభుత్వానిదే: పవన్

కనీసం ప్రజాప్రతినిధులు కాని ఉచిత సలహాదారులు చంద్రబాబు ఆర్యోగం పట్ల చులకనగా,దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ఇదెంత సైకో తనమో ఆలోచించాలన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష దోరణి సరికాదన్నారు, వైద్యులు నివేదికలను పట్టించుకోక పోవడం సరికాదన్నారు. జైళ్ల శాఖ అధికారులు వ్యాఖ్యలు ప్రభుత్వ వైఖరిని సూచిస్తున్నాయన్నారు, చంద్రబాబు ఆరోగ్యం విషయంలోప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. చంద్రబాబు విషయంలో ధర్మం గెలుస్తోందన్నారు, ఆయనపై మళ్లి,మళ్లి కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో పూర్తి భద్రత బాధ్యతను ప్రభుత్వం వహించాలన్నారు. త్వరలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు. జగన్ అరాచకాలకు కాలం చెల్లిందన్నారు.

# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

అత్యంత అవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధింత వ్యవస్ద ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ది చెందడం వలన వ్యవసాయ రంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు, దీని వలన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి అత్యంత అవగాహన రైతుల్లో కలుగుతుందన్నారు. దీనివలన మార్కెట్ డిమాండ్‌పై రైతులకు మంచి అవగాహన వస్తోందన్నారు. తదనుగుణంగా రైతు ఏ పంటసాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి, సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు. కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్, ఐటీ, ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు, స్టేట్ డేటా సెంటర్, ఐటీ టవర్సు ఇవన్ని కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్కు లోనే ఉంటాయన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోని ప్రఖ్యాత ఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికా రులు ఈ సమావేశంలో సిఎం జగన్‌కు వివరిం చారు. సిఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. నిర్మాణంలో ఆర్కి టెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు. ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్దికి సహాయ పడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. కోవిడ్‌లాంటి మహ్మామారి బాగా విస్తృతిలోకి వచ్చిందనుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు, దీనిని కుడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి, సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీటైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని

## వారం - వర్జ్యం

తేది : 16-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.1.13, స్వాతి రా.7.35,
వ.రా.1.24-3.03,
దు.మ.12.16-1.03,
2) మ.2.37-3.24, చిత్త కార్తె
శుభసమయం ఉ.9.15-9.40
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. వస్తు లాభం.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. స్వల్ప ధనలాభం.

**మిథునం :** అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహన యోగం.

**కర్కాటకం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**సింహం :** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. అరుదైన ఆహ్వానాలు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు

**కుంభం :** విందు, వినోదాలు. సంతానం నుండి శుభవార్తలు అందుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## 2024 జనవరినెల సేవాటిక్కెట్లు

# 18న విడుదల

### 23న అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్‌లైన్‌లో

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న నూతన ఏడాది జనవరి 2024నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరికి సంబంధించి ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాల, అర్చన,అష్టదళపాదపద్మారాధన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లక్కీడిప్ కోసం 18వతేదీ బుధవారం ఉదయం 10గంటల నుండి 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవాలి. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు రుసుం చెల్లించి వాటిని ఖరారుచేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవల టిక్కెట్లను ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు, అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శనం, గదుల కోటాను 23వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులు దర్శనటోకెన్లను 23న సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తారు. ఇక 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 24వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండగా, అదేనెలకు సంబంధించి తిరుమల, తిరుపతిలో వసతికోసం గదులు బుక్‌చేసుకునేందుకు 25వతేదీ ఉదయం 10గంటలకు కోటా విడుదల చేస్తారు. ఇక 2023 డిసెంబర్ నెలకు సంబంధించి ఈనెల 27వతేదీ ఉదయం 11గంటలకు శ్రీవారి సేవకోటాను, ఉదయం 12గంటలకు నవనీతసేవ కోటాను, మధ్యాహ్నం 3గంటలకు పరకామణి సేవకోటాను టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులు "తిరుపతిబాలాజీ. ఎపి.జిఓవి. ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 14రాష్ట్రాల కళాకారులు


### - జెఇఒ సదాభార్గవి



**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలముందు ప్రదర్శనలకు 14రాష్ట్రాల నుండి కళాకారులు వచ్చారని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. కళాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మరింతగా భక్తులకు ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉంటాయన్నారు. కళాబృందాల ప్రదర్శనల వీడియోను ముందుగానే తెప్పించుకుని పరిశీలించి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఆదివారం సాయంత్రం కళాబృందాల వివరాలను అన్నమయ్య భవనంలో మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా,మహారాష్ట్ర, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్,రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుండి కళాబృందాలు వస్తున్నట్లు జెఇఒ తెలిపారు. గరుడసేవరోజు అన్ని రాష్ట్రాల కళాబృందాలు తమ ప్రదర్శనలిస్తారన్నారు. తిరుపతిలోనూ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### టిడిపి వినూత్న నిరసన



**తిరుపతి,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీ అరాచకపాలనకు నిదర్శనంగా టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిందని, ఇప్పటివరకు కేసుల్లో ఆధారాలు చూపెట్టలేకపోతున్నా జైల్లోపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని టిడిపి తిరుపతి నేతలు దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, న్యాయం గెలవాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చేతులకు నల్లరిబ్బన్లు, గొలుసులు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆదివారం రాత్రి తిరుపతిలో టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఇంటివద్ద పార్టీశ్రేణులు సూరాసుధాకర్‌రెడ్డి, పులిగోరు మురళి, రామ్మూర్తిరాయల్, ఆర్‌సి మునికృష్ణ, సదాశివం, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య, మహిళా నేతలు చేతలకు నల్లరిబ్బన్లు కట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు.

## కరోనాతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబసభ్యులు 1488 మందికి

# కారుణ్యనియామకాలు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** కరోనాతో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగాన్ని కల్పించే దిశలో అన్ని చర్యలను తీసుకున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కోవిడ్-19తో మృతి చెందిన కుటుంబాల పట్ల ప్రభుత్వం కారుణ్య చూపుతుందన్నారు.రాష్ట్రంలో కరోనా పరిస్థితుల్లో ప్రాణాలకు సైతం తెగించి ప్రభుత్వ ఉద్యోగులు సేవ చర్యలు నిర్వహించారు. వైద్యులు, పోలీసు సిబ్బంది.ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ఇంటింటికి తిరిగి,ఆస్పత్రుల్లో కరోనా బాధితులకు సేవలు అందించారు.ఈ క్రమంలో అనేక మంది ఉద్యోగులు కరోనా భారిన పడి మృతి చెందారు,వారందరికి అండగా ఉంటామని సిఎం జగన్ ప్రకటించారు. వారికి ప్రభుత్వం ఆర్దికంగాను, ఉద్యోగ అవకాశాల కల్పనాపరంగా అండదండగా ఉంటుందన్నారు. కోవిడ్‌తో మృతి చెందిన 2,917 మంది ప్రభుత్వ ఉద్యోగులు మరణించారు.వారి కుటుంబాలకు ప్రభుత్వం భారీ ఆర్దిక సహాయంతో



పాటు,ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఆ దిశలో 1,488 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించింది.పెండింగ్‌లో ఉన దరఖాస్తుదారులకు గ్రామ,వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కారుణ్య నియామకల కింద ఉద్యోగాలు కల్పించాలని, సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మృతి చెందిన ఉద్యోగికి మైనర్ పిల్లలు ఉంటే,వయస్సు విద్యార్హతలు ఆధారంగా జీవిత భాగస్వామికి ఉద్యోగం ఇవ్వడానికి విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు ఆధారంగా కారుణ్య నియమకాలను భర్తీ చేయాలని ఆదేశించారు.

ఈ ఆదేశాల నేపథ్యంలో గ్రామ,వార్డు సచివాలయాల్లో కారుణ్య నియమకాల కింద ఉద్యోగాల కోసం 330 దరఖాస్తు అందాయి,వాటిలో 241 దరఖాస్తులు అర్హమైనవి గుర్తించారు.వీటిలో ఇప్పటి వరకు జిల్లాల వారిగా 164 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను జారీ చేసారు.మిగతా 77 మంది అర్హత గల కుటుంబాల్లోని వారికి వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.,ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని కారుణ్య నియామకాలు త్వరతగతిన నిర్వహించాలని స్పష్టం చేసారు.

# సనాతన హైందవ ధర్మ సిద్ధాంతాలు అనుసరణీయం

### మానవీయ విలువలతో సుసంపన్న జీవితానికి వేదవిజ్ఞానం అవశ్యం: టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి



**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు ఏ ఒకవర్గానికి మాత్రమే పరిమితం కావని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపడానికి అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సనాతన హైందవ ధర్మంలో బోధించిన సిద్ధాంతాలను అనుసరించినపుడే నైతిక విలువలతో కూడిన జీవితం అలవడుతుందని అన్నారు. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల నుండి వేదవిజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేద ప్రామాణికంగా నడుచుకోవాలన్నారు. ఏడుకొండల వేంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆరంభసూచకంగా ఆదివారం ఉదయం తిరుమలలోని నాదనీరాజన వేదికపై ఎస్వీ ఉన్నత వేదఅధ్యయన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస వేదవిద్వత్ సదస్సు ప్రారంభోత్సవానికి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి బోధించే పవిత్ర గ్రంధాలు వేదాలు అన్నారు. వేదాలు బోధించే "పంచాదశ సంస్కారాల"ప్రాముఖ్యతను గురించి ఉపన్యసిస్తూ ,వేదం అజ్ఞానంలో ఉండే మానవుడ్ని విజ్ఞానం వైపు నడిపించడంతో బాటు సంస్కారం అందించి సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితుడు బ్రహ్మశ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఎస్వీఉన్నత వేదఅధ్యయన సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ విభీషణశర్మ ,పండితులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపు రద్దీ



**శ్రీకాళహస్తి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం వారాంతపు రద్దీ చోటు చేసుకుంది.రెండు రోజులుగా ఆలయానికి రద్దీ చోటు చేసుకుంది.శనివారం వచ్చిన భక్తులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆదివారం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆదివారం ఉదయం నుంచి ఎటు చూసినా భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వెలసిన ముక్కంటీశుని దర్శించుకొని శాంతి సౌఖ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్న భక్తులు, సమీపంలోని అభయ వెంకటేశ్వరుని సంపద కోసం వేడుకుంటున్నారు.మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రద్దీ రోజుల్లో కనీసం 3వేలకు మించి భక్తులు హాజరౌతున్నారు.

**ఎటు చూసినా భక్త జనమే..**

ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. అయితే భక్తుల కోసం నిర్మించిన జ్ఞాన ప్రసూంబ సదన్‌లోని 27 గదులను ప్రోటోకాల్‌పేరుతో కొన్ని అధికారుల పేర్లతో కొన్ని పంచుకోవటంతో వచ్చిన సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఆదివారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 20 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 3వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 597 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టలో 1533 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 1866 మంది, రూ.750టిక్కెట్లతో 641, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 181 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 158 మంది, రూ.5వేల టిక్కెట్లు 36 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 64 శనీశ్వరాభిషేకాలు,మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకాలు 23 శనీశ్వరాభిషేకాలు 10జరిగినట్లు సమాచారం అందించారు.శనివారం మహాళయ అమావాస్య సందర్భంగా భక్తులు కిట కిట లాడగా ఆదివారం పాడ్యమి కావటంతో రద్దీ తక్కువగా ఉందని అలయ నిర్వాహకులు తెలిపారు. దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శించుకున్నారు.

## దక్షిణ కైలాసంలో అంగరంగ వైభవంగా

# దసరా మహోత్సవాలు



కనకాచలంపై తొలిరోజు పూజల్లో పాల్గొన్న ఆలయ ఛైర్మన్, అమ్మవారికి అభిషేకాలు దృశ్యం

### కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 15 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ,అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. వివిధ అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది.అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడుగంగమ్మల అమ్మవారు బుధవారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. అలంకారాల్లో ఒక ఆలయంమించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**శక్తి ఆలయాల్లో దసరా మహోత్సవాలు:**

శ్రీకాళహస్తిలోని ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో తొమ్మిదిరోజులు నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అమ్మవారికి సారెను ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో సమర్పించారు. ఆలయ అర్చకులు,వేదపండితులు సారధ్యంలో అంకుర్పారణ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు.కలశ స్థాపన గావించి పూజలు జరిపారు.తరువాత అమ్మవారికిషోఢశాభిషేకాలు నిర్వహించారు.భక్తులు భక్తి పారవశ్యంతో పులికిస్తూ దుర్గమ్మ అమ్మవారి నామసర్మణ గావించారు. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అమ్మవారి మాలధారణగా ఎర్రటిదుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో పూజలు జరుపుతున్నారు. ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో పూజలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులుబుల్లెట్ జయశ్యాం రాయల్, కొండూరు సునిత ఉభయ కర్తలు కాసరం బాలాజి దేవస్థానం ఎఇఒ లోకేష్‌రెడ్డి,దామోదరం, దుర్గా ప్రసాద్,ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి,అలయ అర్చకులు తులసీ శర్మ తదితరులు హాజరయ్యారు.

**వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ఆలయానికి సమీపంలో వెలసిన శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆలయం నుంచి ఆర్యవైశ్యసంఘానికి చెందిన ప్రముఖులు, మహిళలు,యువకులు వెంటరాగా ఉభయదారులు అమ్మవారి ఉత్సవమూర్తితో నాలుగుమాడావీధుల్లో భారీ ఎత్తున ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో సంఘాధ్యక్షుడు జూలుగంటి మురళి సారధ్యంలో ఉత్సవం నిర్వహించారు. ఉభయదారులు పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముకులు జూలుగంటి రాజేష్, ఉపాధ్యక్షుడు మోహన్, గౌరవాధ్యక్షుడు సురేంద్ర,బాలాజి, సత్య,మధు,ఊటుకూరు రమేష్,రాజశేఖర్ నాగరాజు,కె.హరితదితరులు పాల్గొన్నారు.

**కనకాచలంపై ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందించారు.గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది ఉత్సవాల నిర్వహణకు రూపకల్పన చేసారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు.ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలిగా బంగారుతిరుచ్చిపై మలయప్ప

## నేత్రపర్వంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### బంగారు తిరుచ్చిపై మలయప్ప కటాక్షం

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో అర్చనామూర్తిగా వెలసిన శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ఆదివారం ఉదయం మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాలకు శుభసూచకంగా శనివారంరాత్రి అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఆదివారం ఉదయం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగించుకున్న శ్రీదేవిభూదేవిమలయప్పస్వామివారు ఆలయం నుండి వెలుపలకు బంగారు తిరుచ్చిపై వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకుల కర్పూర నీరాజనాలు అందుకున్న ఉత్సవమూర్తులు ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవ శోభ ఉట్టిపడేలా విద్యుత్‌దీపాలంకరణలు,పుష్పాలంకరణలు టిటిడి చేపట్టింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యుడు సుబ్బరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దశేషునిపై పురుషోత్తముడు కటాక్షం



**తిరుమల,అక్టోబరు 15 ప్రభాతవార్తప్రతినిధి:** సత్యయుగంలో వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగా... కలియుగంలో అనేక అవతారాలలో పండరిపురంలో శ్రీపాండురంగ స్వామిగా పూజలందుకుంటున్నాడు. కలియుగ వైకుంఠం తిరుమలలో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు ఆదివారం రాత్రి మలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు.

రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద పెద్ద శేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని, అక్కడనుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాలు, డ్రమ్స్ వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ స్వామివారివాహనసేవ అత్యంత రమణీయంగా సాగింది. ఈ వాహనసేవలోపెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక... ధార్మికక్షేత్రం తిరుపతి నగరంలో మరింత పవిత్రత,భక్తిభావం ఉట్టిపడేలా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిరోజూ నిర్వహించతలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం ప్రజలందరికీ దోహదపడుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం తిరుపతి అలిపిరివద్దఉన్న సప్త గోప్రదక్షిణ మందిరం ప్రాంతంలో ఈ విశేష యజ్ఞం నిర్వహించేందుకు స్థలాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించుకునేలా టిటిడి ధర్మకర్తలమండలి ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా టిటిడి చెన్నై స్థానిక సలహామండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డితో కలసి టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివారం ఉదయం స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ నిరంతరాయంగా,నిర్విరామంగా ఈ విశేష యజ్ఞం నిర్వహించనున్నారు.

## భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి కొండ్రు, మాజీ ఎమ్మెల్యే బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబరు 15, ప్రభాతవార్త :** రాజమండ్రిలో లోకేష్ క్యాంపు ఆఫీస్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని మాజీ మంత్రి కొండ్రు మురళీ మోహన్, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు కలిసి తమ సంఘీభావం తెలిపారు.

చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైలుకు పంపడం దారుణమని, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెల్సుకున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో జరుగుతున్న బాబుతో నేను కార యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి చంద్రబాబు గురించి ప్రతీ ఒక్కరికీ వివరిస్తున్నామని భువనేశ్వరికి సత్యానందరావు తెలిపారు.

# టిటిడి వెబ్‌సైట్ పేరు మార్పు

### టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ అందుబాటులో




**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇప్పటివరకు నిర్వహిస్తున్న అధికారిక వెబ్‌సైట్ పేరు మరోసారి మార్పుచేసింది. భక్తులు ఆన్‌లైన్ బుకింగ్‌కు ఈ వెబ్‌సైట్‌పై ఆధారపడేవారు. ఇప్పటివరకు "తిరుపతి బాలాజి,ఎపి.జిఒవి.ఇన్"గా భక్తులకు అన్ని రకాల సేవలకు అందుబాటులో ఉన్న ఈ వెబ్‌సైట్‌కూడా కొందరు సైబర్‌నేరగాళ్లు మార్ఫింగ్‌చేసి నకిలీవి సృష్టించడంతో ముందుగానే టిటిడి ఐటి విభాగం అప్రమత్తమైంది. సైబర్‌నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్, నకిలీ యాప్ రూపొందించకుండా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి చర్చించి టిటిడి అధికారిక వెబ్‌సైట్ మార్పుచేయాలని నిర్ణయించారు. ఇకనుండి దేశవిదేశాల్లో ఉన్న భక్తులకు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"అని మార్చింది. తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుమల ఆలయానికి సంబంధించిన దర్శనాలు, వసతి సౌకర్యం, డొనేషన్లు, ఇతరత్రా అవసరమైన సమాచారంతోబాటు టిటిడి అనుబంధంగా ఉన్న ఆలయాల సేవలు, విశేషాలు ఈ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. భక్తులు దీన్ని గమనించి ఇకపై తమకు అవసరమైన టిటిడి సేవలను దర్శన టిక్కెట్లు బుకింగ్, గదులు, డొనేషన్లు ,విరాళాలు ఇవ్వడం వంటివి ఈ టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌ద్వారానే బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. ఒన్ వెబ్‌సైట్, ఒన్ యాప్ అంశంలో భాగంగా అధికారిక వెబ్‌సైట్ పేరుమార్పుచేసినట్లు టిటిడి వర్గాల సమాచారం.

వార్త

యువ హృదయం తొందరగా స్పందిస్తుంది. కాని దాని నిర్ణయాలు బలహీనంగా ఉంటాయి.

-హారిస్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు


కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గో, దక్షిణకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటిరాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడు గట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చిపిప్పిచేస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. ప్రధానంగా ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి. కాల్‌మనీ వ్యవహారం పరిశీలిస్తే ఎంతటి ఘోరాలకు, దారుణాలకు దారిస్తున్నదో బోధన పడుతున్నది. కొన్ని సందర్భాల్లో పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్న విషయాలను పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కలుగుతుంది. సకాలంలో డబ్బులు చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బులు వసూలు చేస్తున్న విధానాలు, వారు ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొలుపుతున్నాయి. అవసరానికి డబ్బు కావలసిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్‌కు కాల్ చేస్తే ఆగమేఘాలపై ఫోన్ చేసిన వారి ఇంటిముందు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్‌లు, కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి డబ్బులిచ్చి అవసరమైన చోట్ల సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని డబ్బు అందచేస్తారు. పరిస్థితిని, అవసరాన్ని బట్టి నెలకు ఆరు రూపాయల నుండి పది, పదిహేను రూపాయల వరకు వడ్డీ రాసుకుంటారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు అంత తొందరగా రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తి చెందుతారు. అవసరం అలాంటిది. ఆతర్వాత మొదల వుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదం తో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పు తీరలేదంటే వడ్డీలు, కిస్తీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలకే కాదు వారు డబ్బు వసూళ్లకు వచ్చిపోయేందుకు అయిన ఖర్చును కూడా ఇందులో కలుపుతారు. ఇక సెల్‌ఫోన్‌లలో, వాట్సాప్‌లలో బెదిరించే కార్యక్రమాలు అన్నీఇన్నీ కావు. అప్పు తీసుకున్నవారి బంధుమిత్రుల సెల్‌ఫోన్ నెంబర్లు సేకరించి రాయరాని భాషలో మెసేజ్‌లు పంపుతున్నారు. ఈ అవమానాలు భరించలేక ఇప్పటికే ఎందరో ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. గతంలో చిత్తూరు జిల్లాలో శంకర్ అనే వ్యక్తి తన భార్యాఇద్దరు పిల్లలతోసహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణలో ఒక వ్యవసాయాధికారిణి అవసరం కోసం అప్పు తీసుకొని వడ్డీలపై వడ్డీలు చెల్లించలేక వారు మాటలతో పెట్టే చిత్రహింసలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటలెన్నో జరిగాయి, జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ కాల్‌నాగులతోపాటు కేరాఫ్ అడ్రస్ లేని గుర్తింపు పొందని ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు అన్నీఇన్నీ కావు. పట్టణాల్లోనే కాదు మండల కేంద్రాల్లో చివరకు గ్రామాల్లో శివారు ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కోట్లాది రూపాయలు వసూలు చేసుకొని బోర్డు తిప్పేస్తున్న కంపెనీల గూర్చి చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే గత ఐదేళ్లలో పది, పదిహేనువేల కోట్ల రూపాయల వరకు ప్రజలను ముంచిన కంపెనీలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు ఛిద్రమైపోయాయి. అయితే చాలా సంఘటనలు పోలీసుల దృష్టికి రావడం లేదు. ఫిర్యాదులు చేయడానికి బాధితులు అంతగా ధైర్యం చేయడం లేదు. ఫిర్యాదు చేయడం వల్ల ఒరిగేదేదీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపు అడుగులు వేయనీయడం లేదు. ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ఎందరో మహిళలు బలవంతంగా తనువులు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి ఇష్టపడడం లేదు. పోనీ ధైర్యం చేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా లేకపోలేదు. మమ్మల్ని అడిగి డబ్బులు తీసుకున్నారా? తీసుకున్నప్పుడు డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవసరానికి తీసుకున్నావు కదా! అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా నేరాలకు ఎంత వరకు రుజువు అవుతాయో చెప్పలేని పరిస్థితి. న్యాయస్థానాలకు సాక్ష్యాలే కీలకం. కేసులకు సంబంధించిన సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అంతకంతకు ధైర్యం పెరిగిపోతున్నది. భోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్య రోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ అరాచకాలను కూకటివేళ్లతో పెకిలించి వేయాల్సిన సమయమిది. అవసరమైతే చట్టాన్ని కూడా సవరించాలి.

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారతారు.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు



### పంటల బీమా అమలు చేయాలి

భారతదేశంలో ప్రస్తుతం వ్యవసాయరంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నకిలీ విత్తనాలు,నాసిరకం,ఎరువులు, ముఖ్యంగా అతివృష్టి,అనావృష్టివంటి వాటితో రైతులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడక పలు చోట్ల కరవు సంభవించింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం ఏర్పడినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలను ఆదుకోవడం వారి బాధ్యత. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2.20 కోట్ల ఎకరాల సాగుభూమి ఉందని ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. రైతులు పండిస్తున్న పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప మిగితా అన్ని రాష్ట్రాల్లో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల ఇక్కడి కర్శకులు అందరూ ఈ పథకానికి అనర్హులుగా మిగిలి నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాలన్నీ రాష్ట్రంలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆర్థిక బకాయిలు చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థికపరమైన బకాయిలు ఆర్జితసెలవు బకాయిలు,జీవిత బీమా బకాయిలు, పిఎఫ్ బకాయిలు, డిఎ బకాయిలు, 11వ పిఆర్సీ బకాయిలు గత రెండుసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో అనేక పర్యాయాలు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికితేవడం జరిగింది. అయినప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించి ఆర్థికబకాయిలు చెల్లింపులు జరగలేదు. ఉపాధ్యాయులు వారి కుటుంబ అవసరాల కోసం పిల్లల చదువుల కోసం, పిల్లల వివాహాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలు తక్షణం మంజూరు చేయాలి. పలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాటపడుతున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### బెల్టు షాపులు?

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మరీ ముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్యరోజురోజుకు పెరుగుతుంది. బెల్ట్ షాపులవలన వైన్స్ షాపుల గిరాకీ తగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షణచేసి రద్దు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### సిపిలు, కలెక్టర్‌లపై ఎన్నికల వేటు

కేంద్ర ఎన్నికల సంఘం చారిత్రాత్మక నిర్ణయంతో తెలంగాణలో చాలామంది జిల్లాపోలీసు అధికారులను,కలెక్టర్లను,కొంత మంది రాష్ట్ర అధికారులను బదిలీ చేసి వారికి ఎలాంటి ఎన్నికల బాధ్యతలు ఇవ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం ఎన్నికల చరిత్రలో ఒక కలకలం. వారి విధులలో చాలా నిర్లక్ష్యం వహించి ప్రతిపక్షాలను చాలా ఇబ్బందిపెట్టడం, హింసించడం, అధికార పక్షం వారి మాటలు వినటంతో ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. చాలా వరకు జిల్లా పోలీసు అధికారులుగా కింది నుండి ప్రామోషన్‌పై వచ్చిన వారిని నియమించడం జరిగింది. తాజా ఐపిఎస్ అధికారులు ఉన్నా వీరికే రాజకీయపరంగా ప్రాధాన్యం దొరికింది. తాజా ఐపిఎస్ అధికారులు కూడా సంతోషంగా లేరు. నాన్ క్యాడర్ వారు అధికార పార్టీ వారుచెప్పినట్లు చేస్తారు. కాబట్టి వారికి జిల్లా పోస్టింగులు వచ్చాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలోనిర్వహించాలనే ఆలోచనతో పోలీసు, ఇతర అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించింది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలకు గాను ప్రాంతీయపార్టీలు, జాతీయపార్టీలు 119 అభ్యర్థుల ఎంపికల కోసం నిమగ్నమై ఉన్నారు. రాజకీయ పార్టీలతోపాటుగా వాటి అనుబంధ సంఘాలకు బాధ్యతలను అప్పచెప్పడంలో డైనమిక్, సీనియర్ లీడర్, మాట్లాడేవారిని, జన ఆకర్షణ ప్రజలతో మమేకమైన కార్యకర్తలు, అభిమానులు నాయకుల వేటలో రాజకీయ పార్టీలు ఓట్లురాబట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అనుబంధ సంఘాలలో ముఖ్యంగా విద్యార్థిసంఘాలు,యువజన సంఘాలు, కులసంఘాలు,ఎస్సీ,ఎస్టీ,బిసి,రైతుసంఘాలు మహిళా సంఘాలు,కార్మిక సంఘాల నేతలు తమపార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సేవలను వినియోగించుకోవడం కోసం రాజకీయపార్టీల అన్వేషణ చేస్తున్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఎపి ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్య స్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసరం పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులు జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ఆదర్శపాఠశాల సిబ్బందికి అన్ని వసతులతో కూడిన ఆరోగ్యస్కీమ్‌ను అమలు చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హ్యాట్రికా.. గెలుపా..సంకీర్ణమా!

**తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి.అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తా రు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి.అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నగారామోగింది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలకి భిన్నంగా మొదటిసారి రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2014లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖి పోరు జరిగితే 2018 శాసనసభ ఎన్నికలలో మాత్రం టిఆర్ఎస్‌కి కాంగ్రెస్ నాయకత్వంలోని ఐదు పార్టీల మహాకూటమికి మధ్యనే పోటీ జరిగింది. కానీ మూడోసారి జరగబోతున్న శాసనసభ ఎన్నికలలో మూడవ పక్షంగా బిజెపికూడా పోటీ పడుతుండడంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కినాయి. దక్షిణ భారతంలో కేరళలో రెండు కూటముల మధ్య, తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య, కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ నెలకొని ఉంటే తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా రెండు జాతీయ పార్టీలు అధికార ప్రాంతీయ పార్టీని ఎన్నికలలో ఎదుర్కోబోతున్నాయి. తెలంగాణతోపాటు మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి తెలంగాణ ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకోవడమే కాదు గెలుపు మూడుప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారిపోయింది. ముఖ్యంగా బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికలలో గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటేనే దేశ రాజకీయాలలో విస్తరించాలనే తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ తన విజయపరంపరను కర్ణాటక నుండి తెలంగాణ వరకు కొనసాగించగలిగితే దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకొని 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి మరింత బలపడే అవకాశం కాంగ్రెస్‌కి ఉంటుంది. ఈసారి ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి లోక్‌సభ స్థానాలు తగ్గుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఎదురైన అపజయం తర్వాత తెలంగాణలో కూడా ఓటమి ఎదురైతే ఆ ప్రభావం బిజెపిని దక్షిణాదిలో బలహీనపరుస్తుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారి త్రిముఖ పోరు జరగబోతుంది. గెలుపుపై మూడు పార్టీలు బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపిలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. 95 నుండి 105 స్థానాలలో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని బిఆర్ఎస్ చెప్తుంటే 70 నుండి 75 స్థానాలలో గెలిచి విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఇక ఈ రెండు పార్టీలకు భిన్నంగా బిజెపి నాయకత్వంలో తెలంగాణలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలనాటికి (ఐదు నెలల కాలంలో) రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీల బలాబాలాలలో చెప్పుకోదగిన మార్పులే వచ్చాయి. 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ 12 శాతం ఓట్లు కోల్పోతే కాంగ్రెస్‌పార్టీ కేవలం తన ఓటు బ్యాంకుని ఒక్క శాతం మాత్రమే పెంచుకోగలిగింది. కానీ బిజెపి మాత్రం తన ఓట్లశాతాన్నిదరిదాపు 13 శాతం పెంచుకోగలిగింది. అలాగే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ బిజెపిలు తమ ఓటు బ్యాం



కుని ఓట్ల శాతాన్ని పెంచుకోగలుగుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అదే జరిగితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మెజార్టీని అందుకోలేని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతారు? ఏ రెండు పార్టీల మధ్యఅవగాహన ఏర్పడుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతుంది. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు తమ రాజకీయ వ్యూహాలు ఎత్తుగడలతో పాటు ఓటర్లను ఆకర్షించడానికి తమవైపుకి తిప్పుకోటానికి మేనిఫెస్టోలు సిద్ధం చేస్తున్నాయి. అధికార బిఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవడం విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లాంటి చర్యలతోపాటు గృహలక్ష్మి, బిసిలకు మైనార్టీలకు లక్ష రూపాయల రుణం లాంటి కొత్త పథకాలతో దరిదాపు 93 లక్షల మంది కొత్త ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తూ మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా హామీలు ఇవ్వబోతుంది. కర్ణాటక ఎన్నికలలో ఐదు గ్యారెంటీలతో విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లతోపాటు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి గెలుపు సాధించాలని భావిస్తుంది. భారతీయ జనతాపార్టీ కూడా మహిళా బిల్లు, పసుపు బోర్డు ప్రకటన, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు లాంటి నిర్ణయాలతోపాటు మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలు, హామీలతో ఓటర్లను ఆకర్షించి గెలుపు సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లబోతుంది. సంక్షేమ పథకాలు అధికార బిఆర్ఎస్ గెలుపులో కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాబట్టి అధికార పార్టీకి దీటుగా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి గెలవాలని విపక్షాలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందు తెలంగాణలో రాజకీయ పరిస్థితులు టిఆర్ఎస్ వర్సెస్ బిజెపిగా కొనసాగాయి. కానీ కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు మారిపోయినాయి. కర్ణాటకలో భారతీయజనతా పార్టీ ఓటమి బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకోవడం లాంటి పరిణామాలతో బిజెపికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు గ్యారంటీలతో కాంగ్రెస్ బలం పుంజుకోవడం వలన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు రాజకీయాలు బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిపోయినాయి.ఎంత కాదనుకున్నా ఎన్ని విశ్లేషణలు చేసినా కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపించాయి. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి కొంత రాజకీయ సానుకూల వాతావరణాన్ని కల్పించాయి. తెలంగాణ రాజకీయ సమరాంగణంలో బిజెపి కొంత వెనుకబడినట్లు కనిపించింది కానీ ప్రధానమంత్రి తెలంగాణలో రెండురోజులు పర్యటించిన తరువాత చేసిన రాజకీయ విమర్శలు, ఇచ్చిన హామీలు మళ్లీ బిజెపిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయనే చెప్పాలి. తెలంగాణ ఎన్నికలలో తన బలాన్ని పెంచుకోవడానికి ప్రధాన రాజకీయ శక్తిగా ఎదగడానికి బిజెపి కూడా సర్వశక్తులు వడ్డబోతున్నట్లుగానే కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ వరుసగా రెండుసార్లు అధికాంలోకి వచ్చింది. తన 9సంవత్సరాల పాలనా కాలంలో ప్రభుత్వంపై ప్రజలలో సహజంగానే కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది.అయితే ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, బీజేపీల మధ్యన చీలిపోతే మరొకసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామనే ధీమాతో అధికార పార్టీ ఉంది. కాంగ్రెస్ కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లనుచీల్చడం ద్వారా బిజెపి, బిఆర్ఎస్‌కి లబ్ధి చేకూర్చాలని చూస్తుందనే ఆరోపణలు చేస్తుంది. కర్ణాటకలో జేడిఎస్ మూడోపక్షంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. కానీ గుజరాత్‌లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్‌పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం వలన భారతీయ జనతాపార్టీ విజయాన్ని సాధించగలిగింది. ప్రజలకి ప్రభుత్వాలపై వ్యతిరేకత వచ్చినప్పుడు, ప్రభుత్వాలను మార్చాలని అనుకున్నప్పు డు గెలిచే పార్టీకి తమ ఓట్లనుప్రజల బదలాయిస్తారనే విషయాన్ని అనేకఎన్నికలు రుజువు చేశాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచే పార్టీకి రాజకీయంగా కలిసివచ్చే అంశమే కాబట్టి గెలుపుకోసంమూడురాజకీయ పార్టీలుసర్వశక్తులు వడ్డబోతున్నాయి.కాబట్టి తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి.అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తారు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి.అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి. ●

# నగదు బదలీలపై నిఘాతో అక్రమాలకు అడ్డుకట్ట!

**నేదునూరి కనకయ్య**

తెలంగాణ రాష్ట్రంలో, అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుంది.ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం మూడు రోజులు కసరత్తు ప్రారంభించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో జరిగే నగదు బదిలీలపై నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారిమీద కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే అధికార్లపై నిఘా వుంటుందని ఎన్నికల్లో పనిచేసిన అధికార్లు ప్రత్యేక నిఘావ్యవస్థ (రాడర్) పరిధిలో ఉంటారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొనడం అభినందనీయం. డబ్బు లావాదేవీలపై తక్షణమే అప్రమత్తం చేసే వ్యవస్థను బలోపేతం చేయడం ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడి వినియోగానికి అడ్డుకట్ట వేస్తామని ప్రకటించడం,ఎన్నికల్లో ధనప్రవాహాన్ని అడ్డుకునే చర్య ఆన్‌లైన్ నగదు బదిలీ వివరాలను తెలుసుకునేందుకు బ్యాంకులు (ఏ.ఐ) కృత్రిమ మేధా సాంకేతికతను వినియోగిస్తామని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎ.న్పి.సి.ఐ)నురంగంలోకి దింపడం హర్షణీయం.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు,మద్యం బహుమతులు, లాప్‌టాప్‌లు, సైకిల్స్, చీరలు, దోతులు ఎరగా చూపడం ఓటుకు నోటు ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమే అని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఓటర్లకు డబ్బు, మద్యం బహుమతుల పంపిణీ చేసే వారిని కట్టడి చేయడం పరోక్షంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య అనుసంధానం కోసం సి.వి.జి.ట్ యాప్‌ను ఏర్పాటు చేయటం వల్ల ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు.దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో నగదుడబ్బు కేసులు ఎక్కువ నమోదైనాయి. రాష్ట్రంలో ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 998 మంది మహిళా ఓటర్లు నమోదు కావడం లింగ నిష్పత్తిలో మెరుగుదల హర్షణీయం.ఎన్నికల కమిషన్ కె.వై.సీ అంటే నో యువర్ క్యాండిడేట్ ద్వారా అభ్యర్థుల క్రిమినల్ గతచరిత్ర చెక్‌చేసుకునే అవకాశం కల్పించడం స్వాగతించదగిన అంశం. 80 ఏళ్ల వృద్ధులకు ఇంటి నుండే ఓటు వేసే సౌకర్యం కల్పించడం వల్ల పోలింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల కమిషన్ ఒకరికి బదులు మరొకరు ఓటు వేయకుండా కఠినచర్యలు తీసుకోవాలి. ఫ్యామిలీ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటువేసే సౌకర్యం కల్పించాలి. ఎన్నికల కమిషన్ అభ్యర్థులు తమ నేరచరిత్రను పత్రికా ప్రకటనల్లో బహిరంగ పరచాలని స్పష్టం చేసింది. అంతే కాకుండా అభ్యర్థిని ఎందుకు ఎంపికచేశారనే కారణాలను రాజకీయ పార్టీలు వివరించాలని పేర్కొవడంవల్ల చట్టసభల్లోకి నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు నామినేషన్ సమయంలో తప్పుడు అఫిడవిట్లు, తప్పుడు కులధృవీకరణ సర్టిఫికెట్ దాఖలు చేసిన వారిపై గెలిచిన తర్వాత హైకోర్టు' సుప్రీంకోర్టులో కేసులు వేయడం పదవీకాలం ముగిసే సమయానికి గెలిచిన అభ్యర్థి ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీచేయడానికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల నేరచరిత్ర వారిమీద రిజిస్టర్ అయిన కేసులు స్థానికపోలీస్ స్టేషన్ లేదా జిల్లాస్థాయి క్రైంబ్యూరో డిజిటల్‌సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎన్నికల కమిషన్ ఒకవారం రోజుల్లో అభ్యర్థుల నేర చరిత్ర, వారి ఆస్తులు అప్పులకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి చెక్ చేయాలి. సమాచారంలో తేడా తేలితే అభ్యర్థి నామినేషన్ తిరస్కరించాలి. ●

# కులమతాలకు అతీతంగా ఓటుహక్కు వాడాలి

**డాక్టర్ తాతా సేవకుమార్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రోజురోజుకీ కేంద్ర ప్రభుత్వంలోనూ, అభివృద్ధిలోనూ ఉనికిని కోల్పోతుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. అందుకు కారణాలు అనేకం.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి ఎపిలో ఉనికి లేకపోవడం, అధికారంలోకి స్వయంగా వచ్చే అవకాశాలు లేకపోవడం, ప్రత్యేక హోదా విషయంలో మాటతప్పడం వంటివి కొన్ని కారణాలు. రాష్ట్రంలోని ఒక పార్టీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీ రాష్ట్రంలో ఓడిపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆలోచనలు, బహిరంగ పొత్తు లేకుండా ఏదో ఒకపార్టీతో లోపాయికారీ పొత్తు పెట్టుకుంటే పరిస్థితులు ఎలా ఉంటాయి అన్న ఆలోచనలు బిజెపి పెద్దల బుర్రలు తొలిచేస్తున్నాయి అన్నది వినిపిస్తున్నవార్త. కమ్యూనిస్టు, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, జాతీయ పార్టీలు ఉన్నా అవి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవు. ఆ పార్టీలతో పొత్తులు ఎవరికీ ఇష్టం ఉండదు. అలాంటి పొత్తుల గురించి మాట్లాడుకోవడం అంటేనే ఏదో తెలియని ఇబ్బంది కనపడుతుంది.ఇక ఆంధ్రప్రదేశ్‌లో మిగిలింది మూడు పార్టీలే. అందులో జనసేన ఒంటరిగా పోటీ చేసే సాహసమే చేయదు. బిజెపితో పొత్తులో ఉండి కూడా టిడిపితో బహిరంగ పొత్తునుప్రకటించింది. జనసేన, బిజెపితో ఇప్పుడు కలిపి లేదని అటు వాళ్లు చెప్పడం లేదు. ఇటు బిజెపి నుండి జనసేన బయటకు వచ్చిందని వీళ్లు బహిరంగంగా చెప్పడం లేదు. అంతేకాక బిజెపిని కూడా టిడిపి, జనసేన కూటమిలోకి తీసుకువచ్చి వైసీపీకి బుద్ధిచెప్తామని జనసేన నాయకుడు ఇంకా అక్కడక్కడ అంటూనే ఉన్నారు.ఇంకో విషయం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న టిడిపి, వైసిపిలు, ఎన్డీయే కూటమిలో గాని, ఇండియా కూటమిలో గాని బహిరంగంగా లేవు. ఏ కూటమితోనైనా లోపాయికారీ ఒప్పందం ఏమైనా ఉందేమో తెలియదు. అయితే రాష్ట్రంలోని జనసేన, టిడిపి,వైసీపీలు బిజెపితో పొత్తుకు సిద్ధంగా ఉన్నాయని ఆ పార్టీల అదినాయకుల మాటలను బట్టి తరచూ ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలను కలుసుకోవడం చూస్తే అనిపిస్తుంది. అయితే అందరి మాటలు వింటున్న బిజెపి పెద్దలు ఎవరికి స్పష్టంగా ఏమిచెప్పినట్లు కనపడటం లేదు.గతంలో కేవలం జనసేన మాత్రమే బిజెపితో చేతులు కలిపింది అనుకుంటే ఇప్పుడు టిడిపి పిలక కూడా బిజెపి చేతిలోనే ఉంది. వైసీపీ పిలక మొదటి నుంచి బిజెపి చేతుల్లోనే ఉంది.మూడు పార్టీలు ఏవిధంగా చూసినా బిజెపిపెద్దల దగ్గర పూర్తిగా తలదించుకొని ఎస్ బాస్ అని తల ఊపడంతప్ప రాష్ట్రం గురించి ప్రజల సమస్యలగురించి, ప్రాజెక్టుల గురించి తలెత్తి అడిగే పరిస్థితులు పూర్తిగా మంట కలిసి పోయాయని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో రెండు పార్టీలలో ఏ పార్టీ



అధికారంలోకి వచ్చినా మరోఐదేళ్లు ఇప్పుడున్న పరిస్థితులకుభిన్నంగా పరిస్థితులుండవు అన్నది మాత్రం స్పష్టం. ఆయా పార్టీల అదినాయకులను ముద్దాయిలుగా ముద్రవేసి వాళ్లపికలు చేతిలో పెట్టుకొన్న బిజెపి పెద్దల ముందు మిగిలిన పార్టీల నాయకులు చేయగలిగింది ఏమీ లేదు. కేంద్రానికి అనుకూలమైన మరో ముఖ్య అంశం 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది అన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా లోక్‌సభ సీట్లు తగ్గిపోతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లుపెరుగుతాయి. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం ఏర్పాటులో ఉనికిని కోల్పోతాయి లేదా ఆ ఉనికి నామమాత్రం అవుతుంది. ఈ పరిస్థితులలో ఇప్పుడు ఐదు కోట్ల ఆంధ్రులు చేయగలిగింది ఏమిటి? ప్రతి ఒక్క ఆంధ్రుడు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. దేశంలో గాని, రాష్ట్రంలో కాని అధికార,ప్రతిపక్షాలు కుర్చీల కోసం పోరాటమే గాని ప్రజాహితపాలన,ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదు. అయితే ఇక్కడ ఒక్క విషయం ప్రతి ఆంధ్రుడు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంఉంది.ఇప్పుడురాష్ట్రం చాలా క్లిష్టపరిస్థితులలో ఉంది. ఆ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడం పూర్తిగా ఓటరుల చేతిలోనే ఉంది. మనం ఓట్లు వేయకుండానే ప్రస్తుత పాలకులు అక్కడ కూర్చున్నారా? మన రాజ్యాంగం ఐదేళ్లకు ఒకసారి మనకు 'ఓటు' అనే వజ్రాయుధాన్ని మన చేతిలో పెట్టింది. దీన్నిదుర్వినియోగం చేస్తున్నాం. పైగా ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరు మంచోళ్లు, అందరూ అంతే అని ఎదురు దాడికి దిగుతున్నాం.ఓటర్లు ఒకటి ఆలోచించాలి. నేడు ఏ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి నియోజకవర్గానికి 30 నుంచి 40 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కులం, మతం, పార్టీ, ప్రాతిపదికన రెండు, మూడు పార్టీల అభ్యర్థులను మాత్రమే చూస్తున్నాం తప్ప మిగిలిన వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారిలో ప్రజాసేవకు జీవితం అంకితం చేసిన వారు ఎందరోఉంటున్నారు. మనం వారిని గుర్తిస్తున్నామా? చదువుకున్న వారు కూడా అదే పరిస్థితి. నేను నా కుటుంబం ఓటేస్తే వాళ్ల గెలుస్తారా? మా ఓట్లు వృధాఅవుతాయి. అని రాజకీయ పార్టీలు ఎలాంటి వారిని నిలబెట్టినా పార్టీలను, కులాలను చూసి ఓటేయడం గత 40 సంవత్సరాలుగా ఒక చెడు అలవాటై పోయింది.అందువల్లనే ప్రజాసేవకులు, నిజాయితీపరులు, నిస్వార్థపరులు అసలు ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయి. డబ్బు, కండ, బలం గలవారికి టికెట్లు ఇస్తున్నాయి పార్టీలు. పూర్వపు చరిత్ర చూస్తే గతంలో ఎంతో మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొంది, మంచి పాలన అందించారు. ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులు గెలుపుమాట దేవుడెరుగు.అసలు పోటీచేయాలని ఆలోచించేందుకే సాహసం చేయాల్సివస్తుంది. ఎక్కడైనా స్వతంత్ర అభ్యర్థి గెలిస్తే ఆ అభ్యర్థి అంతకుముందు ఒక పార్టీ అభ్యర్థి అయి సీటు రాక రెబల్‌గా పోటీ చేసి గెలిచిన సందర్భాలే తప్ప స్వతంత్రంగా గెలిచిన వారు ఎవరూలేరు.అంటే ఓటర్‌స్థాయి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. అయినా సమాజ అభ్యుదయవాదులు ఎప్పుడూ పోటీ చేస్తూనే ఉంటారు. ఓటర్లు ఇప్పుడు అలాంటి మంచి వారిగురించి, రాష్ట్రం గురించి ఆలోచించాల్సిన సమయం అత్యవసరమైంది. ప్రతిఒక్క ఓటరు ఆలోచించి, ఇతరులను ఆలోచింపచేసి పార్టీలకు కులాలకు, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఇతర తాయిలాలకు లొంగకుండా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంచి వారికే ఓటేయ్యాలి. ●

# 'ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం న్యాయానికి సంకెళ్లు వేయడమే'

బాపట్ల,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఎటువంటి అధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం న్యాయానికి సంకెళ్లు వేయడమేనని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అదేశాల మేరకు అధివారం న్యాయానికి సంకెళ్లు అనే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ పరిపాలన దక్షుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం అమానుష చర్య అని అన్నారు. తాత్కాలికంగా నా య్యానికి సంకెళ్లు వేసినా భవిష్యత్‌లో మాత్రం న్యాయానిదే విజయం అవుతుందన్నారు.



చం ద్రబాబు పాలనలో అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ఎంతో మంది విద్యార్థులు శిక్షణ పొంది అనేక ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. చంద్రబాబు నాయుడు అవినీతి మచ్చలేని నాయకుడిలా త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారన్నారు. జగన్‌రౌడీ రాజ్యం నశించాలి మళ్ళీ రామరాజ్యం రావాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలన్నారు. ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాబోయేరోజుల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ముగిసిన అలోహా వేడుకలు

**--విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు**

**--మిస్టర్ అండ్ మిస్‌లుగా ధృవ,వైష్ణవీ ఎంపిక**

మంగళగిరి,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో అలోహ పేరిట ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శని,ఆదివారాల్లో జరిగిన వేడుకల్లో వేలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని సందడి చేశారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. యూనివరి స్టీలోని ప్రొఫెసర్లు, తరగతులు, సమయపాలన, ఇతరత్రా వివరాలను విద్యార్థులకు వివరించి క్రమశిక్షణతో చదువులు సాగించాలని అంతర్జాతీయ స్థాయి



విద్యాబోధన సద్వినియోగం చేసుకోవాలని విసి మనోజ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు టగ్ ఆఫ్‌వార్, క్లాసికల్, వెస్టన్ డ్యాన్స్, సంగీతం, క్విజ్ వంటి ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. 2023సంవత్సరానికి గాను మిస్టర్ అండ్ మిస్ యూనివర్సిటీలుగా ధృవ్ నారాయణ్ బజాజ్, వైష్ణవి కస్తూరిలు ఎంపికయ్యారు. వైస్ చాన స్లర్ ఆచార్య మనోజ్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్, రేవతీ బాలకృష్ణ లు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రీతమ్, వైస్ ప్రెసిడెంట్ నిరుక్తా, ప్రధాన కార్యదర్శి సంజన, కోశాధికారి లక్ష్మణ్‌లు ఆలోహ వేడుకలను సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక డిజే ప్రోగ్రామ్ విద్యార్థులను ఉర్రూతలూగించింది.

## బాలాత్రిపురసుందరీ దేవిగా అమ్మవారు దర్శనం

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : శరన్నవరాత్ర మహోత్సవాలు నగరంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాలన్నీ భక్తులతో కళకళ లాడుతున్నాయి. అమ్మవారికి బాలాత్రిపుర సుందరీ అలంకారం జరిపి పూజలు నిర్వహించారు. సంపత్‌నగర్ శ్రీ శారదా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ఆంజనేయ చయనులు ప్రత్యేక పూజలు జరిపారు. ఆద్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మారుతీ నగర్‌లోని శ్రీమారుతీ దేవాలయం సంఘం ఆధ్వర్యంలోను ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. విద్యానగర్ శ్రీసాయినాథ సన్నిదానంలో గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్‌కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో శరన్నవరాత్ర మహోత్సవ వేడుకులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

## 'అబ్దుల్ కలామ్ నడిచినదారి అసాధారణమైంది'

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : రామేశ్వరంలో గడిచిన బాల్యంతో మొదలుపెట్టి దేశాధ్యక్షుడిగా ఎదగటం వరకు అబ్దుల్ కలామ్ నడిచినదారి అసాధారణమైందని, ఆయన పట్టుదల, కృతనిశ్చయం, ధైర్యసాహసాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అవగాహన సంస్థలో



జరిగిన జయంతి కార్యక్రమంలో వక్తలు నివాళులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఎపిజే కలామ్ జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తెలుగు పండితులు రాజన్న మాస్టారు మాట్లాడుతూ భారతీయ జీవితంలోని ఉన్నత విలువలకు సజీవ ప్రతీకగా జీవించి ఉన్నంతకాలం దేశ ప్రజలు ఏపిజె కలామ్‌ను గౌరవించారన్నారు. మన జననం ఓ సాధారణమైందే కావచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేదిగా ఉండాలని ప్రజల రాష్ట్ర పతిగా పేరొందిన ఏపిజె కలాం పదేపదే చెబుతూ ఉండేవారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనపరిచి భారతరత్నగా భాసించిన కలాం రాష్ట్రపతి అంటే రబ్బరు స్టాంప్‌కాదు అని నిరూపించి ప్రజారాష్ట్రపతిగా పేరు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో కళ్యాణం చంద్రశేఖర్, రామశేఖర్, భావన్నారాయణ, వెంకటరత్నంలు నివాళులర్పించారు.





## సిపిఎస్ అసోసియేషన్ గుంటూరు,పల్నాడు జిల్లాల నూతన కార్యవర్గం ఎంపిక





గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు,పల్నాడు జిల్లాల నూతన కార్యవర్గాలు స్థానిక నగరంలోని జలవనరుల శాఖా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేశారు. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా మోపిదేవి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదరి ్శగా పెరవలి రవితేజ ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఉబేదుల్లా బేగ్, ప్రధాన కార్యదర్శిగా పోలూరి పిచ్చయ్య ఎన్నికయ్యారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కె.పార్థసారధి ఎన్నికల పరిశీలకులుగా బాజీ పఠాన్, సుదర్శనం రత్తయ్య వ్యవహరించారు.

# శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం













గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీపద్మావతి,గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పాలకమండలి ఆధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తదితర పాలకవర్గం ఆధ్వర్యంలో పద్మావతి కళ్యాణమండపం వేదికగా ఆదివారం అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి రుత్విక్కులు విశేషపూజలు నిర్వహించారు. అరుండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో మహాగణపతి పూజతో ప్రారంభించి అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి, విశేషంగా పాల్గొన్న సువాసినులచే అమ్మవారికి కుంకుమపూజలు, పారాయణాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న వారికి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అరుండల్‌పేట గంగా, మీనాక్షి సమేత సోమసుందర ఆలయంలో అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. బ్రాడీపేట 2/9లోని శంకరమందిరంలో అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి విశేషపూజలు నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. సిద్ధార్థ నగర్ శ్రీ కనకమహాలక్ష్మీ మందిరంలో వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, అమ్మవారిని బాలాత్రిపురసుందరిగా అలంకరించి సువాసినులచే విశేష కుంకుమపూజలు నిర్వహించారు. సిద్ధార్థనగర్ శ్రీ షిర్డిసాయి మందిరంలో పాలకమండలి అధ్యక్షులు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో రుత్విక్కులు అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. మల్లారెడ్డి నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో పాలకమండలి చైర్మన్ మెట్టుకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రుత్విక్కులు ఉదయం గోపూజ, మహాగణపతి పూజ అనంతరం అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు, ప్రతిపక్ష నాయకులు

తెనాలి, అక్టోబరు 15, ప్రభాత వార్త : కృష్ణా డెల్టా పరిదిలో వేలాది ఎకరాలు సాగునీరు లేక ఎండిపోయిన పరిస్థితిలో తక్షణమే సాగునీరు అందించాలంటూ ఆదివారం మండలంలోని నందివెలుగు సెంటర్‌లో తెనాలి విజయవాడ రహదారిపై పెద్ద ఎత్తున రైతులు రోడ్డెక్కి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, పలువురు తెలుగుదేశం నాయకులు రైతులకు మద్దతుగా పాలకుల తీరును నిరశిస్తూ ఆందోళనలో భాగంగా రోడ్డుపై బైఠాయించి తమ డిమాండ్స్‌ను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



ఇరిగేషన్ అధికారులు, నాయకులకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే మాకు సర్ధిచెప్పడం కాదు రైతులకు నీరు ఇవ్వాలని ఆలపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాల్లో ఒక్కచుక్క నీరు లేదని, కాల్వలకు ఎందుకు నీరు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వ యంత్రంగం ఏం చేస్తుందని పంట ఎండిపోయాక నీరుఇచ్చి ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు. పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం ఎలా ఇస్తారు, మీ దగ్గర లెక్కలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన నక్కా ఆనందబాబు రైతులకు తక్షణమే నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా సోమవారం సాయంత్రంలోగా ఇరిగేషన్ అధికారులు నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 'అవగాహన'లో వెరికోస్ వెయిన్‌పై సదస్సు

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యసభకు ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విశ్వనాథ్ ప్రధాన వక్తగా విచ్చేసి వెరికోస్ వెయిన్ గురించి అవగాహన కల్పించారు. శరీరం నుండి గుండెకు రక్తాన్ని తీసుకెళ్ళే గొట్టాలు, సిరలు ఉబ్బి 3మిమీ కంటె ఎక్కువ మెలితిరిగితే వాటిని వెరికోస్ వెయిన్స్ అంటరన్నారు. ఇది 30నుంచి 70సంవత్సరాల మధ్య సహజంగా కనిపిస్తాయన్నారు. అదేపనిగా నిల్చోవడం లేదా కూర్చోవడం కాకుండా అప ్పడప్పుడు లేచి అటు ఇటు తిరగడం మంచిదని సూచించారు. టివి సాయిరామ్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించగా సంస్థ సీనియర్ సభ్యులు చంద్రశేఖర్, వి.సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక సభ్యులు చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థికసాయం

గుంటూరు విద్య,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో అర్ధాంతరంగా చదువు ఆపేద్దామనుకున్న ఓ పేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అభయాస్తం అందించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా రూ.25వేలు ఆర్థిక సాయంగా అందించి ఓ నిరుపేద కుటుంబంలో విద్యాకాంతులు విరబూ యింపుకు శ్రీకారం చుట్టారు. అంతేకాక



అతని చదువు పూర్తయ్యే వరకుఆర్థికసాయం కొనసాగిస్తామని ప్రకటించి తన దొడ్డ విద్యాదాన గుణాన్ని ఘనంగా చాటుకున్నారు....స్థానిక సంజీవయ్య నగర్‌కు చెందిన ఓ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేత కుటుంబానికి చెందిన ఉమర్ ఫరూక్‌కు ఎంసెట్‌లోవచ్చిన ర్యాంకు ఆధారంగా అతనికి ప్రభుత్వ కౌన్సిలింగ్‌లో వివిఐటిలో మెకానికల్ సీటు వచ్చింది. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పోను సదరు కళాశాల నియమ నిబంధనల ప్రకారం అతను ఇంకా కొంత మొత్తం కట్టాలి స వచ్చింది. తొలుత దానికి సిద ్ధపడి అతను కళాశాల్లో చేరాడు అయితే అప్పటివరకు చిన్నచిన్న పనులుచేస్తూ అతనికి అండగా నిలిచిన తండ్రి హాఫీజ్‌కు ఆకస్మాత్తుగా పక్షవాతం సోకడంతో అసలే అంతంతమాత్రంగా ఉన్నవారి జీవనం మరింత్ర చిద్రమైంది. దీంతో పీజు రీయింబర్స్‌మెంట్‌కు మించి అదనంగా కట్టే ఆర్థిక స్థోమత లేక చదువును అర్ధాంతరంగా నిలిపేయాలని అతను నిర్ణయించుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఉమర్ ఫరూక్‌ను పిలిపించి రూ.25వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వైసీపీ నేతలు ఆలా కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం వార్షికోత్సవాలు - వాగ్గేయకార మహోత్సవాలు



గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం లోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 15నుంచి 17వరకు 45వ వార్షికోత్సవాలు మరియు వాగ్గేయకార మహోత్సవాలు మూడు రోజులపాటు కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు ఆధ ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమం ఆదివారం ప్రారంభోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ సాయికిరణ్ పసుపుల, గౌరవాతిధిగా డాక ్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, సంస ్థ అధ్యక్ష కార్యదర్శులు రామరాజు శ్రీనివాసరావు, నేతి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ సంగీతం మనలోని ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సంగీతం చిన్నపిల్లలకు అత్యంత ఉపయోగకరం అన్నారు. సభానంతరం అతిథులను సంస్థ వారు ఘనంగా సత్కరించారు. వాగ్గేయకార ఉత్సవాల్లో భాగంగా బి.లలితా మాధవ్ హైదరాబాద్ వారు నిర్వహించిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి సంగీతాభిమానులను అలరించింది. కచేరినీ సిది ్ధ వినాయకం అంటూ ప్రారంభించి ఏక వాగ్గేయకార క్రీనలను వీనుల విందుగా ఆలాపించారు. వీరికి వయోలిన్‌పై ఏ.కామాక్షి, విజయవాడ, మృదంగంపై కార్తీకేయ ఆదినారాయణ, విజయవాడ వారు చక్కటి వాయిద్య

# నిత్య ప్రమాదాలు.. రక్తమోడుతున్న రహదారులు

యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రమాదాలు ఒకరకంగా ఉంటాయి. కొంతలో కొంత జాగ్రత్తలు తీసుకోనే వీలు కలుగుతుంది. అయితే రోడ్డు మార్గాలలో జరిగే ప్రమాదాలు ఊహించరానివి. ఎప్పుడు ఏవిధంగా జరుగుతుందో ఎవరికీ తెలియనివి. క్షేమంగా ప్రయాణంచేద్దాం అనుకోనేలోపే అనుకోని విధంగా ఘోరాలు జరిగిపోతుంటాయి. కళ్లు మూసి తెరిచేలోగా అంతా అయిపోతుంది. ఇటీవల కాలంలో జాతీయ రహదారిపై ప్రయాణం అంటే ఒకింత అందోళన చెందవలసి వస్తుంది. ఒక ప్రాంతములో జరిగిన సంఘటనలు మర్చిపోకముందే వేరొక ప్రాంతములో మృత్యుఘోష మోగుతుంది. ప్రతి ప్రమాదం ప్రత్యక్ష ంగానో, పరోక్షంగానో మానవ తప్పిదాలవల్ల సంతరించుకుంటున్నాయి. నిత్యం పెరుగుతున్న వాహనాల సంఖ్య, సక్రమమైన విధానాలలో ప్రయాణాలు చేయకపోవటం, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోవటం, మద్యపానంకు లోనవ్వటం ఇటువంటి అనేక కారణాలవల్ల సక్రమమైన విధంగా వెళ్ళే వారుకూడా ప్రమాదాలలో చిక్కుకోక తప్పటంలేదు. ప్రయాణాలు అంటేనే

**..జాతీయ రహదారిపై అగని అరణ్యరోదన**
**..విస్తరణ జరిగినా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**
**..నీరుగారుతున్న నివారణ చర్యలు**
**..2022-23లో 51ప్రమాదాలు..43మంది మృతి**



భయమేస్తున్న విధంగా తయారు అవుతుంది 16వ నెంబరు జాతీయ రహదారి. గడచిన 2022-23వ సంవత్సరాలలో జాతీయ రహదారిపై 51 రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కుంటే అందులో 43మంది మృత్యు వాతకు గురైనారు. ఇందులో చిన్నపాటి గాయాలు అయిన వారి లెక్క ఇంకా ఎంత ఉంటుందో అర్ధం చేసుకొన వచ్చును. ఈ ప్రమాదాలలో 51కుటుంబాలు రోడ్డున పడ్డాయి అంటే అర్ధమవుతుంది.

**విస్తరణ జరిగినా తప్పని తిప్పలు...**

జాతీయ రహదారి విస్తరణ పనులు గత రెండు సంవత్సరాల క్రితమే పూర్తిఅయినాయి. విశాలమైన రహదారి ఏర్పడినా ఎవరికివారు క్షేమంగా వెళ్ళవచ్చు అయినా అతివేగం, వెళుతున్న వాహన దారులకు అనుకోని సంఘటనలలో ఇబ్బందులు తప్పటంలేదు. దీనికి కారణం ప్రధాన సమస్య మద్యపానం, రెండవది వారే వెళతారులే అన్న అలోచన ఒకటయితే వేగం తగ్గిద్దాం అన్న అలోచన వారిలో లేకపోవటం మరొకటి. వీటి కారణంగా ప్రమాదాలు జరగటం పరిపాటిగా మారుతుంది.

**ప్రమాదాల నివారణా చర్యలు లేకపోవటం ప్రధాన కారణం!**

నిత్యం జరుగుతున్న ప్రమాదాలకు నివారణా చర్యలు లేకపోవటమే దీనికి కారణాలు అవుతున్నాయి అనటంలో అతిశయోక్తిలేక పోలేదు. వాహనం ఏది అయినా ప్రమాదం జరిగితే అందులో నేలకొరుగుతుంది అమాయకులే. సురక్షితం అనుకుంటున్న అర్‌టీసికి కూడా ప్రమాదాల బెడద తప్పటం లేదంటే ప్రజలలో ఒక రకమైన భయాందోళనలు సంతరించుకుంటున్నాయి. ప్రభుత్వాలు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకొని ప్రజలలో ఉన్న భయాన్ని పారదోలితేగాని వారి అనుమానాలు తీరవు.

**..నిత్యం ఎక్కడికక్కడ పర్యవేక్షణ లేకపోవటం :**

జాతీయ రహదారిపై పటిష్ట గస్తీ లేకపోవటం ప్రధాన సమస్య అంటున్నారు పలువురు. ప్రమాదాలు జరిగినప్పుడు వచ్చే అధికారులు అవిజరగకుండా అపేందుకు ముందుగానే ప్రణాళికలు ఏర్పాటుచేసుకోలేకపోవటం ప్రధాన సమస్య. నిత్యం ఎక్కడ జరుగుతాయో పరిశీలించి అప్రాంతములో గస్తీని ఏర్పాటుచేయాలని అంటున్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని బోయపాలెం, యడ్లపాడు గ్రామాల ప్రధాన సెంటర్ల వద్ద నిత్యం అధికసంఖ్యలో వాహనాల ప్రయాణం ఉంటుంది. వాటి వేగం నియంత్రించే వారులేక ఇష్టానుసారంగా ఉండటంతో ప్రమాదాలు జరిగి కాళ్ళు, చేతులు విరిగిన వారిసంఖ్య అధికమవుతున్నా పట్టించుకోవటం లేదని, గతంలో ఉన్నతాధికారులు స్వయంగా విచ్చేసి గస్తీ ఏర్పాటుచేయమని అదేశించినా వారిమాటలు గాలిమూటలుగానే మిగిలిపోయాయని అంటున్నారు. అధికారులు తీరుమార్చుకొని ప్రజల ఇబ్బందులు పరిశీలించాలని అంటున్నారు. జాతీయ రహదారి చిలకలూరిపేట నుండి గుంటూరు వరకు ఎక్కడ ప్రమాదం జరిగానా ఇటు చిలకలూరిపేటగాని లేదా మెరుగైన వైద్యకోసం గుంటూరుగాని వెళ్ళక తప్పదు. మృత్యవాత పడ్డ ప్రయాణికులు అనేక ంగా ఉన్నారు. వీరికి సకాలంలో అంబులెన్స్‌లు రాకపోవటం, ప్రయాణ జాప్యం వీటికి కారణాలు అవుతున్నాయి. ఇటువంటి సమయాలలో సత్వర వైద్యసేవలు అందేవిదంగా సంచార వైద్యబృందాలను ఏర్పాటుగావిస్తే కొంతలో కొంతవరకు మరణాలను నిలువరించవచ్చునని పలువురి అలోచన. ప్రభుత్వం ఇటువంటి వాటిపై సత్వరమే దృష్టిపెట్టవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. గత రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో మహిళలు గాయాలు అయ్యాయి. సకాలంలో అంబులెన్స్‌లు రాకపోవటంతో స్దానికంగా ఉండే పహారా వాహనం వారిని వైద్యశాలకు తరలించవలసి వచ్చింది.

**ప్రమాదాల నివారణకు పరిష్కారం మొక్కలే అంటున్నారు**

: జాతీయ రహదారిపై గుంటూరు నుండి యడ్లపాడు ప్రాంతము వరకు సెంట్రల్ డివైడర్ వద్ద అక్కడక్కడ గార్డులు, లైటింగ్, మొక్కలు ఉన్నాయని, యడ్లపాడు దాటిన తదుపరి చిలకలూరిపేట వరకు ఎక్కడా డివైడర్ పై మొక్కలు లేకపోవటంతో ఎదురుగా వచ్చే వాహనం లైట్ ప్రక్కనే వెళుతున్న వాహన డ్రైవర్‌పై పడి అతనికి రహదారి కన్పించే పరిస్తితులు లేవని, వీటికారణంగా ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని పలువురు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. అదే సెంట్రల్ డివైడర్‌పై మొక్కలుగాని, గార్డులుగాని ఏర్పాటుచేస్తే వాటివల్ల ఎదురు వాహన దారునిపై పడకుండా లైటింగ్‌ను నివారించవచ్చునని అంటున్నారు. అధికారులు ఇకనైనా సెంట్రల్ డివైడర్‌పై మొక్కలను నాటాలని వారు కోరుతున్నారు. అంతే కాకుండా సెంట్రల్ డివైడర్‌పై ఉన్న లైటింగ్ బల్బులు రాత్రి సమయాలలో వెలగకపోవటం వల్ల అప్రాంతము అంతా చీకటిగా ఉండటం వల్ల ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. సెంట్రల్ లైటింగ్ ఉన్నా వాటిని వినియోగించటం లో స్దానిక పంచాయితీ అలసత్వం వల్ల కొంత వాహన దారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాటిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవల్సిన అసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా సర్వీస్ రోడ్డును వినియోగించకుండా ఎక్కడి కక్కడ గ్యాప్‌లు పెట్టి వాటి ద్వారా రోడ్డుదాటడం నిత్యం జరుగుతుంది. అంతే కాకుండా రాత్రి సమయాలలో నిర్వహించే టీషాపుల వల్ల ఇబ్బందులు ఉంటున్నాయని, వాటికోసం అపే వాహనదారులు వెనక చూడకుండా అపటంవల్ల వెనుక నుండి వచ్చేవారు ప్రమాదాలకు గురవుతున్నారని అంటున్నారు.

**ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు ఎస్షై పి సురేష్ :**

జాతీయ రహదారి తిమ్మాపురం సెంటరు సమీపంలోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని, వాటి నివారణకు పెద్ద ఫ్లెక్సీ బోర్డులు, బారికేడ్లు, మెర్క్యూరీ సిక్టర్స్ ఏర్పాటుచేసామని, అయినా ప్రమాదాల సంఖ్య తగ్గటం లేదన్నారు. నిత్యం రాత్రి సమయాలలో పహారాఏర్పాటు చేపడతామన్నారు.

## విడదల గోపీ ఆధ్వర్యంలో వైకాపాలో చేరిక

చిలకలూరిపేట,అక్టోబర్15,ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన మండలంలోని కట్టుబడివారిపాలెంటిడిపి



నాయకులు పలువురు ఆదివారం వైసిపిలోకి చేరారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తోట నరసయ్య, తోట బాలకృష్ణ, తోట గోపి, తోట హనుమాయమ్మ, తోటశ్రీనివాసరావు, తోట సుజాత, తోట రామాంజమ్మ, తోట వెంకటేశ్వర్లు తదితరులు టిడిపి నుండి వైసిపిలోకి చేరారు. వీరిని వైఎస్ఆర్‌సిసి యువనేత విడదల గోపి మరియు సీనియర్ నాయకులు బైరా కృష్ణ, వైఎస్ఆర్‌సిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరం శ్రీనివాసరావు, రూరల్ జెసిఎస్ కన్వీనర్బండ్ల శ్రీను, విడదల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో డాక్టర్ అబ్దుల్‌కలాం జయంతి

చిలకలూరిపేట,అక్టోబర్15,ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని స్ధానిక నరసరావుపేట సెంటర్‌లో ఉన్న వైసిసి కార్యాలయంలోఅబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించారు. మైనారిటి సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో జరిగిన



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటి రాష్ట్ర డైరక్టర్ షేక్ దరియావలి, రాష్ట్ర విద్యార్ధి విభాగ అధ్యక్షులు సి రాజు, మార్కెట్ యార్డ్ డైరక్టర్ ఘని, దరియావలి, ఎస్‌కె ఖాదర్, వలి, కూనపురెడ్డి నాగు, సాపా సైదావలి, నాసర్‌వలి, కొరివి రంగయ్య, రంజిత్, చోటు, అక్బర్, ఉస్మాన్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ప్రతిభతో పేదరికాన్ని జయించిన అబ్దుల్ కలాం'

చిలకలూరిపేట,అక్టోబర్15,ప్రభాతవార్త: ప్రతిభతో పేదరికం సృష్టించిన అడ్డంకులు, అవరొధాలను అధిగమించి పేపర్‌బాయ్‌నుండి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్ధాయికి ఎదిగన



మహోన్నత ప్రతిభా శిఖరం భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం అని నియోజ కవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో డాక్టర్ ఆబ్దుల్‌కలాం చిత్రప టానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధిగా హజరైన డాక్టర్ పివి సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రపంచఖ్యాతి గడించటానికి అబ్దుల్ కలాం చేసిన కృషి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుమాల ప్రసన్నాంజ నేయులు, షేక్ భాషా, షేక్ నాగూర్‌వలి, వడ్డేపల్లి కృష్ణ, చిలకా నాగరాజు, కారుచోల స్వప్నకుమార్, షేక్ బాషా, షేక్ ఖాజబుడే, షేక్ ఉమర్‌ఆలి, షేక్ మహ్మద్ రఫీ, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, షేక్ ఆదంసాహెబ్, కేతావత్ సాంబశివనాయక్,బండారు కుమార్‌బాబు, షేక్ నాగూర్‌వలి, షేక్ దాదాసాహెబ్, మంగళగిరి శ్రీనివాసరావు,షేక్ సుభాని, జి సుధాకం తదితరులు పాల్గొని డాక్టర్ అబ్దుల్‌కలాంకు నివాళులు అర్పించారు.

## శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు

యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రులలో ప్రారంభంలో భాగంగా తొలిరోజు అదివారం మండల పరిధిలోని వివిధ అమ్మవార్ల దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని







అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవిగాను మరియు హరిహరక్షేత్రంలోని శ్రీ పార్వతీదేవి అమ్మవారు, యడ్లపాడు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు తొలి రోజు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకారములో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అమ్మవారికి గణపతి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. త్రిపుర సుందరీ దేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవత. షోడశవిద్యకు ఈమే అధిష్టాన దేవత. కాబట్టి ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారని, సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుంటోంది. అమ్మవారికి చాక్లెట్ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారని తెలిపారు. అమ్మవారికి నివేదనగా పులిహోర నివేదన సమర్పించటం జరిగిందని, అనంతరం ప్రసాదంగా భక్తులకు పంచిపెట్టటం జరిగిందని అలయ పూజారులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.

## కలాం జయంతి



క్రోసూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని స్ధానిక జెడ్పీహైస్కూల్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం విగ్రహానికి కాంద్రు కాశయ్య, మన్నెం శ్రీనివాస్, కొమ్మినేని సతీష్, షేక్.సలాం, మైసూర్, మన్నెం శివయ్య, సురేష్ మాస్టారు, వెంకట కృష్ణారావు, కృష్ణారావు, రోశయ్య, యోహాను, డి.కాశయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలాం గొప్ప విద్యావేత్త, దేశభక్తులు అని వక్తలు కొనియాడారు.

## జెడ్పీటీసీ జమీలను పరామర్శించిన ఎమ్మెల్యే శంకరరావు



క్రోసూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : క్రోసూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గఫూర్ భార్య, జెడ్పీటీసీ జమీల అనారోగ్యంతో బాధ పడుతున్నారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గుంటూరులోని శ్రీ అంజలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు వెళ్ళి జమీలాను పరామర్శించారు. అలాగే ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనుల పరిశీలన

క్రోసూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : రూ.149 కోట్లతో చేపట్టిన అమరావతి - బెల్లంకొండ డబుల్ లైన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను



ఆదేశించారు. క్రోసూరు మండలం ఊటుకూరులో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఊటుకూరు గ్రామంలో రోడ్డు నిర్మాణంలో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వేయిస్తున్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# పల్నాడు జిల్లా వార్త



## షాపు వర్కర్స్, గుమస్తాలకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : షాపు వర్కర్లకు, గుమస్తాలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఇస్సపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన షాపు



వర్కర్స్, గుమస్తాల యూనియన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యాపారుల వద్ద ఉద్యోగాలు చేసుకుంటూ ఎన్నో ఏళ్ళుగా జీవనం సాగిస్తున్నవారందరూ ఐకమత్యంతో ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. యూనియన్‌కు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా సమావేశం నిర్వహించుకొని సమస్యలపై మాట్లాడుకోవడానికి వేదికగా ఉపయోగించుకోవడం వారికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అదే విధంగా యూనియన్ సభ్యులతో పాటు వ్యాపారులు ఈ కార్యక్రమానికి తగిన ప్రోత్సాహం ఇవ్వడం సంతోషమన్నారు. క్లాత్ మర్చంట్స్, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్‌లు, రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లుల్లో పని చేసే వారికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఊరా భాస్కరరావు, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, గూండా సాంబశివరావు, అత్తులూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతి గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన మహనీయుడు అబ్దుల్ కలాం

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : భారతజాతి ఖ్యాతి, గౌరవాన్ని ప్రపంచ వేదికపై ఎంతో ఎత్తున నిలిపిన మహనీయుడు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ



నాయకులతో ఎమ్మెల్యే గోపిరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం సమంజసమన్నారు. అతి సాధారణ కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఎటువంటి రాజకీయ, ఆర్ధిక అండ లేకుండా ఎదిగారని తెలిపారు. పార్టీ నాయకులు షేక్.ఖాదర్‌బాషా, ఇ.ఎం.స్వామి, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో కలాం జయంతి

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతిని నిర్వహించారు. పార్టీ నాయకులు షేక్.అద్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే



యాదవ్, సాంబశివరావు, భరత్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధిలో అబ్దుల్ కలాం చేసిన మంచిని వారు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్రపతి స్ధాయికి ఆయన ఎదిగిన తీరును వివరించారు. యువతకు ఆయన ఆదర్శమని తెలిపారు. అతి నిరాడంబరంగా ఆయన జీవనాన్ని గడిపారని తెలియజేశారు. ఆయనకు చదువు పట్ల, విద్యార్ధుల పట్ల ఎంతో ప్రేమ ఉండేదని, విద్యార్ధులతో మాట్లాడుతూనే ఆయన చనిపోవడం జరిగిందన్నారు. వారి ఆశయసాధనలో జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని వారు తెలియజేశారు.

## నూతన ఆలయ పనులు పరిశీలన

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా తొలి రోజున అమ్మవారి ఆశీర్వాదాన్ని ఆయన అందుకున్నారు. ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి, అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక



పూజలను నిర్వహించారు. తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా ఉత్సవాలను పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర, దేశ వ్యాప్తంగా అమ్మవారి రూపంలో దైవశక్తిని భక్తులు నమ్మి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల్లో వివిధ అలంకరణలలో అమ్మవారు దర్శనం ఇవ్వడం సంతోషమని తెలిపారు. అదే విధంగా ఆలయ పునరుద్దరణ కార్యక్రమం త్వరలోనే జరుగుతుందని, ఆయా పనులకు సంబంధించిన కార్యక్రమాలను ఈ సందర్భంగా పరిశీలించడం జరిగిందని తెలియజేశారు. పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, నాయకులు ఉన్నారు.

## నరసరావుపేటలో ప్రజా బ్యాలెట్



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : నరసరావుపేటలోని స్ధానిక గాంధీపార్కు వద్ద రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలను, ప్రజలపై మోపిన భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్‌ను ఆదివారం నిర్వహించారు. జిల్లా సహాయక కార్యదర్శి కాసా రాంబాబు, పార్టీ నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, వరహాలు, సైదా, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అప్పారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, న్యాయవాది ప్రతాప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలపై బలవంతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఛార్జీలు మోపుతున్నారని తెలియజేశారు. 200 యూనిట్ల వరకు వాడుకున్న ప్రజలకు కరెంట్ ఉచితంగా ఇస్తామని వాగ్ధానం చేసి మర్చిపోయారన్నారు. వ్యవసాయానికి ఉన్న సబ్సిడీని ఎత్తి వేసేందుకు ఆలోచన చేయడం సరికాదన్నారు. పాలకులు ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు అమ్మ జిలానీ ఆధ్వర్యంలో ఆదివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్ధానిక పెద్దచెరువులోని వృద్ధాశ్రమంలో భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ చిన్న వయస్సులో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఇంజనీరింగ్ టెక్నాలజీలో అద్భుతంగా కలాం రాణించారని తెలిపారు. డిఆర్‌డిఓలో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా అనేక మిసైల్స్ ఆవిష్కరించారని గుర్తు చేశారు. ఆయన పేరుపై వరవకట్ట ప్రాంతానికి అబ్దుల్ కలాం నగర్‌గా పేరు మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. బిజెపి ఆయనను రాష్ట్రపతిగా చేసి ఎంతో గౌరవించిందని రామకృష్ణ గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్.బాజీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాంబరిగా అమ్మవారు



దుర్గి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మొదటిరోజు అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని ఆదివారం శాకాంభరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇప్పించారు.వివిధ రకాల కూరగాయాలతో అమ్మవారిని అలంకరించారు. ఉదయం బిందెతీర్ధం, దేవాలయ ప్రదర్శనం, అమ్మవారి గర్భలయ నిత్యాభిషేకం, గోపూజ కార్యక్రమాలతో ప్రారంభమైన ఉత్సవాలు మహాగణపతిపూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, అఖండస్థాపన, దీక్షాధారణ, కలశస్థాపన, రుద్రాభిషేకం, సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. పలువురు పుణ్యదంపతులు పీటలమీద కూర్చొనగా వేద పండితులు, గణపతిహోమం, సూర్యనారాయణహోమాలు నిర్వహించి మంగళహారతి, మంత్రపుష్పం, తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## దేవీశరన్నవరాత్రులు ప్రారంభం

కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త: దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కారంపూడిలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, అంకాళమ్మ దేవాలయంలోని అమ్మవారు, చెన్నకేశవస్వామి, శ్రీశిరిడిసాయి మందిరాలలో ఏర్పాటు చేసిన అమ్మవారిని శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకరణ చేసి అమ్మవారు



భక్తులకు దర్శనమిచ్చింది. దేవాలయాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమపూజలు చేశారు. దేవస్థాన అర్చకులు వలివేటి వాసు, కోమందూరి సత్యనారాయణాచార్యులు, దిలీప్‌కుమార్, చార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు.

## నేడు చింతపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం



కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త: మండలంలోని చింతపల్లి గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గాదెవారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంజనేయులు నాయక్, విజయనాయక్‌లు ఆదివారం తెలిపారు. 14 రకాల వైద్యపరీక్షలు, 172 రకాల మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. స్పెషలిస్టు వైద్యులతో వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాట్లను వైద్యసిబ్బంది పరిశీలించి అన్ని సౌకర్యాలు కల్పించారు.

## అనారోగ్యంతో వైకాపా నేత కొండలు మృతి



కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త: వైసీపీ నేత కొమెర కొండలు (47) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వైకాపా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వవెంకట్రామిరెడ్డి ఆదివారం కొండలు నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, కొమెర పిచ్చయ్య, ఆశం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపోరాటం కొనసాగిస్తాం : టిడిపి

రొంపిచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్మపోరాటం కొనసాగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, నియోజకవర్గ



పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ, అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షల్లో పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వేదికను కూల్చివేశారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వైకాపా విధ్వాంసానికి, దౌర్జన్యానికి చంద్రబాబు అరెస్ట్ పరాకాష్ట అన్నారు. వైకాపా అనేక కార్యక్రమాలను అధికార మదంతో చేస్తుందన్నారు. వైకాపాకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్ట్‌తో పార్టీ శ్రేణులు ఐకమత్యంతో రిలే నిరాహారదీక్షలు, ఆందోళనలు, ర్యాలీలు చేపట్టాయని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలలో ఐటీ నిపుణులు సైతం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై ఆందోళనలు చేస్తున్నాయని తెలిపారు. న్యాయస్ధానాలలో ఖచ్చితంగా చంద్రబాబుకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన ప్రతిష్ఠను ఏ విధంగానూ దెబ్బతీయలేరని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పులిమి రామిరెడ్డి, వాసిరెడ్డి రవి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పర్యటించారు. పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతిని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా వారికి డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు. ఆకస్మికంగా మృతిచెందిన టిడిపి కార్యకర్త మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, పుల్లయ్య, దాసు, వనమా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం నూతన కమిటీ

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం నూతన కమిటీని స్ధానిక ఎన్‌జిఓహోంలో ఆదివారం ఎన్నుకున్నారు. పల్నాడు జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసేందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, కట్టా రామాంజనేయులు, బాపట్ల జిల్లా అధ్యక్షులు పేరం సాంబశివరావు, బాపట్ల జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా మేడా పోతురాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొగిలి వీర్లంకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.చిన్నముత్తయ్యను, కోశాధికారిగా మొగిలి వెంకట్రావును ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా దేవరకొండ గోపికృష్ణ, గౌరవ అధ్యక్షునిగా కుంభా అంజయ్య, గౌరవ సలహాదారునిగా టి.మూర్తి ఎంపికయ్యారు. మహిళా అధ్యక్షురాలిగా పేరం సామ్రాజ్యంను ఎన్నుకున్నారు.

## ఎండుతున్న పంటలను కాపాడాలి : పీడిఎం

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : ఎండుతున్న పంటలను కాపాడాలని పీడిఎం నాయకులు రైతులను డిమాండ్ చేశారు. నరసరావుపేట ప్రాంతంలో మిర్చి, పత్తి, కంది తదితర పంటలు నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. అధిక ఎండల కారణంగా మొక్కలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జొన్నలగడ్డ గ్రామానికి చెందిన రైతులకు ఎకరాకు రూ.70 వేలకు పైగా పెట్టుబడి అయ్యిందని తెలిపారు. నీరు లేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయన్నారు. మంత్రి అంబటి రాంబాబు మెట్టపైర్లు వేసుకోవాలని చెప్పిన మాటను నమ్మి రైతులు మిర్చి, కంది వంటి పంటలను సాగు చేశారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆరుతడి పంటలకు నీరు విడుదల చేయాలన్నారు. పల్నాడు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలన్నారు. రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రామారావు, వై.వెంకటేశ్వరరావు, రామకృష్ణ, చిన్న, బాదుగున్నల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రోసూరులో ఎమ్మెల్యే పర్యటన

క్రోసూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మండల కేంద్రమైన క్రోసూరు కి చెందిన వైకాపా నాయకులు షేక్.రహిమాన్ కుమారుడు షేక్.మొహమ్మద్ హకీల్ పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటన వివరాలు

క్రోసూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం ఉదయం అమరావతి మండలంలోని లేమల్లె వద్ద నరుకుళ్ళపాడు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావుతో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొంటారు. అలాగే ఉదయం 11 గంటలకు క్రోసూరు మండలం హసనాబాద్ గ్రామ సర్పంచ్‌గా కేశబోయిన వీరయ్య ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొంటారు.

# బాపట్ల జిల్లా వార్త



## శరన్నవరాత్రుల్లో చిన్నారుల సందడి

బాపట్ల,ఆక్టోబర్ 15,ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పట్టణంలో వెంచేసి యున్న శ్రీ అంజనేయసా ్వమి దేవాలయంలో అమ్మవారు అదివారం భక్తులకు శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో ధర్శనమిచ్చారు.ఈ సందర్భంగా లలితా త్రిపుర సుందరీ



పిఠం నిర్వాహాకులు నెమలికంటి హానుమం తరావు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తొలుత అంజనేయ స్వామి దేవాలయంలో లలితా త్రిపుర సుందరీ పీఠం అధ్వర్యంలో 15 మంది చిన్నారులకు బాలపూజ అనే ప్రత్యేక పూజ ద్వారా అమ్మవారి విశిష్టతను చిన్నారులకు అవగాహన కల్గించే విదంగా పూజలు నిర్వహించామనా ్నరు. ఈ పూజా కార్యక్రమంలో చిన్నారులకు సర్వోపచారాలతో అమ్మవారి స్వరూపంగా పూజించి అ మహాత్యాన్ని వివరించామన్నారు. ఉదయం కలశస్థాపన,కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరి కౌండిన్యశర్మ,ప్రశాంత్,వక ్కలగడ్డ బాలాజి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బాపట్ల,ఆక్టోబర్ 15,ప్రభాతవార్త : బాపట ్ల అర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో విద్యనభ్యసించిన 1990-93 బ్యాచ్ బిఏ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనకార్య క్రమాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని బాపట్ల ఎడు ్యకేషన్ సోసైటీ అధ్యక్షులు ముప్పనేని శ్రీనివాసరావు అనా ్నరు.



స్ధానిక ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల్లో కళాశాల 1990-93 బ్యాచ్ బిఏ విద్యార్థులు అదివారం అత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆత్మీయ సమే ్మళన కార ్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎడ్యుకేషన్ సోసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో విద్యనభ్యసించి మూడు దశాబ్ధాలు గడిచిన సుధూర ప్రాంతాల నుంచి కళాశాలలో జరుగుతున్న అత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర ్వ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. 1963లో పియుసి తరగతితో ప్రారంభమైన ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల లక్షలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ స్వర్ణోత్సవాల సంబరాలకు ముస్తాబ్ అవుతుందన్నారు.కళాశాల ప్రిన్సిపల్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ కళాశాలలో పూర్వ విద్యార్థులు కార్యక్రమాలు చేసుకోవడానికి కళాశాల యాజమాన్యం అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం పూర్వ అధ్యాపకులు జి.శాంతారామ్ పి.విజయ్‌కుమార్,శ్రీనివాసరాజు,ఏ రాజ్యలక్ష్మి,ఏఎస్.ఎస్ శర్మ,బి.సాంబశివరావులను దుశ్యాలువాలు,మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు అధ్యాపకులు అశీస్సులు అందించారు.నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో అనుభందాలన్ని నెమరు వేసుకునా నరు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పిసిబి తరగతులకు విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

బాపట్లరూరల్,,ఆక్టోబర్ 15,ప్రభాతవార్త : పిసిబి తరగతులకు విద్యారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో పివిజే రామారావు తెలిపారు. పట్టణంలోని ఎంసి జూనియర్ కళాశాల,ఎస్ఎడబ్ల్యూబి జూనియర్ కళాశాలను పిసిపి తరగతుల పర్యవేక్షణలో బాగంగా డిఈవో రామారావు,రాష్ట్ర సమన్వయ కర్త ఎం.శ్రీనివాస్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా డిఈవో



రామారావు మాట్లాడుతూ పిసిపి తరగతుల ప్రాముఖ్య తను అభ్యాసకులకు వివరించి ఎపిఒఎస్ఎస్ అందిస్తున్న స్వీయ అభ్యసన సామాగ్రిని, ఆపాస్ జ్ఞాన ధార ద్వారా విడియో లెసన్స్‌లను అభ్యా సకులు పూర్తిగా వినియోగించుకుని ఎస్ఎస్‌సి ,ఇంటరీ ్మడియట్ కోర్సులను సక్సెస్ పుల్‌గా కంప్లీట్‌చేయాలన్నారు. అభ్యాసకులు బయోడేటా వివరాలను అక్షర దోషాలు లేకుండా అన్‌లైన్ సమయంలో ముందుగానే చూసుకుని జాగ్రత్త పడాలన్నారు. స్టడీ కేంద్రాల నిర్వమాకులను ,సిబ్బ ందిని,షెడ్యూల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు. అన్ని రకాల రికార్డులను మెయింటెనెన ్స చేయాలన్నారు. ప్రతి వారం అధ్యయన సెంటర్ల పిసిపి తరగతుల పరిశీలన ఉంటుందని ఆయన తెలియజేసారు.

## బిసి సంక్షేమ సంఘం గుంటూరు నగర అధ్యక్షునిగా కెవి భాస్కర్

మంగళగిరి,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో నూతన నియామకాలు,గుంటూరు నగర అధ్యక్షులుగా కె.వి.భాస్కర్ రావుని గుంటూరు నగర మైనార్టీ అధ్యక్షులుగా షేక్ నాగుల్‌మీరాను జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో



యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్,రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమానికి గుంటూరు జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, యువజన అధ్యక్షులు ఆలా శివాజీయాదవ్ ,నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,దుగ్గిరాల మండలం మహిళా అధ్యక్షురాలు మాదు నాగదుర్గ,మంగళగిరి టౌన్ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ,టౌన్ సెక్రటరీ ఎనుముల నరసింహారావు,బిట్రా ప్రసాద్,శృంగారపురం మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరీ,టౌన్ జాయింట్ సెక్రటరీ గొడ్డెలగల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా దేశానికి అందించిన సేవల గురించి వివరించారు.









**అంజుమన్ కమటి అధ్వర్యంలో....** అంజుమన్ కమిటి నేతృత్వంలో జరిగిన అబ్దుల్ కలాం జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమ్మద్ పాల్గొన్నారు.

**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో.....** విలేకర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు పాల్గొని కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా తోట రాంబాబు మాట్లాడుతూ ప్రపంచమే గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథ్, రామంప్రసాద్, బషీర్‌బాబు, ఖాజా, జైనుల్లా, సత్యపాల్, జాఫర్, వెంకటేశ్వరరావు, భూషయ్య, సిలార్, వరప్రసాద్, శేషు, గిరి తదితరులున్నారు.

**భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో....** స్థానిక జడ్పీ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో జరిగిన అబ్దుల్ కలామ్ వేడుకల్లో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటి నరేష్, షేక్ యాసిన్‌బాబా పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో....**స్థానిక టిడిపి కార్యాయలంలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో నాయకులు అబ్దుల్ కలామ్ చేసిన సేవలను కొనియాడారు. తొలుత అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యరసాని శ్రీరామమూర్తి, చలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్,షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

బాపట్ల(కర్లపాలెం),ఆక్టోబర్ 15,ప్రభాతవార్త : బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంలో గ్రామ సర్పంచ్ మాడా సుభ్రమణ్యం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవానీమాత శరన్నవరాత్రి ఉత్సవాలు అదివారం అత్యంత వైభవంగా ప్రారంమైయ్యాయి.



గ్రామ అచారం ప్రకారం గ్రామ పెద్దలచే గణపతిపూజ, నవరాత్రికలశ స్థాపన, అమ్మ వారి కుంకుమార్చన, నివేదన, హారతి, మంత్ర పుష్పం, తీర్ధప్రసాద వినియోగాన్ని నిర్వహిం చారు.పండితులు అగ్ని హోత్రం శ్రీరామకుమార్ శాస్త్రోక్తంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలం కరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం డొలక్‌సాయిభజన బృందం వారిచే సంకీర్తన కార్యక్రమాలను చెపట్టారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## 'అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం'

రేపల్లె, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఎపిజె అబ్దుల్‌కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పట్టణ సి.ఐ యం.నజీర్‌బేగ్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న అబ్దుల్‌కలాం



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం అని పిలువబడే డాక్టర్ అవుల్ ఫకీర్ జహీనుల్లాద్దీన్ అబ్దుల్ కలాం 1931 తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించాడన్నారు. తిరుచానా పల్లిలోనే సెయింట్ జోషఫ్ కళాశాలలో భౌతికశాస్త్రం అభ్యసించి మద్రాస్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజినుంచి ఎరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్‌లో ఎరోస్పేస్ ఇంజనీరింగ్‌గా పనిచేశారన్నారు. 1998లో భారతదేశ ప్రోక్రాన్-2 అణుపరీక్షలలో కీలకమైన సంస్థాగత సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారన్నారు. 11వ భారత రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించారన్నారు. కలాంగారి పుస్తకంలో ఇండియా-2020 నాటికి భారతదేశాన్ని వృద్ధి చెందిన దేశంగా మార్చాటానికి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించారన్నారు. భారతదేశం యొక ్క అత్యున్నత గౌరవ పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకున్నారన్నారు. భారతదేశం కీర్తిని ప్రపంచ పటంలో ఎగురవేసి 2015 జులై 27న స్వర్గస్తులయ్యారని ఆయన సేవలను కొనియాడారు.

## బాధిత కుటుంబానికి రూ.35వేలు ఆర్థికసాయం



రేపల్లె, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఆపదలోవున్నవారిని ఆదుకోవటం ప్రతిఒక్కరి కర్తవ్యమని రాజ్యసభ సభ ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని పోటుమెరక గ్రామానికి చెందిన కన్న సరస్వతి అనారోగ్యంతో బాధపడుతుందని తెలియటంతో అక్కడకెళ్ళి బాధితురాలిని పరామరి ్శంచి వైద్యసేవల నిమిత్తం రూ.35వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కాగితాల హనుమ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 'కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు'

రేపల్లె, అక్టోబర్ 15, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని కార్పొరేట్



వ్యవస్థలకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, సిపిఐయంయల్ రేపల్లె ఏరియా నాయకులు మర్రివాడ వెంకట్రావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయ రంగానికి అందించే విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం ఆదాని కంపెనీతో కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుతూ ధర్నా నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల బాలాజి, బండారి శ్రీనివాసరావు,

## కనులపండువగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

కొల్లిపర,అక్టోబరు 15 ప్రభాతవార్త: దసరా ఉత్సవాలు మండలంలో ఆదివారం కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. విద్యుత్ ధీపాలతో పలు ఆలయాలను తీర్చిదిద్దారు.అత్తోట, శివలూరు,



చక్రాయపాలెం, దావులూరు, హనుమాన్‌పాలెం, తూములూరు, మున్నంగి, వల్లభాపురం గ్రామాలలోని శివాలయాల్లో తొలిరోజు అమ్మవారిని శ్రీబాలత్రిపుర సుందరీదేవిగా, శ్రీవనబాల, భవానీదేవిగా, శ్రీవారాహిదేవిగా అలంకరణలు చేసారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలతో పూజలు జరిపారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్వేశ్వరస్వామి ఆలయంలో,శ్రీదేవి,భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయాలు. శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి పండితులు దంపతుల చేత పూజలు జరిపారు.ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సంఘ అద్యక్షుడు అన్నవరపు రమేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమిటీ సభ్యులు పూజలు చేసిన దంపతులకు దుస్తులు పంపిణీ చేసారు.ఆయా కార్యక్రమాల్లో దేవాలయాల ఇఓలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో గుండెపోటుతో మహిళ మృతి



తెనాలి, అక్టోబరు 15, ప్రభాత వార్త : వైద్య సేవల నిమిత్తం తెనాలిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్ళి వైద్య సేవలు పొంది తిరిగి వెళ్ళే క్రమంలో ఆర్టీసి బస్టాండ్‌లో మహిళ గుండెపోటుతో మృతి చెందన ఉదంతం ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వేమూరు మండలం ఐలవరం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి లక్ష్మీ (50) అనారోగ్య కారణంగా బంధువులతో కలసి తెనాలిలోని ఓ ప్రైవేటు వైద్యశాల్లో చూపించుకునేందుకు ఐలవరం గ్రామం నుండి తెనాలి వచ్చింది. వైద్య సేవలు పొంది తిరిగి వెళ్ళే సమయంలో ఒక్కసారిగా ఆర్టీసి బస్టాండ్‌లో కుప్పకూలిపోవడంతో బంధువులు 104వాహనంకు సమాచారం అందించారు. 104సిబ్బందికి వచ్చి చూసే సరికి అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు.

## ప్రారంభమైన పుణ్య తిథి ఉత్సవాలు



పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: జీబీసీ రోడ్డు తెలగపాలెంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం 105వ పుణ్యతిథి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పుణ్యతిథి ఉత్సవాల శుభసూచికంగా మందిరం అధ్యక్షుడు తోట ఆదినారాయణ కాషాయ పతాకాన్ని మందిరంలో ప్రత్యేక పూజల అనంతరం మందిరంపై ఎగురవేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు వేద మంత్రోచ్చారణుల నడుమ ఉత్సవాలకు అంకురారోపణ చేశారు. ఈ సందర్భంగా తోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి నిత్యం పుణ్యతిథి ఉత్సవాల సందర్భంగా కుంకుమార్చనలు, ప్రత్యేకాభిషేకాలు, సాయి చాలీసా తదితర పూజాధికార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకొన్నవారికి గోత్రనామాలతో పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం కార్యదర్శి యరసాని సరిత, సభ్యులు యక్కటి హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రోత్సవాలలో భక్తులు పాల్గొనాలి

పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: పట్టణంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ అమ్మవారికి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. తొలిరోజు ఆదివారం అమ్మవారికి విశేషాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి



దేవాలయం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు చీమకుర్తి నాగభూషణం(అచ్చియ్య) అమ్మవార్లకు సుమారు రూ.6వేలు విలువ చేసే పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ తాను సుమారు పుష్కర కాలం నుంచి ప్రతి ఏటా దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలను ఆనవాయితీగా సమర్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణా కాటాక్షాలు ఉండాలన్నారు. దేవాలయం అధికారులు కూడా భక్తులకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తులకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని కోరారు.

## కాపాడమ్మా దుర్గమ్మ !!



పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: కాపాడమ్మా....దుర్గమ్మ...భక్తుల కోరిన కోర్కెలను తీర్చే దుర్గమ్మా....నవరాత్రి పూజలందుకొని.. ..ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అందజేయమ్మా...అంటూ మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. విజయదశమి ఉత్సవాల సందర్భంగా తెలగపాలెంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మహిళలు విశేషార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వామి అమ్మవారి ఉత్సవాల విశిష్టతను తెలిపారు. మహిళలు అమ్మవారికి పెద్ద ఎత్తున హారతులిచ్చి పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్, కార్యదర్శి తోట ఆదినారాయణ, యరసాని సరిత నేతృత్వంలో యక్కటి ప్రసాద్, బాలాజిరావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

## చంద్రబాబు త్వరగా బయటకు రావాలని కోరుతూ పూజలు



పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుంచి త్వరగా బయట పడాలని కోరుతూ మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీబృహదీశ్వరస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొ ్నన్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగలేదన్నారు. లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి కల్పించిన సంస్థల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసిందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు నమోదు చేస్తుందన్నారు. పోలీసులతో భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం మానుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. ఆయనకు ఆరోగ్యం మెరుగ్గా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపనపల్లి ప్రభాకరలక్ష్మీ ప్రసాదరావు, బొప్పన సుబ్బారావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, బుడ్డా శివమ్మ, యలవర్తి వెంకటేశ్వర్లు, పసుపులేటి సుబ్బారావు, కొచ్చెర్ల బెనర్జీ, తోటకూర నరేష్, ఆరె వరప్రసాద్, హనుమంతరావు, సిలార్‌బాషా, యానం వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరీదేవిగా కన్యకాపరమేశ్వరీ అమ్మవారు

పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.



సరిగ్గా 10.45గంటలకు కలశస్థాపనతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు నాంది పలికారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం సహస్రనామార్చనలు, కుంకుమార్చనలు, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమం జరుగుతాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## సాయినామ స్మరణతో మార్మోగిన బాబా మందిరం



పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: ఓం సాయి...శ్రీ సాయి...జయజయ సాయి....అనే సాయి నామస్మరణతో పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం మార్మోగిపోయింది. శ్రీ షిరిడి సాయిబాబా పుణ్యతిథిఉత్సవాలలో భాగంగా ఆదివారం కలశస్నపన, కంకణధారణ కార్య క్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో స్థలదాత ఆలపాటి శ్రీనివాసరావు దంపతులు స్వామివారి అంకురారోపణ కార్యక్రమంలో పాల్గొని శాస్త్రోక్తంగా పూజలను ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ షిరిడి సాయి సేవా మండలి అధ్యక్షుడు ఎఆర్‌కెవిస్టీ సాయి నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## నష్టపరిహారం త్వరగా చెల్లించాలి:మస్తాన్‌వలి



పొన్నూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త: రోడ్ల విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోయిన వారికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో రోడ్ల విస్తరణలో నష్టపరిహారం అందని వారిని పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అనాలోచితంగా రోడ్ల విస్తరణ చేపట్టిన ఎమ్మెల్యే, మునిసిపల్ కమిషనర్ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. నష్టపరిహారం చెల్లిస్తామని, సహకరించమని ఇంటింటికి తిరిగి భవనాలు కోల్పోతున్నవారి కాళ్ళా వేళ్ళా పడ్డప్పుడు వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారం సకాలంలో ఇవ్వాలని తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు నెలలుపైన కావస్తున్నా ఇంత వరకు నష్టపరిహారం అందించకుండా, రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టకపోవడం క్షమించరాని నేరమన్నారు. కాలువలకు, రోడ్ల నిర్మాణానికి నిధులు తేకుండా ఏవిధంగా భవనాలను కూల్చుతారని మస్తాన్ వలి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీ బొమ్మ సెంటర్లోని జాతిమహాత్మాగాంధీ విగ్రహం. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ కమిషనర్, పోలీసులు విస్తరణ పనులు చేపట్టే సమయంలో అత్యుత్సాహం ప్రదర్శించారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవనాలను పడగొట్టేటప్పుడు ఉన్న ఉత్సాహం ఆ తర్వాత వారికి కల్పించాల్సిన, రావాల్సిన వాటిపై దృష్టిపెట్టకపోవడం ప్రజా వ్యతిరేక విధానమేనన్నారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే రోడ్ల విస్తరణపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధిచేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో పొనూ ్నరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంకెళ్ళతో నిరసన తెలియజేసిన టిడిపి నాయకులు



కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు మేరకు న్యాయానికి సంకెళ్ళు వినూత్న నిరసనగా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం రాత్రి 7గంటల నుండి 7.05వరక కొల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల ముధసూధన్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి చేతులకు తాడు, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని తమ నిరసన మద్దతు తెలిపారు.

## 'అబ్దుల్ కలాం గొప్ప విద్యావేత్త'



పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : జెడ్పీహైస్కూల్లో ఏపీజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమణ మాట్లాడుతూ విద్యార్థులు కలం బాల్యం గురించి ఆయన విద్యాభ్యాసం గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. గొప్ప విద్యావేత్త దేశభక్తులు మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం అని అంకితభావం కలిగిన వ్యక్తి నిజాయితీగా పని చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి

రాజుపాలెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని కొండమోడు గ్రామంలో కె.యన్.ఆర్.విద్యాసంస్థల నందు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్‌రావు,




అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతికి ముందు అబ్దుల్ కలాం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో ఏరో స్పేస్ ఇంజనీర్‌గా పని చేశారన్నారు. కళాశాల అధ్యాపకులు ఎస్.నరసింహారావు, ఎస్.సోమశేఖర్, షేక్.రజియా, డి.మల్లేశ్వరి, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ బాల చాముండేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం





అమరావతి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : శ్రీ బాల చాముండిక సమేత శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాల చాముండేశ్వరి అమ్మవారు భక్తులకు శ్రీ రజిత కవచంలా కృత శ్రీ బాల చాముండేశ్వరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దసరా నవరాత్రుల్లో భాగంగం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో గోపి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ బాల త్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం

పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో అన్నపూర్ణాంబికా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో దసరా మహోత్సవం సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు శ్రీ లలిత సహస్రనామాలతో సామూహిక కుంకుమార్చనలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఫోటో



## న్యాయానికి సంకెళ్లు వేసి నేటికి 36 రోజులు



పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త : న్యాయానికి సంకెళ్ళు వేసి 36 రోజులు గడుస్తుందని జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ అన్నారు. తన నివాసం వద్ద చేతికి సంకెళ్ళు వేసుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు చేయని తప్పుకు, లేని స్కామ్ కు, జరగని అవినీతికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి జైలుకు పంపడం న్యాయానికి సంకెళ్ళు వేయడమే అని ఆమె అన్నారు.

## తెదేపా నాయకుల పాదయాత్ర

ఈపూరు,అక్టోబర్15,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ మండల తెదేపా నాయకులు మండలంలోని ఉప్పరపాలెం గ్రామం నుంచి కొచ్చర్ల




గ్రామంలోని అంకాళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దుర్మార్గ పాలన వల్ల ప్రజలు అనేక బాధలు పడుతున్నారని విముక్తి కలగాలని ఆకాంక్షించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

## ఘనంగా ఏపిజే అబ్దుల్ కలాం జయంతి

వినుకొండ,అక్టోబర్15,ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా దేశానికి కలాం చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు, యువతకు కలాం ఆదర్శనీయులని నిస్వార్థ, నిరాడంబర జీవితం గడిపిన గొప్ప వ్యక్తి కలాం అని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య, గోరంట్ల హనుమంతరావు, గడిపూడి విశ్వనాథం, న్యాయవాది సిద్దయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈపూరులో.....మండలకేంద్రమైన ఈపూరు శాఖా గ్రంధాలయంలో ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రంధాలయ అధికారి గంటా శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో దేవీ శరన్నవరాత్రుల శోభ

వినుకొండ,అక్టోబర్15,ప్రభాతవార్త: దసరా దేవీ శరన్నవరాత్రులు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవారుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేశారు. మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయం





ప్రాంగణంలో శాంతి, ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఆనందంగా నిర్వహించుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఎమ్మెల్యే బొల్లా ఆకాంక్షించారు. ఛండీయాగ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నూజెండ్ల.....**మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో దసరా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు బాలాత్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

## 'చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

నూజెండ్ల,అక్టోబర్15,ప్రభాతవార్త: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండలంలోని ములకలూరు గ్రామంలో స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేతులను భోజనానికి ముందు 20 సెకండ్ల పాటు చేతి మణికట్టు వరకు సబ్బుతో కానీ హ్యాండ్ వాష్ లిక్విడ్‌లతో కానీ పరిశుభ్రంగా కడగాలన్నారు. అపరిశుభ్రమైన చేతులతో ఆహార పదార్థాలు తింటే అనారోగ్యం పాలవుతామని తెలియజేశారు. సాధ్యమైనంత వరకు శానిటైజర్లు వాడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన

వినుకొండ,అక్టోబర్15,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు



గల డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని జగన్ దుర్మార్గ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కూరపాటి హనుమంతరావు, నర్రా కిషోర్, వీరగంధం ప్రశాంత్, ఫణిదీపు వెంకటసాయి, కాకాని బ్రహ్మనాయుడు, నాగార్జున, చిన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

తెనాలి, అక్టోబరు 15, ప్రభాత వార్త : ఆశ్వీజమాస పర్వదినాన దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి. ఆదివారం పట్టణంలోని వివిధ దేవాలయాల్లో అమ్మవారికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి









ఆలయంలో అమ్మవారికి బాలత్రిపుర సుందరి అలంకారం, మహాలక్ష్మీ అలంకారం చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు పూజా విధులను లాంఛనంగా ప్రారంభించారు. మారీసుపేట బాలత్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారికి బాలత్రిపురసుందరి అలంకరారం చేశారు. దేవీచౌక్‌లో అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. ప్రధాన అయ్యప్పదేవాలయంలో దుర్గా దేవి అలంకారం చేసి సామూహిక కుంకుమార్చనలు చేశారు. గంగానమ్మపేట పాత శివాలయంలో బాలత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అష్టలక్ష్మీ సహిత దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు పట్టాభిరామస్వామి దేవస్థానంలో 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీచౌక్‌లో కాళీమాత ఆలయం దగ్గర అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళ పలు సాంస్కృతిక భక్తులను అలరించాయి. ఆయా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కొల్లూరులో తెదేపా నిరసన ర్యాలీ

కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు మేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుకుకి నిరసనగా న్యాయానికి సంకెళ్ళు పేరిట ఆదివారం వేమూరు



నియోజకవర్గం కొల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేతులకు తాడు, నల్ల రిబ్బన్లు కట్టుకొని న్యాయానికి ఇంకెనాళ్ళు సంకెళ్ళు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు మైనేని మురళీకృష్ణ, కుర్ర సత్యనారాయణ, నరికనపల్లి ప్రభాకరరావు, మున్నంగి విజయ్, బుర్రి జగన్, ఎడ్ల శ్రీనివాస్, పెదపూడి నాగరాజు, కొమ్ము తులామన్, నాగుల శరత్, కుర్ర సుబ్బారావు, రమేష్‌నాయక్, ఆలపాటి జేమ్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం నేటి తరానికి ఆదర్శం: సాయిమార్కొండారెడ్డి

మాచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నేటి తరానికి ఆదర్శమని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆయన మాట్లాడుతూ కలాం దేశానికి అత్యుత్తమ సేవలందించిన క్షిపణి శాస్త్రవేత్త అని కొనియాడారు. అనంతరం కలాం జీవిత చరిత్రపై డిబేట్ నిర్వహించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, చుండూరు వెంకటేశ్వర్లు, విడేల శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, అంకా ప్రకాష్, నరసింహారావు, మహేశ్వరరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.



## ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం



మాచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన నంధ్యాల శాంతిరాం మెడికల్ కళాశాల సహకారంతో ఆదివారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ కంటిలోని శుక్లం, పొరలు ముదరగానే శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నారు. వైద్యశిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. 70 మందిని శస్త్ర చికిత్సల నిమిత్తం నంధ్యాలకు తీసుకెళ్లనున్నట్లు వైద్యుడు మూర్తి తెలిపారు.

## టీడీపీ నేతల నిరసన

మాచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆదివారం రాత్రి న్యాయానికి సంకెళ్ల పేరిట టీడీపీ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. చేతులకు సంకెళ్ల రూపంలో తాళ్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో శాంతియుత ర్యాలీ జరిపారు. వారు



మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబును వెంటనే జైలు నుంచి విడుదల చేయాలన్నారు. అవినీతిపై ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వా మికమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. మహిళలు కూడా ర్యాలీలో పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి యాదవ్, మంజుల అంజి, అన్వర్‌బాషా, మాచర్ల వాసు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరీదేవిగా వాసవీ అమ్మవారు

మాచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః పట్టణంలో వేంచేసియున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆదివారం దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బాలత్రిపురసుందరీదేవిగా



దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించు కొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణం లోని అమ్మవారి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

గురజాల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం గురజాల పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం మంగళ వాయిద్యాలతో ప్రారంభమై పారాయణం, అభిషేకం, గోపూజ, చండీపారాయణం, సాయంత్రం లలితాపారాయణం, దంపతులచే కుంకుమపూజలు జరిగాయి. అమ్మవారు బాలత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పాతపాటేశ్వరి దేవస్థానంలో గోపూజ, కుంకుమ పూజలు జరిపారు. అమ్మవారిని బాలత్రిపురసుందరీదేవిగా అలంకరించారు.

## యువతకు స్ఫూర్తి అబ్దుల్ కలాం



సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : నేటి యువతకు స్ఫూర్తి మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం అని స్వామి వివేకానంద చైతన్యభారతీ సభ్యులు జె.పి.ఎస్.శాస్త్రీ అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆదివారం యోగా కార్యక్రమంలో అబ్దుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి క్షిపణులు, ఉపగ్రహాల రూపకల్పనలో అబ్దుల్ కలాం అందించిన సేవలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచాయన్నారు. సాంకేతిక రంగం వైపు వెళ్లే విద్యార్థులందరూ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని కలాం విగ్రహానికి సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్యభారతీ కోశాధికారి శ్రీనివాసరెడ్డి, సభ్యులు రవికుమార్, నారాయణ సేన నగర సంకీర్తన అధ్యక్షులు వెంకటరమణ, యోగా సాధకులు, వాకర్స్ అసోసియేషన్, నగర సంకీర్తన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్ష కార్యదర్శుల నియామకం

సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆదివారం పల్నాడు జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శుల నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షులు యామా మురళీ



ఆధ్వర్యంలో జరిగిన నియామకంలో జిల్లా ఉపాధ్యక్షులుగా కంకణాలపల్లికి చెందిన కంటు వెంకటరామయ్య, కార్యదర్శిగా గోగులపాడుకు చెందిన గుంజి విజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను పాల్గొని మాట్లాడుతూ బిసిలందరూ ఐక్యంగా ఉండి విద్య, వ్యాపార, రాజకీయ రంగాలలో ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ముందుగా మాజీ రాష్ట్ర ఏపిజె అబ్దుల్ కలాం 93వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు తుళ్ళూరి శివరామకృష్ణగౌడ్, యర్రగొర్ల శ్రీనివాస యాదవ్, ప్రసాద్, దస్తగిరి, చిన్న, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచకం'

సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, చుక్కపల్లి కేశవరావు తదితరులు ఆరోపించారు. చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు ఆదివారం 35వ రోజుకు



చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధారాలు లేకుండా నైపుణ్యాభివృద్ధి కేసులో చంద్రబాబును ఇరికించి జైలుపాలు చేసి 35 రోజులుగా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు ప్రజాస్వామ్యానికి ఉరి అనే కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – న్యాయ చేయండి – రాష్ట్రాన్ని కాపాడండి, అక్రమ అరెస్ట్‌ను ఖండించండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చుక్కపల్లి కొండలరావు, జింకా లోకేశ్వరరావు, మహిళా నేతలు మన్నెం శారదాదేవి, వేంపాటి వేదాద్రి, దేవతి ప్రసాదరావు, శివసాల భజంగరావు, మారెళ్ళ స్వామి, చుక్కపల్లి శ్రీనివాసరావు, ధనేకుల సాంబశివరావు, సుమన్, వేంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రులు

సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : దసరా పండుగను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గుంటూరు రోడ్డులోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో అమ్మవారిని స్వర్ణ కవచా లంకృత దుర్గాదేవిగా అలంకరించారు. ఆశ్రమ ధర్మకర్త, మఠాధిపతులు లలితాంబ మాతాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గా పారాయణం, శ్రీ చక్రార్చన, కుంకుమ పూజలు, మహానివేదన నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా స్థానిక





కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవి అమ్మవారు బాలా త్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే వడ్డవల్లిలోని పోలేరమ్మ గుడిలో అమ్మవారు బాల త్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## కాకాని శివాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

పెదకాకాని.అక్టోబర్15ప్రభాతవార్త: శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో దసరా నవరా త్రి ఉత్సవాలు ప్రారంభమైనవి.మొదటిరోజు బాలాత్రిపురసుందరి దేవి అలంకాముతో శ్రీభ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శినము ఇచ్చారు.నవరాత్రుల పర్వదినములో వివిధ ప్రత్యేక రూపములో అమ్మవారు అనుగ్రహిస్తారాని.అలయసహాయకమీషనర్ యన్.శ్రీనివాసురెడ్డి తెలిపారు.అదివారము అమ్మవారికి. ఉదయం గం.5.00లకు సుప్రభాతసేవ,హారతులు,10గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యం,మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు,అలయప్రదక్షిణ, భక్తులకు తీర్థప్రసాదవినియోగము జరుగునని తెలిపారు.పెద్ద సంఖ్యలో భక్తులు అలయ యాగశాల నందు చండీ,రుద్రహోమములు జరిపించుకున్నారాని అన్నారు.అన్నదాన భవనములో భక్తులు ఉచిత అన్నప్ర సాదమును స్వీకరిం చినారని. పెదకాకాని గ్రామప్రజలు అందరు విచ్చేసి శ్రీస్వామివారి, అమ్మవారిని దర్శించుకోని తీర్థప్రసాదములు స్వీకరించాలని.పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు మరియు పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.



## పిడుగురాళ్లలో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

పిడుగురాళ్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త: శ్రీదేవీ శరన్నవరాత్రుల వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా తొలిరోజున బతుకమ్మ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో బతుకమ్మను ప్రతిష్టించి ప్రత్యేక అలంకరణతో భక్తితో కొలిచారు.మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ అమ్మవారిని కీర్తించారు. 9వ రోజున అమ్మవారి నిమజ్జనం జరుగుతుందని ఆయా నిర్వాహకులు తెలిపారు.



## మహా అన్నదానం

గురజాల, అక్టోబర్ 15 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీరాంపురంలో గల సాయి ప్రేమ సుదా మందిరం, షిరిడీ సాయి, సత్యసాయి ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మహాఅన్నదానం నిర్వహించారు. పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. యజ్ఞయాగాదులతోపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# అఫ్ఘానిస్థాన్‌లో మూడోసారి భూకంపం!

**కాబూల్, అక్టోబరు 15:** పేదరికంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అఫ్ఘానిస్థాన్‌ను వరుస భూకంపాలు భయపెడుతున్నాయి. తాజాగా ఆదివారం మూడోసారి భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత భూకంపలేఃనిపై 6.3గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో ఇది చోటుచేసుకొంది. హెరాత్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో దాదాపు 8 కిలోమీటర్ల ఉపరితలం కింద ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూకంపంలో ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. ఈ నెల 7న హెరాత్ ప్రావిన్స్‌లో వచ్చిన భూకంపానికి ఇప్పటికే 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భూకంపాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది. ఈ భూకంపంలో ప్రాణా లు కోల్పోయిన వారిలో 90 శాతం మంది పిల్లలు, మహిళలే. ఈ భూకంప కేంద్రం ఉన్న



జెండాజెన్ జిల్లాలో 1,200 మందికిపైగా మరణించారు. ఇక 11న తేదీన మరోసారి 6.3 తీవ్రతతో ఇక్కడ భూకంపం వచ్చింది. ఈ దెబ్బకు వందల సంఖ్యలో ఇళ్లు నేల మట్టం అయ్యాయి. పాఠశాలలు, హెల్త్ క్లినిక్‌లు, గ్రామంలోని కీలక కార్యాలయాలు కూడా ఈ భూకం పంలో దెబ్బ తిన్నా యి. ఇక్కడ సహాయక చర్యల్లో కూడా తీవ్రజాప్యం జరుగుతోంది. తొలిసారి భూకంపం సంభించినప్పుడు.. బాధితులను ఆదుకోవడానికి ఎవరూ రాలేదు. స్థానికులే తమ ప్రయత్నాలు చేసి.. క్షతగాత్రులను శిథిలాల కింద నుంచి వెలికితీశారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 27

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 27 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,588కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,211మంది కోలుకోగా 340మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,782కి చేరగా,80,23,146మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,358కి చేరింది.అందులో 68,35,292మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

# త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్





## హమాస్‌ను తుడిచిపెట్టడమే తొలి లక్ష్యం

## కొనసాగుతున్న ఉగ్రవాదుల మెరుపు దాడులు..

## తిప్పికొడుతున్న ఇజ్రాయెల్ సైనికులు

## సరిహద్దుల్లో భారీగా మొహరించిన ఉభయపక్షాల దళాలు

**జెరూసలెం, అక్టోబరు 15:** ఇజ్రాయెల్ ఆకస్మిక మెరుపు దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు వేల సంఖ్యలో ఇజ్రాయెలియన్లను హతమార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైతం పాలస్తీనా మెరుపుదాడులకు దిగింది. అయితే ఇజ్రాయెల్ భారీ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. హమాస్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి పూర్తి స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లను తుడిచిపెట్టాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్ ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో విపరీతమైన భూతల దాడులతో గాజా నగరాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకురావడానికి చూస్తున్నట్లు తెలుస్తోంది.

మొత్తంగా హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించడం, హమాస్ నాయకత్వాన్ని తుదముట్టించడం, గాజాను స్వాధీనం చేసుకోవడం.. ఇలా త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్ ముందుకు సాగుతోంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే గాజాపై భూ, వాయు, సముద్ర మార్గాల ద్వారా ఏకకాలంలో దాడులు చేసేందుకు సిద్ధం అవుతోంది. 2006 తర్వాత ఇజ్రాయెల్ చేస్తున్న భారీ ఆపరేషన్ ఇదే. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు మూడు మార్గాల్లో దాడికి ఉన్నామని ప్రకటించింది. ఆ దేశ సైన్యం గాజా సరిహద్దు వెంట పెద్ద సంఖ్యలో సైనికులను మోహరించి, చివరి కమాండ్ ఆదేశాల కోసం ఎదురుచూస్తోంది. హమాస్‌ను నాశనం చేయడం, వారి చేతిలో మరణించిన ప్రతి ప్రాణానికి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐడిఎఫ్ ప్రధాన ప్రతినిధి డేనియల్ హగారి స్పష్టం చేశారు. హమాస్‌లకు కంచుకోటగా ఉన్న గాజా తొలుత బాంబులతో దెబ్బతీసి హమాస్ ఉగ్రవాదులను మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా దెబ్బతీసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

### సరిహద్దుల్లో 30 వేల మంది సైన్యం..

ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లోని గాజా సరిహద్దులో 30 వేల మంది సైనికులను మోహరించింది. వారు ముఖ్యమైన గ్రౌండ్ ఆపరేషన్‌కు ప్రణాళిక చేస్తున్నారు. ఇప్పటికే 10 వేల మంది సైనికులు గాజాలో అడుగుపెట్టారు.

### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఐరోపా సమాఖ్య హెచ్చరిక

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక దృశ్యాలతో యూట్యూబ్ ఉన్న విషయాన్ని ఐరోపా సమాఖ్య గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ దృష్టికి తీసుకెళ్లింది. వీటిని తక్షణం తొలగించాలని కోరింది. నిబంధనలు పాటించని పక్షంలో సంస్థపై జరిమానా విధించాలి వస్తుందని కూడా హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక అసత్య కంటెంట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అనేక అవాస్తవ కథనాల తాలూకు విడియోలు వైరల్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరోపా సమాఖ్య అప్రమత్తమైంది. వివిధ ఆన్‌లైన్ వేదికలపై దృష్టి సారించింది. వీటి వ్యాప్తికి కారణమవుతున్న ఎక్స్‌పై ఇయు ఇప్పటికే దర్యాప్తు మొదలెట్టింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృ సంస్థ మెటాను కూడా హెచ్చరించింది.

ఈ నేపథ్యంలో తాజాగా గూగుల్ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్‌ను కూడా ఇయు హెచ్చరించింది. హింసాత్మక, అవాస్తవ కంటెంట్ యూట్యూబ్‌లో వైరల్ అవుతోందంటూ పేర్కొంది. ఇలాంటి కంటెంట్ వ్యాప్తికి కట్టడి చేసేందుకు ఇయు తెచ్చిన డిజిటల్ చట్టాన్ని గురించి కూడా తన లేఖలో ప్రస్తావించిన ఇయు వీటి కట్టడికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ విషయంలో కంపెనీ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కంటెంట్‌ను తొలగించాలని హెచ్చరించింది. కచ్చితంగా ఇయు నిబంధనలకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది.

మైనర్ల గోప్యత, భద్రత దృష్ట్యా ఈ కంటెంట్ వ్యాప్తికి తక్షణం అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి అవసరమైతే ప్రభుత్వ అధికారులు, యూరోపోల్‌ను కూడా సంప్రదించాలని సూచించింది. ఈ విషయాన్ని సుందర్ పిచాయ్‌తోపాటూ యూట్యూబ్ సిఇఒకు కూడా స్పష్టం చేసింది. 'ఇయులో మీ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిచస్తున్న లక్షలాది మంది పిల్లలు, టినేజర్లను రక్షించేందుకు కంటెంట్ విషయంలో మీ కంపెనీ నిర్దుష్ట నిబంధనలు పాటించాలి' అని లేఖ ద్వారా తెలియజేసింది. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే జరిమానా కూడా వేస్తామని హెచ్చరించింది.



ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి వచ్చిన భారతీయులు

# అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్‌కు 25-35 స్థానాలు ఖాయం

## ● మిజోరం ముఖ్యమంత్రి జోరంతంగా

**ఐజ్వాల్, అక్టోబరు 15:** మిజోరాం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోరంతంగా ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 40 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తమ పార్టీ ఊడ్చేసిన రీతిలోనే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ చతికిలపడుతుందని పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జోరంతంగా జోస్యం చెప్పారు.



'అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో మేము చాలా బిజీగా ఉన్నాం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి, తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని గట్టి నమ్మకంతో ఉన్నాం. మా పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేస్తున్నాను. కాంగ్రెస్‌కు ఒకటి రెండు సీట్లు వచ్చినా అది లక్కీనే. అది కూడా రాకపోవచ్చు. బిజెపికి సైతం రెండు సీట్లు వస్తే రావచ్చు. అది కూడా రాకపోయే అవకాశం ఉంది. ఎన్నికల్లో మాకు జోరం పీపుల్‌స మూమెంట్ (జెపిఎం) ప్రధాన ప్రత్యర్థి. ఆ పార్టీ 10 సీట్లు గెలుచుకుంటే లక్కీనే. ఆ ప్రకారం చూసినప్పుడు మేము ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి' అని జోరంతంగా తెలిపారు. కొవిడ్ సమయంలో కూడా మిజోరం అభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడిందని అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్నామని, దురదృష్టవశాత్తూ కోవిడన మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికపరమైన ఆటుపోట్లు తలెత్తాయని, ఈ సమయంలో కూడా తాము శక్తివంచన లేకుండా రాష్ట్రంలో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు.

### వరుసగా రెండోసారి..

కాగా, 2023 ఎన్నికల్లో కూడా గెలిచి వరుసగా రెండోసారి అధికారం చేపట్టాలని ఎంఎన్ఎఫ్ పట్టుదలగా ఉంది. మిజో శాంతి ఒప్పందంపై అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ సంతకం చేసిన తర్వాత 1987లో మిజోరం రాష్ట్రం ఆవిర్భవించింది. అప్పటి నుంచి మూడుసార్లు ఎంఎన్ఎఫ్ అధికారం చేపట్టింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్ 26 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 5 సీట్లు, బిజెపి ఒక సీటు గెలుచుకుంది. జెపిఎం 8 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# తమిళనాట 11 జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం



**పెరంబూర్ (చెన్నై), అక్టోబరు 15:** దక్షిణ తమిళనాడు ప్రాంతంలో నెలకొన్న ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఆ ప్రకారం.. అరియలూరు, పెరంబలూరు, తిరుచ్చి, దిండుగల్, తేని, కారైక్కాల్, కోయంబత్తూరు జిల్లాల్లోని కొండ ప్రాంతాలు, తిరువారూర్, తంజావూర్, పుదుకోట, నాగపట్టణం తదితర జిల్లాల్లో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందన్నారు. రాజధాని నగరం చెన్నైలో ఆకాశం మేఘావృతంగా ఉంటూ, కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆక్షేపణీయం

## ఆత్మరక్షణ పరిధి దాటి కొనసాగుతున్నాయి : చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ ఆరోపణ

**బీజింగ్, అక్టోబరు 15:** గాజాపై ప్రతిదాడికి దిగిన ఇజ్రాయెల్ చర్యను చైనా తీవ్రంగా తప్పుబట్టింది. ఇజ్రాయెల్ తమ రక్షణకు మించి గాజా పౌరులపై దాడులు కొనసాగిస్తోందని ఆరోపించింది. ఇజ్రాయెల్ తమ ఆత్మరక్షణ పరిధికి మించి దాడులు చేస్తోందని ఆరోపించింది. గాజా పౌరులపై ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని కోరింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. గాజా-ఇజ్రాయెల్ మధ్య శాంతి నెలకొనడమే తాము కోరుకుంటున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు. గాజాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను ఆయన వ్యతిరేకించారు. 'గాజా పౌరులపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను నిలిపివేయాలి. శాంతియుతంగా చర్చిస్తేనే.. ఈ వివాదానికి సరైన పరిష్కారం లభిస్తుంది. ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో ఇతర దేశాలు సంయమనం పాటించాలి. అలాగే పాలస్తీనా సమస్యలపై ఐక్యరాజ్య సమితి తన వంతు పాత్ర వహించాలి' అని అన్నారు.



ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై సౌదీ అరేబియా మంత్రి ప్రిన్స్ బిన్ ఫర్హాద్‌తో చైనా నేతలు మాట్లాడిన తర్వాత వాంగ్ యీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేయకుండా.. వీలైనంత త్వరగా శాంతి చర్చలు జరపాలని వాంగ్ యీ సౌదీ అరేబియా నేతకు సూచించినట్లు చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో వచ్చే వారం చైనా రాయబారి ఇరాన్, సౌదీ అరేబియాల్లో పర్యటించనున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

అంతేకాకుండా.. ఇజ్రాయెల్-హమాస్ వివాదం మరింత విస్తరించకుండా నిరోధించేందుకు చైనా సహకారాన్ని అమెరికా కోరినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. పాలస్తీనాకు స్వతంత్రత కల్పించినప్పుడే ఈ పరిస్థితి మారుతుందని చైనా హమాస్ దాడులకు మద్దతుగా మాట్లాడింది. తమ దేశంపై హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడులను బీజింగ్ స్పష్టంగా ఖండించక పోవడంపై చైనాలోని ఇజ్రాయెల్ రాయబారి కార్యాలయం తీవ్ర నిరావ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో 80 లక్షల ఎకరాల్లో సాగు

## సకాలంలో అందుబాటులో విత్తనాలు

## ఎరువులు 18.64 లక్షల టన్నుల అవసరం

## ఒక్క యూరియా 9.8 లక్షల టన్నులు

## వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రస్తుతం వానాకాలం పంటల సాగు సీజను ముగియనుండగా, మరోపక్క యాసంగి సాగు ప్రారంభం కానుంది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ యాసంగి ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న యాసంగి సీజనులో వివిధ సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను పరిగణలోకి తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఉంది. ఇందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. గత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు పండించారు. దీని కంటే రానున్న యాసంగి సీజనులో అదనంగా మరో 6 లక్షల ఎకరాల్లో మొత్తంగా 80 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను యాసంగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలను అందుబాటులోకి ఉంచేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. యాసంగిలో విత్తనాలను ఉంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టింది. ఇందుకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా తెలంగాణలో విత్తనాల నిల్వల వివరాల సమాచారాన్ని సేకరిస్తోంది. విత్తనాలకు ఎక్కడా కొరత లేకుండా నాటే సమయానికి అందుబాటులో ఉంచేందుకు సిద్ధమవుతోంది. మరోపక్క ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి.

ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా తప్పనిసరిగా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేయడంతో 9,2 లక్షల టన్నులను కేటాయించింది. కాగా రాష్ట్రంలో వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఇప్పటికే ఒక ప్రతిపాదన చేసింఇత. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని పేర్కొంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చువుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని తేల్చిచెప్పింది.



ఆదివారం న్యూఢిల్లీ లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# మరో వారం మండే ఎండలే

## 34 నుండి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి నైరుతి రుతు పవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించడంతో సహజంగానే వాతావరణం చల్లగా ఉంటుంది. కానీ చలికాలంలో క్రమంగా తగ్గాల్సిన ఉష్ణోగ్రతలు ఎండా కాలం మాదిరి పెరుగుతుండటంతో ఎండలు మంట పెడుతున్నాయి. సగటున 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రంలో వాతావరణం వేసవి సీజన్‌ను తలపిస్తోంది. అయితే మరో వారం రోజులు మండే ఎండలు తప్పవని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో గరిష్టంగా 34 నుండి 37 డిగ్రీల వరకూ, కనిష్టంగా 18 నుండి 21 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని తెలిపింది. అదే గ్రేటర్ హైదరాబాద్‌లో గరిష్టంగా 33 నుండి 35 డిగ్రీలు, కనిష్టంగా 20 నుండి 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడిం చింది. కాగా గత 24 గంటల్లో అత్యధికంగా ఆదిలాబాద్‌లో గరిష్టంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 21.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వివిధ ప్రాంతాల్లో నోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే భద్రాచలంలో గరిష్టంగా 34.6 డిగ్రీలు, కనిష్టంగా 25.5 డిగ్రీలు, హకీంపేట్‌లో 32.9 డిగ్రీలు, 21.1 డిగ్రీలు, దుండిగల్‌లో 33.5 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, హన్మకొండలో 34.5 డిగ్రీలు, 22.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 32.9 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీలు, 26.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీలు, 24 డిగ్రీలు, మెదక్‌లో 34.6 డిగ్రీలు, 19.8 డిగ్రీలు, నల్లగొండలో 34.4 డిగ్రీలు, 23.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 35.3 డిగ్రీలు, 23.1 డిగ్రీలు, రామగుండంలో గరిష్ఠంగా 34.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్ఠంగా 23.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.



గాజా-ఇజ్రాయెల్‌లో కొనసాగుతోన్న యుద్ధంలో యుద్ధ ట్యాంకు వద్ద సైనికులు



# ఎంపి రఘురామ కృష్ణంరాజుతో నవీన్, బాలయోగి భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** భారతదేశ రాజధాని న్యూఢిల్లీలో వైసిపి తిరుగుబాటు పార్లమెంటు సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజును కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ బాలయోగి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించి చంద్రబాబు నాయుడుపై ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న కక్ష్య సాధింపు చర్యలను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడికి అండగా నిలబడిన రఘురామ కృష్ణంరాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ ఉన్నారు.

## ప్రవళిక ఆత్మహత్యకేసు

# చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ నరేష్ సస్పెన్షన్

**హైదరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ప్రవళిక ఆత్మహత్య ఘటనలో చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ నరేష్‌ను నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య సస్పెండ్ చేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి చెందిన ప్రవళిక నగరంలోని అశోక్‌నగర్‌లో బృందావన్ గర్ల్స్ హాస్టల్‌లో ఉంటూ గ్రూప్ 2 పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంది. పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో మానసిక వత్తిడికి గురైన ప్రవళిక తానుంటున్న హాస్టల్ గదిలోనే లోనే ఎవరూ లేని సమయంలో శుక్రవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తోటి విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి మృతదేహాన్ని తరలించే సమయంలో విద్యార్థులు పెద్దయెత్తున నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ నరేష్ తగిన విధంగా స్పందించకపోవడం వల్లే సస్పెండ్ చేసినట్లు సమాచారం.



# అంతర్జాతీయ ఈతల పోటీల్లో తాతామనవల సత్తా



నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ ఈతల పోటీల్లో స్వర్ణపతకాలు సాధించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు పాండురంగారావు, జైతేజ్.

**జగ్గయ్యపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు, తాతా మనుమలు తమ సత్తా ప్రదర్శించి మొత్తం ఏడు స్వర్ణపతకాలు కొల్లగొట్టారు. ఎనిమిదవ సంయుక్త భారతీయ కేల్

## ● తాతకు 4, మనవడికి 3 స్వర్ణపతకాలు

ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు జరిగిన మల్టీ ఇంటర్నేషల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు దేశాల నుండి దాదాపు 300ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 37 మంది క్రీడాకారులు పోటీల్లో తలబడ్డారు. వీరిలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు సారధ్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులు దిడ్డి పాండురంగారావు (69), ఆయన మనుమడు దిడ్డి జై తేజ్ పోటీల్లో పాల్గొన్నారు. 100 మీటర్ల ఐఎం, 50 మీటర్ల బటర్‌ఫ్లై, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీల్లో 65+ వయోవిభాగంలో పాండురంగారావు మూడు స్వర్ణపతకాలు సాధించటంతోపాటు యోగా ప్రదర్శనల్లో కూడా పాల్గొని మరొక స్వర్ణ పతకం సొంతం చేసుకున్నారు.

50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 25 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగాల్లో జై తేజ్ స్వర్ణపతకాలు సాధించాడు. ఈసందర్భంగా విజేతలను పలువురు స్విమ్మర్లు, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, అసోసియేషన్స్ ప్రతినిధులు, సభ్యులు అభినందించారు.

# 175 నియోజకవర్గాల్లో వైసిపి విజయవంతం తథ్యం

## ● వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** 2024 సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ 175 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చినట్లు తెలిపారు. నవరత్నాల పథకాలను పేదలందరికీ అమలు చేసినట్లు చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరం అనే విషయమై విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేస్తామని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. పేదల ఇంటి వద్దకే సీఎం జగన్మోహన్‌రెడ్డి వైద్య సదుపాయం తీసుకెళుతు న్నామన్నారు.

మార్చి నెలలో ఎన్నికలు ఉండవచ్చనే సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తామని తెలిపారు. పేదలు సుభిక్షంగా ఉండాలంటే సీఎం జగన్ రాష్ట్రానికి అవసరమైన విషయాన్ని వివరిస్తామన్నారు. తిరుపతి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీటును వైసీపీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ నెల 4, 5 తేదీలలో జరిగిన గ్రామశక్తి పోలేరమ్మ జాతర అధికారులు, ప్రజల సహకారంతో విజయవంతంగా జరిగిందని తెలిపారు. గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎస్పీ సూర్య దగ్గరుండి జాతర విజయవంతంగా చేశారని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి జాతరను రాష్ట్ర పండుగ చేశారని ఐదు రోజుల పాటు జాతర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ చాప్టర్ కో చైర్మన్‌గా శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో చైర్మన్‌గా పి శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో తెలంగాణ చాప్టర్ తొలి స్టేట్ కౌన్సిల్ సమావేశంలో 2023-24 సంవత్సరానికి అసోచామ్ తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో చైర్మన్‌ను ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆయన కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్, క్లౌడ్4 సీ ఫౌండర్, సీఈఓగా పనిచేస్తున్నారు. క్లౌడ్ కంప్యూటింగ్, ఐటీ మౌలిక సదుపాయాలు, ఇంటర్నెట్ సేవలు, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి వెంచర్లను ఆయన చేపట్టారు. ద ఇండస్ ఎంట్రప్రెన్యూర్ (టై) గ్లోబల్ సమ్మిట్‌కు చాప్టర్ ప్రెసిడెంట్, చైర్‌పర్సన్‌గా కూడా సేవలు అందించారు.



విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న శారదాపీఠాధిపతి

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15, ప్రభాతువార్త :** దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మను విశాఖకు చెందిన శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన ఇఒ కె ఎస్ రామారావు ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి ఆయనకు శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మీడియా పాయింట్లో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొంది, అత్యంత పవిత్రమైన దుర్గమ్మ దర్శనభాగ్యం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మను సకల మానవాళి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యలతో వర్ధిల్లేలా చూడాలని ప్రార్థించామన్నారు.

## న్యాయం, ధర్మం, దైవసంకల్పం తోడుగా..

# బాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో కడిగిన ముత్యంలా బయటకు రావాలి

## నవగ్రహ శాంతిహోమం: జ్యోతుల నెహ్రూ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** న్యాయం, ధర్మం, దైవ సంకల్పం తోడుగా చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో కడిగిన ముత్యంతా బయటకు రావాలని కాకినాడ జిల్లా



జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమంలో భాగంగా నాల్గవ రోజు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి సత్యనారాయణ మూర్తి, సుభాషిని దంపతులు పీటలపై కూర్చుని హోమం నిర్వహించారు. నెహ్రూ పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబుకు భగవంతుడు ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఈ నవగ్రహ శాంతి హోమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, బోండా శ్రీనుబాబు, వేములకొండ జోగారావు, పాలచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బిఆర్ఎస్‌దే విజయం, ఎవరూ తొందరపడొద్దు

## సహనంతో ప్రచారం చేయాలి, కోపతాపాలను పక్కన పెట్టాలి , 51 మంది అభ్యర్థులకు బి-ఫామ్‌లు అందజేసిన కెసిఆర్, ప్రగతి భవన్‌లో బి-ఫామ్ అందుకున్న కెటిఆర్, హరీశ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్15: మళ్లీ మన పార్టీ విజయం సాధిస్తుందని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో భేటీ సందర్భంగా కెసిఆర్ ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఎవరూ తొందర పడొద్దన్నారు. అభ్యర్థులందరూ సహనంతో ప్రచారం చేయాలన్నారు. కోపతాపాలను అభ్యర్థులు పక్కన పెట్టాలన్నారు. ప్రతి కార్యకర్త దగ్గరకు వెళ్లాలన్నారు. బిఆర్ఎస్‌పై విపక్షాలు కుట్రలు చేస్తాయన్నారు. ప్రజల్లో గెలిచినా సాంకేతిక అంశాలతో కుట్ర చేస్తారన్నారు. ఇందుకు శ్రీనివాస్‌గౌడ్ అంశమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రతి విషయంపై అభ్యర్థులు క్లారిటీతో ఉండాలన్నారు. ఎన్నికల ఘట్టంలో చాలా కీలకంగా వ్యవహరించాలన్నారు. వేములవాడలో న్యాయపరమైన సమస్యలతో ఇబ్బందులతో అభ్యర్థిని మారుస్తున్నట్లు తెలిపారు. సామరస్య పూర్వకంగా సీట్ల సర్దుబాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్తతో నేతలు మాట్లాడాలన్నారు. 51 బీఫామ్‌లు మాత్రమే రెడీ అయ్యాయన్నారు. మిగతా బీఫామ్‌లు సిద్దమవుతున్నాయన్నారు. రెండు రోజుల్లో బీఫామ్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. సీట్లు రాని వాళ్లకు చాలా అవకాశాలు ఉన్నాయన్నారు.

దిశానిర్దేశం చేసిన తర్వాత బిఆర్ఎస్ అభ్యర్థులకు సిఎం కెసిఆర్ బీ-ఫామ్‌లు అందించారు. తెలంగాణ భవన్‌లో 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. ఒక్కో అభ్యర్థికి రెండు బీ-ఫారాలు అందిస్తున్నట్లు కెసిఆర్ తెలిపారు. మిగతా వారికి సోమవారం బీ-ఫామ్స్ అందిస్తామన్నారు. కెసిఆర్ తరఫున గంప గోవర్ధన్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి తరఫున ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీ-ఫామ్స్ అందుకున్నారు. ఉమ్మడి మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బిఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హరీశ్‌రావు, ప్రభుత్వ విప్‌లు జీవన్‌రెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ బీ-ఫారాలు తీసుకున్నారు. మిగతా 46 మంది తెలంగాణ భవన్‌లో బీ-ఫారాలు తీసుకున్నారు.



ఆదివారం ప్రగతిభవన్‌లో కెటిఆర్‌కు బిఫామ్ అందజేస్తున్న సిఎం కెసిఆర్

### తాత-నాయనమ్మ దివ్య ఆశీస్సులతో కదన రంగంలోకి కెటిఆర్

తన తాత-నాయనమ్మ(రాఘవరావు-వెంకటమ్మ) దివ్య ఆశీస్సులతో ఎన్నికల కదన రంగంలోకి కెటిఆర్ దిగుతున్నారు. ఈ మేరకు తాత-నాయనమ్మ ఫోటో సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ కెసిఆర్ చేతుల మీదుగా సిరిసిల్ల అభ్యర్థిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బీ-ఫామ్ అందుకున్నారు.

### బీ-ఫామ్స్ అందుకున్న అభ్యర్థులు...

తెలంగాణ భవన్‌లో బీ-పామ్స్ అందుకున్న వారిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎస్.నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య, ఎన్.దివాకర్‌రావు, కోవా లక్ష్మీ, జోగు రామన్న, అనిల్ జాదవ్, విఠల్‌రెడ్డి, షకీల్, హనుమంతు షిండే, జె.సురేందర్, బిగ్గాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్దన్, పట్నం నరేందర్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, సిహెచ్.రామ్మోహన్‌రెడ్డి, బి.కృష్ణమోహన్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బి.హర్ష వర్దన్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, ఎం.భూపాల్‌రెడ్డి, చంటి క్రాంతికరణ్, జి.మహిపాల్‌రెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, రేగా కాంతారావు, హరిప్రియ నాయక్, కె.ఉపేందర్‌రెడ్డి, ఎల్.కమల్‌రాజ్, బానోత్ మదన్‌లాల్, వనమా వెంకటేశ్వరరావు, ఎస్.వెంకట వీరయ్య, మచ్చా నాగేశ్వరరావు, పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ నేతలు బుక్యా జాన్‌సన్ నాయక్, తెల్లం వెంకటరావు ఉన్నారు. తెలంగాణ భవన్‌లో తొలుత 51 మంది అభ్యర్థులు బీ ఫారాలు అందుకోగా. ఆ తర్వాత మరి కొంతమందికి కెసిఆర్ బీ ఫారాలు అందించారు. దీంతో బీ ఫారాలు అందుకున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య 69కి చేరింది. కాగా రెండో విడత బీ ఫారాలు అందుకున్న వారిలో మంత్రులు కూడా ఉన్నారు. సిఎం కెసిఆర్ చేతులమీదుగా బి ఫారాలు అందుకున్న వారిలో మంత్రి జగదీశ్‌రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్ నాయక్, బొల్లం మలయ్య యాదవ్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, దాసరి మనోహర్‌రెడ్డి, రసమయి బాలకిషన్, దాస్యం వినయ్‌బాస్కర్, నన్నపనేనినరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, బడేనాగజ్యోతి, అరికె పూడి గాంధీ, పైలట్ రోహిత్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, వొడితెల సతీష్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, గ్యాదరి కిశోర్‌కుమార్ ఉన్నారు.

# న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లు?

## చంద్రబాబు అరెస్టు దారుణం

## 'న్యాయానికి సంకెళ్లు' నిరసనలో లోకేష్, బ్రాహ్మిణి

**అమరావతి, అక్టోబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయానికి సంకెళ్లు .. ఇంకెన్నాళ్లని నారా లోకేష్, బ్రాహ్మిణి నినదించారు. ఆదివారం హైదరా బాద్‌లోని తమ నివాసంలో చేతులకు తాళ్లు కట్టుకుని చంద్రబాబు అరెస్టును నిరసించారు. ఏ ఆధారాలు లేకపోయినా, రాజకీయ కక్షతో ప్రజల నుంచి చంద్రబాబును



ఆదివారం చేతులకు తాళ్లుకట్టుకుని నిరసన వ్యక్తంచేస్తున్న నారా లోకేష్, బ్రాహ్మిణి

దూరం చేసేందుకు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంచి చంద్రబాబుకు ప్రాణహాని తలపెట్టాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జైలులో ఆరోగ్యం క్షీణించినా తప్పుడు నివేదికలు ఇస్తూ, అంతా బావుందని ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు.

# భారత ఖ్యాతిని పెంచేందుకు యువత ముందుకు రావాలి

## తత్వదర్శి గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు

## అర్చరీలో స్వర్ణ పతకాల విజేత జ్యోతిసురేఖకు అభినందన

**జగ్గయ్యపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అంకితభావం, లక్ష్యసాధనపై సునిసిత దృష్టి, మూర్తీభవించిన దేశభక్తి కలిగివున్నప్పుడు యువత అద్భుతాలను సృష్టిస్తారని, అందుకు అర్చరీలో (విలువిద్య) స్వర్ణపతకాలు సాధించిన వెన్నం జ్యోతి సురేఖ నిదర్శనమని డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత తత్వదర్శి, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు అభినందించారు. సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు చైనాలో జరిగిన 19వ ఆర్చరీ ఆసియాడ్ టోర్నమెంట్స్‌లో జ్యోతిసురేఖ వ్యక్తిగతంగా, మిక్సిడ్, టీమ్ విబాగాలలో సత్తా ప్రదర్శించి రికార్డు సృష్టిస్తూ మూడు స్వర్ణపతకాలను సాధించిన విషయం తెలిసిందే. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడులోని శ్రీగురుధామ్‌ను జ్యోతిసురేఖ ఆమె తండ్రి సురేంద్ర సందర్శించారు. ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ వేడుకల్లో జ్యోతిసురేఖ పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటరమణ-వసంత లక్ష్మి గురు దంపతులు ఆమెను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. బాల్యం నుండి విశేషప్రజ్ఞ ప్రదర్శిస్తున్న జ్యోతిసురేఖ అతిపిన్న వయసులోనే కృష్ణానదిని ఈది రికార్డు సృష్టించిందన్నారు. ప్రభుత్వం జ్యోతిసురేఖ ప్రతిభను గుర్తించి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం ఇచ్చినట్లు ఆమె తండ్రి సురేంద్ర సభలో వివరించారు.

### వైభవంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు

జగ్గయ్యపేట పట్టణం, పరిసర ప్రాంతాల్లో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైన ఆదివారంవారం అమ్మవారు స్వర్ణకవచా లంకృత శ్రీదుర్గామాత అలంకారాలతో ఆలయాలు దివ్యంగా పుష్పా లంకరణతో కొలువుదీరారు.

పలు దేవాలయాల్లో అర్చనాది పూజా కార్యక్రమాను కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి దివ్యాలంకరణలు భక్తులను, సందర్శకులను పరవశుల్ని చేస్తున్నాయి. మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో సద్గురు శ్రీశివానందుని సన్నిధాన మందిరంలో గురుధామ్ వ్యవస్థాపకులు వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతుల పర్యవేక్షణలో నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కలశస్థాపన, అమ్మవారి విగ్రహ ప్రతిష్టచేసి నవరాత్రి వేడుకలను ఆరంభించారు. వెంకటరమణ అనుగ్రహభాషణచేస్తూ ప్రపంచంపై మోహం తగ్గించి అంతరంగ ప్రయాణం చేసేందుకు అమ్మవారి అనుగ్రహం సంపాదించాలన్నారు.

కాగా నవరత్న ఖచిత సంపూర్ణ శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు-పుణ్యవతి దంపతులు, ప్రతినిధి కొండూరి నాగేశ్వరరావు, తదితర భక్తులు అమ్మవారి పూజాది క్రతువులు నిర్వహించారు.



ఆర్చరీలో స్వర్ణపతకాలు సాధించిన జ్యోతిసురేఖను అభినందించి సన్మానిస్తున్న డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత తత్వదర్శి, గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు.

అర్చకులు సూర్యనమస్కారాలు, గోపూజ, లక్ష్మీగణపతి హోమం, చండీ మూలమంత్రసహిత శ్రీమహాలక్ష్మీహోమం నిర్వహించారు. నకాశివారి వీధిలో వేంచేసివున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ చైర్మన్ కోలపల్లి వెంకటేశ్వర్లు (బులిబాబు), కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి శాంతి హోమం, అర్చనలతో వేడుకలు ప్రారంభ మయ్యాయి. చండీహోమం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ఆలయాల్లో, దేవస్థానాల్లో నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి.

# నిరుద్యోగి ఆత్మహత్య

## అనారోగ్య సమస్యలే కారణమంటున్న పోలీసులు



డి.సాయిరాం(ఫైల్)

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబర్ 15, ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్‌లోని వెలమ హాస్టల్‌లో ఉండే నిరుద్యోగ యువకుడు ఎలుకల మందు తాగి మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, హాస్టల్ నిర్వాహకుల కథనం ప్రకారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారంకు చెందిన డి.సాయిరాం(32) బీటెక్ పూర్తిచేసి, వెలమ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. చాలా కాలంగా ఉద్యోగం లేకపోవటం వల్ల జీవితంలో స్థిరపడలేకపోవటం, మనిషి లావు అయిపోవటం, ఇంకా డబ్బుల కోసం తల్లి తం డ్రులపై ఆధారపడవలసి రావటం వంటి కారణాలతో మానసిక వత్తిడికి గురై శని వారంరాత్రి 11గంటల ప్రాంతంలో హాస్టల్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం కడుపునొప్పితో వాంతులు చేసుకుని తల్లి తండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. తల్లితండ్రుల సమాచారం మేరకు స్థానికులు సాయిరాంను చికిత్స నిమిత్తం హైదర్‌గూడలోని అపోలో హాస్పటల్‌కు తరలించారు. సాయిరాం చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. సాయి రాం ఆత్మహత్యకు అనారోగ్య సమస్యలే కారణమని దోమలగూడ సీఐ శ్రీనివా సరెడ్డి తెలిపారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడని, అనారో గ్యం, వత్తిడి తోనే ఆత్మహత్యకుపాల్పడి ఉంటాడని భావిస్తున్నామన్నారు. సాయి రాం తండ్రి లింగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



మృతుల కుటుంబసభ్యులను ఓదారుస్తున్న ప్రతాప్‌రెడ్డి

## విద్యుత్‌షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

**గజ్వేల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన తండ్రి, కొడుకు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన కనకయ్య(50) రోజు మాదిరిగానే ఉదయాన్నే పొలం పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళారు. ఈ క్రమంలో విద్యుత్ తీగలు పొలంలో తెగిపడి ఉండగా అది గమనించని కనకయ్య విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. కనకయ్య ఇంటికిరాకపోవడంతో అతని ఇద్దరు కుమారులు పొలం వద్దకు వెళ్లి వెతికే క్రమంలో పెద్ద కుమారుడు భాస్కర్(28) సైతం విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. వారితో పాటు వెళ్ళిన కనకం (కుక్క) కూడా విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. ఇది గమనించిన భాస్కర్ తమ్ముడు ఎవరికి చెప్పకుండా స్థానికులకు సమాచారం ఇవ్వడంతో వారు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్ళి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మృతుడు భాస్కర్‌కు భార్యతో పాటు ఒక కొడుకు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతులు పొలాలకు వెళ్ళే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



వంటిమామిడిలో దగ్ధమవుతున్న స్టీల్ దుకాణం

## విద్యుదాఘాతంతో స్టీల్ దుకాణం దగ్ధం

### యజమానికి గాయాలు, రూ.10 లక్షల ఆస్తి నష్టం

**ములుగు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** విద్యుదాఘాతంతో స్టీల్ దుకాణం దగ్ధమైన సంఘటన ములుగు మండలం వంటిమామిడి గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వంటిమామిడి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి రాజీవ్ రహదారి పక్కన ఓ షట్టర్‌లో స్టీల్ దుకాణం నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 11గంటల ప్రాంతంలో షాపులో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై మంటలు చెలరేగాయి. ఇది గమనించిన చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని నీళ్ళు పోసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా మంటలు అదుపులోకి రాలేదు. ఫైరింజన్‌కు సమాచారం అందించగా ఆలస్యంగా అక్కడికి చేరుకోవడంతో అప్పటికే సగం దుకాణం దగ్ధమైంది. దుకాణ యజమాని శ్రీనివాస్‌కు సైతం గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో స్టీల్ సామాగ్రి తేవడానికి గాను శనివారం రూ.లక్ష నగదును దుకాణంలో పెట్టగా వాటితో పాటు సామాగ్రి దగ్ధమైందని యజమాని శ్రీనివాస్ తెలిపారు. ఈ సంఘటనలో సుమారు రూ.10 లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలకు గురైన శ్రీనివాస్‌ను స్థానికులు ఆటోలో ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇబిసి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ పార్టీకి ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన ఆదివారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అగ్రకులాలు 80 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్ర్యంలో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాలుగా పిలవబడే రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు, క్షత్రియులు, కమ్మ, వెలమ, ముస్లిం తదితర కులాల వారు కనీస వసతులైన కూడు, గూడు, తినడానికి తిండి లేకుండా అలమటిస్తున్నారని పేర్కొన్నారు. అనేక మంది ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేక జీవితం క్లిష్టతరంగా మారిందన్నారు. సమాజంలో మిగతా బలహీన వర్గాలకు అమలు చేస్తున్న పథకాలన్నీ అగ్రవర్ణ పేదలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇబిసి వర్గాల సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.5 వేల కోట్లు కేటాయించి, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా జరిగే అన్ని నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా వయో పరిమితి నిబంధనను వర్తింపజేయాలని, ఇడబ్ల్యుఎస్ స్వయం ఉపాధి, పావలావడ్డీ రుణ సౌకర్యం, గృహ వసతి కల్పించాలని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి శ్రీధర్ బాబుకు అందజేసిన వినతిపత్రంలో కోరారు.



సమావేశంలో పాల్గొన్న కురుమ సంఘం సభ్యులు

## కురుమ సంఘం నూతన అధ్యక్షుడుగా బాలమల్లు

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) అక్టోబర్ 15, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని మండల కమిటీ అధ్యక్షులు ఆదివారం ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని అన్ని గ్రామాల కురుమ సంఘం సభ్యులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా అక్బర్‌పేట భూంపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షునిగా కోనాపురం బాలమల్లును కార్యవర్గ సభ్యులనిగా ఎన్నుకోవడం జరిగింది. మా ఎన్నికకు సహకరించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోటే ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజమల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్తి వెంకటేశం, జిల్లా సెక్రెటరీ చౌదర్‌పల్లి మహిరాజ్, యూత్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు జంగం కొమురయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కురుమ సంఘం అభివృద్ధికై కృషి చేస్తామన్నారు. అలాగే అన్ని గ్రామాల కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రత్నాలయంను సందర్శించిన గవర్నర్ తమిళిసై

### నవ దుర్గా యాగం కుంకుమార్చన, పూర్ణాహుతి పూజలో పాల్గొన్న గవర్నర్

### మూడు రోజుల పాటు జరిగిన యాగం ముగింపు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 15, ప్రభాతవార్త:** రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ దర్శించుకున్నారు. నవదుర్గా యాగం పూజా కుంకు మార్చన, పూర్ణాహుతి కార్యక్రమంలో ఆమె పాల్గొని పూజలు చేశారు. మూడురోజుల పాటు నవదుర్గా యాగం యజ్ఞహోమం పూజలు ఘనంగా జరిగాయి. ఈ యాగం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంను గవర్నర్ సందర్శించారు. రత్నాలయంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న నవ దుర్గా యాగం కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేయటంతో ఎనిమిది మంది మహిళలు (మాతృ సభ సభ్యులు) గవర్నర్‌కు స్వాగతం పలికారు. 12మంది మహిళలు నీరాజనం పలకగా, కేరళ 5మంది వాద్యం స్వాగతం పలికారు. రత్నాలయం ట్రస్ట్ నుంచి రమావెంకటేశం,చైర్మన్ వెంకటేశంలు గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌ను శాలువాతో సత్కరించి కుంకుమబొట్టు పెట్టి స్వాగతించారు. రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని గవర్నర్ తమిళిసై దర్శించుకుని పూజలు చేసి హారతి తీసుకున్నారు. ఆ తరువాత యాగం సందర్భంగ ఏర్పాటు చేసిన యాగశాలను గవర్నర్ సందర్శించారు. యాగశాల పీఠం వద్దకు చేరుకుని కుంకుమార్చన ఎనిమిది మంది మహిళలు మాతృసభ సభ్యులతో గవర్నర్ పాల్గొన్నారు. ఆ తరువాత పూర్ణాహుతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ నవ దుర్గా యాగం పూజా కార్యక్రమాన్ని సందర్శించిన గవర్నర్ తమిళిసైని శాలువాతో సత్కరించి మెమెంటోను, ప్రసాదంను అందజేశారు. కుంకుమార్చన పూజలో 1,008మంది మహిళలు మాత్రమే ఆ పూజలో పాల్గొనటం జరిగింది. ఆ తరువాత పూర్ణాహుతిలో పాల్గొనటం జరిగింది. మూడు యాగాలను నిర్వహించారు. కాళరాత్రి యాగం, మహా గౌరి యాగం, మహాసిద్ధిత యాగం కార్యక్రమాలు కడప పుష్పగిరి పీఠానికి చెందిన శ్రీవిద్యాశంకరజీ భారతీస్వామీజీ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించటం జరిగింది. దీనిలో రత్నాలయం ట్రస్టు చైర్మన్ వెంకటేశం, కుటుంబసభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు విచ్చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. రత్నాలయ ప్రాంగణం అంత కూడ మూడు రోజుల నుంచి భక్తులతో కిటకిటలాడింది. 13నుంచి15వ తేదీ వరకు నవ దుర్గా యాగం పూజలు రత్నాలయ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.



శామీర్‌పేట సమీపంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో జరిగిన నవ దుర్గా యాగం కుంకుమార్చన,పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్,పాల్గొన్న భక్తులు, తదితరులు

# ప్రతి బిజెపి కార్యకర్త గెలుపునకు కృషి చేయాలి

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బంగారు లక్ష్మణ్

### కెసిఆర్ పాలనలో అభివృద్ధి లేదు : మురళీధర్‌రావు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా టి బిజెపి నాయకుల కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ అవినీతి పాలనను మరింత బలంగా తెలంగాణ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలోనూ ముందంజలో ఉన్నారని రాస్యసభసభ్యులు డాక్టర్ బంగారు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్స్‌లో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియో జకవర్గ స్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బంగారు లక్ష్మణ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇనార్జీ మురళిధర్‌రావు, గోవా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సదా నంద సెట్, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి సుధాకర్, గౌరవ అతిథులుగా మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట్ బిజెపి కార్పొరేటర్ మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ ఎస్ పాలనపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల ఉసురు తీస్తూ వారి జీవితాలతో ఆటలాడు తున్నారని మండిపడ్డారు. కనీసం గ్రూప్ 1, 2 పరీక్షలు సరిగ్గా నిర్వహిం చలేని అసమర్థ పాలన కెసిఆర్ ప్రభుత్వమేననీ అన్నారు. కనీసం ప్రభు త్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, తిరిగి అప్పులు తీర్చేందుకు ప్రభుత్వ భూములు, ఆస్తులను అమ్మి పాలనను కొనసాగిస్తున్న దౌర్భాగ్య స్థితితో కెసిఆర్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఇవికాక తేలికపాటి వర్షాలకే హైదరాబాద్, వరంగల్ వంటి ముఖ్యమైన నగరాలు జలదిగ్బంధం అవుతు న్నాయని తెలిపారు. తొమ్మిదేండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఏ రంగం లోనూ అభివృద్ధి సాధించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్లైఓవర్లు ఇతర నిర్మాణాలను చేయించి తామే అందిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని తెలిపారు. దళితబంధు, బీసీబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం సొంత పార్టీ కార్యకర్తలకే అందిస్తూ అర్హులైను పక్కనపెట్టి వారి కన్నీళ్ళకు కారణమైన కెసిఆర్ ప్రభుత్వాన్ని రాన్ను ఎని ్నకల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అదేవిధంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఓటర్ రీవెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.


ప్రతి బిజెపి కార్యకర్త తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి బిజెపి గెలుపుకు నాంది పలకాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ స్థాయి బిజెపి నాయకులు, మహిళా మోర్చాతో పాటు వివిధ మోర్చాల విభాగాలు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్దు ఎత్తున పాల్గొన్నారు.




ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

# సాహితీమూర్తుల ప్రభావం సమాజంపై ఎక్కువ: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 15 ప్రభాతవార్త :** ప్రజలను చైతన్యవంతులను చేయడంలో సాహిత్యవేత్తలు, సాహితీమూర్తుల పాత్ర చాలా ముఖ్యమైనదని తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడం, దిక్సూచిగా వారి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అలాంటి సాహితీ మూర్తులు ఎక్క డున్నా గుర్తించడం, సముచితంగా గౌరవించడం మంచి నంప్రదాయమని, అందులో డా. కె.ఐ. వరప్రసాదరెడ్డి దిట్టని, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహిత్యసేవలు చేయడంలో ఆయనకు ఆయనే సాటని మంత్రి కొనియాడారు. శాంతావసంతా ట్రస్టు సమర్పణలో శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మవిభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆదివారం ఉదయం తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధానకార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు ఎల్.వి. సుబ్రహ్మణ్యం. జి.బి. శంకరరావులు, పురస్కారాల ప్రదాత డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి తదిత రులతో కలిసి ప్రముఖ సాహితీమూర్తులు డా. వేటూరి ఆనందమూర్తిని డా. వరప్రసాద్‌రెడ్డి ఉత్తమసాహితీవేత్త (2023) పురస్కారం, డా. తాడే పల్లి పతంజలి,డా. సి.మృణాళినిలను 20 22, 2023 సంవత్సరాలకుగాను కోడూరు వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పుర స్కారాలు, పురస్కారాల తోపాటు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వరప్రసాదరెడ్డి పురస్కార స్వీకర్తల గురించి వివరించగా, చెన్నయ్య అధ్యక్షోపన్యాసంలో సాహితీమూర్తులను గౌరవించడంలో వరప్రసా దరెడ్డికి మరెవ్వరూ సాటిలేరని, తనతల్లి పేరున స్థాపించిన శాంతా బయోటెక్నిక్స్ ద్వారా 14రకాల టీకామందులు కోట్లాదిమందిని ప్రాణాంతకమైన వ్యాధులనుండి రక్షిస్తునేఉన్నాయని, అలాగే ప్రత్యేక ట్రస్టు ఏర్పాటుచేసి అనేక ఉత్తమ గ్రంథాలను ప్రచురించారని, సాంస్కృతిక సేవలూ ఒనరిస్తున్నారని గుర్తుచేశారు.సభకుముందు పద్యగాన గాంధర్వ చంద్రతేజచే తెలుగుపద్యసౌరభం సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను అలరించింది.



సాహితీ పురస్కార స్వీకర్తలతో మంత్రి నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య, వరప్రసాదరెడ్డి, సుబ్రహ్మణ్యం తదితర అతిథులు

# కెసిఆర్ సకల జనుల ద్రోహి

### గతంలో ఇచ్చిన హామీలు మరిచి మభ్యపెట్టేందుకు కొత్తవి

### కెసిఆర్ మ్యానిఫెస్టోపై మండిపడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు ఎన్నికల ప్రణాళిక భయటపెట్టారని, 2014 నుంచి ఇప్పట వరకు జరిగిన అనేక ఎన్నికలలో ఇచ్చిన ఏ హామిని అమలు చేయలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం పారీన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలో మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాడంటూ మండిపడ్డారు. దళితుడిని సిఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల స్థలం, నిరుద్యోగ భృతి, నిజాం షుగర్స్ ఓపెనింగ్, మహిళా సంఘాలకు పావలావడ్డీ, రైతు రుణమాఫీ, ఉచిత ఎరువులు, ఇలా వందల హామీలు ఇచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నయవంచకుడు కెసిఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటలకు చేసే చేతలకు వల్లించే చిలకపలుకులకు పొంతనలేదన్నారు. ఎన్నికల హామీలు, నీటి మూటలే తప్ప ఎందులోనూ చిత్తశుద్ధి లేదన్నారు. అప్పులు పెంచారు, అవినీతి పెంచారు, అహంకారం పెంచుకున్నారే తప్ప రాష్ట్ర సంపద పెంచలేదన్నారు. బెస్ట్ ఎకనామికల్ పాలసీ అని కెసిఆర్ అంటున్నాడు, అది బెస్ట్ కాదు, వరెస్టు ఎకనామికల్ పాలసీ అన్నారు. పవర్ పాలసీ బెస్ట్ పాలసీ అని అన్నాడు, అది డేంజన్ పాలసీ అన్నారు. రూ.45వేల కోట్ల అప్పులతో డిస్కంలు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు. బెస్ట్ డ్రింకింగ్ వాటర్ కాదు, బెస్ట్‌లిక్కర్ డ్రింకింగ్ వాటర్ పాలసీ అన్నారు. ఇక బెస్ట్ ఇరిగేషన్ కాదు, అది బెస్ట్ కమిషన్ ఇరిగేషన్‌పాలసీ అన్నారు. అత్యుత్తమ దళిత పాలసీ కాదు, బెస్ట్ కరప్షన్ ప్యామిటీ పాలసీ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు కాకుండా కొత్తవి ఇస్తున్నారన్నారు. 2014,2018 అసెంబ్లీ ఎన్నికలు 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఏ హామీలు ఇచ్చారో కెసిఆర్ బయట పెట్టి మాట్లాడాన్నారు. 24జిల్లా కేంద్రాలలో నిమ్స్ స్థాయిలో 24 హాస్పిటల్స్ కడతామని హామి ఇచ్చి ఏ ఒక్కటి కట్టలేదన్నారు. అనేక కార్పోరేషన్‌లు పెట్టి నాబార్డు, బ్యాంకుల్లో విచ్చల విడిగా పెట్టి అప్పులుచేశారన్నారు. ఇవన్ని ప్రజలకు చెప్పకుండా, తెలంగాణాను ఉద్ధరిస్తామని మళ్లీ మేనిఫెస్టో చెబుతున్నాడన్నారు.తెలంగాణ ప్రజలను ఒక్కటే కోరుతున్నా, కెసిఆర్ చెప్పేవి, కల్లబొల్లి మాటలు, మీరు చెప్పేవి అన్ని అబద్దాలు అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలది మోసం చేసే చరిత్ర వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 90 లక్షల మందికి మేలు చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. పెట్రోల్ మీద కేంద్రం తమకు వచ్చే ఆదాయం తగ్గించుకోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ, తొమ్మిది సంవత్సరాలుగా ఇవ్వడం లేదన్నారు.



# నేటి నుంచి ఎడ్‌సెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

### 19 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### 21, 22 న వెబ్ ఆప్షన్లు, 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఎడ్‌సెట్-2023 సెకండ్‌మరియు ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నేటి నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 20న అర్హులైన అభ్యర్థుల లిస్టునుప్రకటించి, తప్పుల సవరణకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లకు అక్టోబర్ 21,22 తేదీల్లో అవకాశం కల్పించారు. అక్టోబర్23న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్‌కు అవకాశం కల్పించారు.అక్టోబర్ 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 30నుంచి నవంబర్ 4వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాలని అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో ఆదివారం జరగగా ఎమ్మెల్సీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు ఏడాది పాటు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, సంఘం పత్రిక ప్రధాన సంపాదకులు ఇన్నారెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్ చిత్తలూరి ప్రసాద్, గీత, త్రివేణి, విజయ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ఏకైక ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ టీఎస్ అన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయించిన ఘనత సంఘానిదేనని గుర్తు చేశారు. ఉద్యోగులకు పూర్తి నగదు రహిత చికిత్స అందే విధంగా హెల్త్ స్కీమ్ రూపొందిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం సాధించిన గొప్ప విజయమన్నారు. తెలంగాణ 2వ పీఆర్‌సీ కూడా మంచి పిట్మెంట్ సాధించి ఉపాధ్యాయులకు కానుకగా అందిస్తామని రఘోత్తమ్‌రెడ్డి తెలిపారు. నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ కూడా కొనసాగేలా సంఘం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న 33 జిల్లాల నాయకులు ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్‌రావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికపై చర్చించి అనంతరం ఆమోదం తెలిపారు. సమావేశంలో తీసుకున్ననిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు అందించాలని అలాగే హెల్త్ కార్డులు అందజేయాలని పలు తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు.

# మేనిఫెస్టోలను నమ్మి మోసపోవద్దు

### ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాలి: ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు మేనిఫెస్టోలు నమ్మి మోసపోవద్దని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న కేసీఆర్‌ను ఓడించాలని ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రవీణ్‌కుమార్‌పాల్గొన్నారు. కేసీఆర్ ఇచ్చే అబద్ధపు హామీల మేనిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దన్నారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతి పేద కుటుంబానికి అన్యాయంజరిగిందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి బీఎస్‌పీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ మేనిఫెస్టోలో విద్యార్థి, నిరుద్యోగుల ఊసేది?

### ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల కోసం అధికార బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో విద్యార్థులు, నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వలేదని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. రెండు దఫాలుగా కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ సిద్ధమవుతున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. గత 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులకు చేసేందేమీ లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే మరోసారి కాపీ కొట్టి రెట్టింపు చేస్తామని మరోసారి మోసం చేస్తోందని విమర్శించారు. గత రెండు దఫాలుగా ఇచ్చిన హామీలనే అమలు చేయని కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగ యువత, మేధావులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మేనిఫెస్టోలో విద్యార్థులు, నిరుద్యోగులకు ఎక్కడా ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ. ఆర్ కృష్ణయ్య

# బిసి బిల్లు కోసం నవంబర్‌లో బహిరంగ సభ: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ మొదటి వారంలో సికింద్రాబాద్ పేరెడ్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని పార్లమెంట్‌లో బిల్లు పెడితేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ బిల్లు సాధించడమే ఏకైక లక్ష్యం అన్నారు. భారీ బహిరంగ సభకు సీఎంలు స్టాలిన్, నితిష్‌కుమార్, వైఎస్ జగన్, సిద్దిరామయ్యలను ఆహ్వానించినట్లు చెప్పారు. బీసీ బిల్లు పెట్టకపోతే మోది ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు. మహిళా బిల్లులో సబ్‌కోటా విధించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ రెండు బిల్లులకు పూర్తి మద్దతు తెలుపాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ కూడ పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ అగ్రకులాల పార్టీగా మారిందని,బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షపదవిలో కూర్చోబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బీసీల వ్యతిరేకి అని పొన్నాల లక్ష్మయ్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు బీసీ నేతలు ఆర్‌కృష్ణయ్య సారథ్యంలో పార్టీ పెట్టి 119 నియోజక వర్గాల్లో పోటీచేయాలని కోరారు. వారికి ఆర్‌కృష్ణయ్య నచ్చజెప్పారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం,నీల వెంకటేష్, లాల్‌కృష్ణ, కోల జనార్ధన్, సుధాకర్, నందగోపాల్, అనంతయ్య, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తధితరులు పాల్గొన్నారు.

# వన్డే ప్రపంచ కప్‌లో సంచలనం!



## డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను ఓడించిన పసికూన అఫ్ఘానిస్థాన్

## 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అఫ్ఘాన్

## అఫ్ఘాన్ 284 పరుగులు చేయగా.. ఇంగ్లాంగ్ 215 పరుగులకు ఆలౌట్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచకప్-2023లో సంచలనం నమోదయింది. 2019 డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఓడించింది. 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ మట్టికరిపించింది. న్యూఢిల్లీ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. న్యూఢిల్లీలోని అరుణ్‌జెట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆఫ్ఘనిస్తాన్ మొదట బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఆఫ్ఘన్ 49.5 ఓవర్లకు 284 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తరువాత 285 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే కేవలం 215 పరుగులకే కుప్పకూలింది. దీంతో 69 పరుగులతో పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ ఓడించడంతో పాయింట్ల పట్టికలో ఇంగాండ్‌తో సమానంగా చేరింది. అయితే రన్‌రేట్‌లో ఇంగ్లాండ్ కంటే ఆఫ్ఘనిస్తానే ముందుండటం విశేషం. అలాగే ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘనిస్తాన్ ఓడించడంతో ఇప్పటి వరకు పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఆస్ట్రేలియా చివరి స్థానం(10వ స్థానం)కు పడిపోయింది. ఆస్ట్రేలియా గత వరల్డ్ కప్ టోర్నమెంట్లలో 5 సార్లు ప్రపంచ విజేతగా నిలిచింది. కానీ ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల వరకు పాయింట్లను పరిగణలోకి తీసుకుంటే ఆసీస్ చివరిస్థానానికి పడిపోయింది. 2015లో వరల్డ్ కప్ ద్వారా ఆరంగేట్రం చేసిన ఆఫ్ఘనిస్తాన్ ఆ ఎడిషన్‌లో 6 మ్యాచ్‌లు ఆడగా.. అందులో కేవలం ఒక్క మ్యాచ్‌లోనే గెలిచింది. ఆ తరువాత 2019 వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క మ్యాచ్ కూడా గెలవని ఆఫ్ఘన్ .. ఇప్పుడు 2019 ప్రపంచ విజేతగా ఉన్న ఇంగ్లాండ్‌ను ఓడించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ రహ్మానుల్లా గుర్బాజ్ 80(57 బంతుల్లో.. 8ఫోర్లు, 4 సిక్సర్లు) ఇక్రమ్ అలీఖిల్ 58(66 బంతులు), ఇబ్రహీం జద్రాన్(28), రషీద్ ఖాన్(23) ముజీబ్ ఉర్ రెహ్మాన్(28) రాణించడంతో 49.5 ఓవర్లలో 284 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ 4 వికెట్లు, మార్క్ వుడ్ 2 వికెట్లు, రీస్ టాప్లే ఒక వికెట్, జో రూట్ ఒక వికెట్ తీశారు. ఇక 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 66 మినహా మిగతా ఆటగాళ్లు రాణించకపోవడంతో ఇంగ్లాండ్ ఓటమి పాలైంది. హ్యారీ బ్రూక్ తరువాత మలాన్ 32, ఆదిల్ రషీద్ 20, మార్క్‌వుడ్ 18, జో రూట్ 11, సామ్ కర్రన్ 10, లివింగ్ స్టోన్ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్ చేయ గలిగారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో ముజీబ్ ఉర్ రెహ్మాన్ 3 వికెట్లు తీయగా, రషీద్ 3, నబీ 2, నవీన్ ఉల్ హక్ ఒకటి, ఫజల్ హక్ ఫారూఖీ ఒక వికెట్ తీసి ఇంగ్లాండ్‌ను 215 పరుగులకే ఆలౌట్ చేశారు.

# వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత



**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత మోగుతుంది. పరుగుల వరద పారుతోంది. సెంచరీల జోరు కొనసాగుతోంది. వికెట్ల వేట హోరెత్తిస్తోంది. ఈ మెగా టోర్నీ ఇప్పుడు కొత్త రికార్డులకు వేదికగా నిలుస్తోంది.ప్రపంచకప్ ఆరంభమై పదిరోజులు గడిచింది. 12 మ్యాచ్‌లు మాత్రమే పూర్తయ్యాయి. కాని రికార్డులు మాత్రం ఊహించని స్థాయిలో బద్దలవుతున్నాయి. ఆరంభ మ్యాచ్ మొదలు భారత్-పాక్ పోరువరకు దాదాపు అన్ని మ్యాచ్‌ల్లో ఏదో ఒక కొత్త రికార్డు నమోదైందనే చెప్పాలి. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక స్కోరు, అత్యధిక ఛేదన రికార్డులు ఇప్పటికే ఆవిష్కృతమయ్యాయి.

ఈ మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లో 2019 ఛాంపియన్ ఇంగ్లాడ్‌తో అప్పటి రన్నరప్‌న్యూజిలాండ్ తలపడింది. మొదట ఇంగ్లాండ్ 282/9 స్కోరుకే పరిమితమైంది. అయితే ఆ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లందరూ రెండంకెల స్కోరు సాధించారు. వన్డే చరిత్రలోనే ఓ ఇన్నింగ్స్‌లో 11 మంది ఆటగాళ్ల రెండంకెల స్కోర్లు చేయడం ఇదే తిఒలిసారి. ఛేదనలో కాన్వే, రచిన్ శతకాలతో చెలరేడంతో న్యూజిలాండ్ అలవోకగా విజయాన్ని అందుకుంది. అయితే ఈక్రమంలో అభేద్యమైన రెండో వికెట్‌కు 273 పరుగులు జోడించిన కాన్వేనరచిన్ నరపపంచకప్ చరిత్రలో న్యూజిలాండ్ తరఫున ఏ వికెట్‌కైనా అత్యుత్తమ భాగస్వామ్యం నమోదు చేశారు. అలాగే రచిన్ ప్రపంచకప్ ఆరంగేట్రంలో శతకం సాధించిన అతిపిన్న వయస్సుడిగా కివీస్ ఆటగాడిగా నిలిచాడు. అంతే కాకుండా 82 బంతుల్లోనే సెంచరీ చేసిన అతను న్యూజిలాండ్ తరఫున ప్రపంచకప్‌లో అత్యంత వేగంగా శతకం చేసిన ఆటగాడిగానూ చరిత్ర సృష్టించాడు. అనంతరం శ్రీలంకపై దక్షిణాఫ్రికా కొత్త చరిత్ర సృష్టించింది. ఆ జట్టులో డికాక్, వాండర్‌డసెన్, మార్‌క్రమ్ సెంచరీలు బాదడంతో ఆ జట్టు ఏకంగా 428/5 స్కోరు చేసింది. ప్రపంచకప్ చరిత్రలోనే ఓ జట్టు చేసిన అత్యధిక స్కోరు ఇదే. అలాగే ఈ మెగా టోర్నీ చరిత్రలో ఒకే ఇనిననంగ్స్‌లో మూడు శతకాలు నమోదు చేయడం కూడా ఇదే మొదటిసారి. 49 బంతుల్లోనే సెంచరీ అందుకునన మార్‌క్రమ్ ప్రపంచకప్‌ల్లో అత్యంత వేగవంతమైన శతకం రికార్డును ఖాతాలో వేసుకున్నాడు.

ఈ ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ టీమ్ ఇండియా ఆటగాళ్లు కూడా కొన్ని రికార్డులు తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ టోర్నీలో ఆస్ట్రేలియాతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడింది అయితే ఈ మ్యాచ్‌లో వద్దనుకునే ఓ రికార్డును భారత్ సాధించింది. ఓ వన్డే మ్యాచ్‌లో భారత టాప్-4 ఆటగాళ్లలో ముగ్గు డకౌట్ కావడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో ఈషాన్, రోహిత్, శ్రేయస్ సున్నాకే వెనుదిగిన సంగతి తెలిసిందే. ఇక ఈ మ్యాచ్‌లోనే ఆసీస్ ఓపెనర్ వార్నర్.. ప్రపంచకప్‌లో తక్కువ ఇన్నింగ్స్ (19)ల్లో వెయ్యి పరుగులు సాధించిన ఆటగాడిగా సచిన్, డివిలియర్స్‌ను వెనక్కి నెట్టాడు. మరో వైపు పేసర్ స్టార్క్ ప్రంచకప్‌ల్లో తక్కువ ఇనిననంగ్స్ (19)ల్లో 50 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక అఫ్ఘాన్‌పై భారీ విజయంతో పాటు కొన్ని రికార్డులను భారత్ ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్‌శర్మ.. ప్రపంచకప్‌ల్లో అత్యధిక శతకాలు (7) చేసిన ఆటగాడిగా సచిన్ (6)ను వెనక్కి నెట్టాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా క్రిస్‌గెల్ (553)నూ రోహిత్ అధిగమించాడు.ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ (63 బంతుల్లో) రికార్డునూ సొంతం చేసుకున్నాడు. అలాగే ప్రపంచకప్‌ల్లో తక్కువ ఇన్నింగ్స్ (19)లోనే వెయ్యి పరుగులు పూర్తిచేసిన ఆటగాడిగా వార్నర్ సరసన రోహిత్ నిలిచాడు. ఇక పాక్‌తో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లో 300కు పైగా సిక్సర్లు కొట్టిన తొలి భారత బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. 157 వికెట్లతో ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్‌గా కుల్‌దీప్ ఘనత సాధించాడు. ఈ ప్రపంచకప్‌లో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో న్యూజిలాండ్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంటర్న్ ఓ రికార్డు అందుకున్నాడు. ఉప్పల్ స్టేడియంలో వన్డేలో అయిదు వికెట్లు తీసిన తలి బౌలర్‌గా లినిచాడు. ఇదే వేదికలో జరిగిన శ్రీలంక-పాక్ పోరులోనూ లంకపై పాక్ 345 పరుగుల ఛేదనతో ఐర్లాండ్ నెలకొల్పిన రికార్డును పాక్ తిరగరాసింది. ఈ మ్యాచ్‌లో శతకం చేసిన అబ్దుల్లా షఫీక్ ప్రపంచక్ ఆరంగేట్రం మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి పాక్ ఆటగాడిగా నిలిచాడు. ఇలా ఇవనపటికే ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి.

# మా ఓటమికి అదే కారణం: బాబర్ ఆజం

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ టోర్నీలో పాకిస్థాన్‌కు మరోసారి టీమిండియా చేతిలో పరాభవం ఎదురైంది. ఈ ఐసిసి ఈవెంట్ చరిత్రలో చిరకాల నరపత్యర్థిపై గెలవాలన్న పాక్ ఇంకోసారి భంగపాటుకు గురైంది. భారత్ వేదికగా పటిష్ట రోహిత్ సేన ముందు బాబర్ ఆజం బృందం తలవంచక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఓటమిపై స్పందించిన పాక్ కెప్టెన్ బాబర్ ఆజం స్పందిస్తూ మాకు శుభారంభమే లభించింది. నేను,ఇమామ్ కలిసి మెరుగైనభాగస్వామ్యం నమోదు చేశాం.ఇక రిజ్వాన్, నేనూ నార్మల్‌గా ఆడాలనుకున్నాం. కానీ అకస్మాత్తుగా మా బ్యాంటింగ్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. సరైన రీతిలో ఇన్నింగ్స్ ముగించలేక పోయాం. మేము ఇన్నింగ్స్ మొదలెట్టిన తీరుకు కనీసం 280-290 పరుగులు స్కోరు చేసేవాళ్లం. కొత్త బంతితో మా బౌలర్లు స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయారు అని పరాజయానికి కారణాలు విశ్లేషించారు. ఇక టీమిండియా సారథి అద్భుత రీతిలో బ్యాంగ్ చేశాడనన బాబర్.. సూపర్ ఇన్నింగ్స్ ఆడాడంటూ హిట్‌మ్యాన్‌ను ప్రశంసించాడు. కాగా ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజం 50 పరుగులు పూర్తిచేసుకోగానే సిరాజ్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు.

# అప్పుడు నా బౌలింగ్ అర్థం చేసుకోవడం వారికి కష్టమే: కుల్‌దీప్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్ వేదికగా పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బౌలర్లకు సహకారం లభించలేదని.. 270 పరుగులైనా చేజ్ చేసేందుకు అవకాశం ఉందని భారత క్రికెటర్ కుల్‌దీప్ యాదవ్ తెలిపాడు. పాకిస్థాన్‌పై ఒకే ఓవర్‌లో రెండు కీలక వికెట్లు పడగొట్టిన కుల్‌దీప్ ఈ ప్రపంచకప్‌లో అద్భుత బౌలింగ్‌తో అలరిస్తున్నాడు. అతడిబౌలింగ్‌లో స్వీప్‌షాట్లకు యత్నించి మరీ బ్యాటర్లు పెవిలియన్‌కు చేరడం గమనార్హం. పాక్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ కూడా ఇలానే స్వీప్ షాట్ కొట్టేందుకు యత్నించి బౌల్డయ్యాడు. ఇఫ్తికార్‌ను ఔట్ చేసేందుకు ఏదైనా ప్లాన్ చేశారు? అనే నరపశ్నకు కుల్‌దీప్ ఆసక్తిర సమాధానం ఇచ్చాడు. 'ఇఫ్తికార్ కోసం ఎలాంటి ప్రణాళికలు వేయలేదు. లెగ్ స్టంప్ మీదుగా బంతిని విసరాలని ప్రయత్నించా. అయితే గూగ్లీ పడింది. కానీ కాస్త దూరంగా పడిందనిపించింది. ఇలాంటి ఆల్‌ను స్వీప్ చేయాలంటే చాలా కష్టం. అయితే, ఇఫ్తికార్ వికెట్ లక్కీగా వచ్చింది. దీంతో మిగతా వారిపై ఒత్తిడి పెరిగిపోయింది. నా చేతి నుంచి బంతి విడుదలయ్యేటప్పుడు బ్యాటర్లు అర్థం చేసుకోవడం కష్టం. దానిని మామూలు షాట్‌గా ఆడదామా? స్వీప్ షాట్ కొడదామా? అనే సందిగ్ధత కలుగుతుంది. స్వీప్ షాట్‌కు నరపయత్నిస్తున్నారంటే వారికి ఆ షాట్ తెలిసి ఉంటుంది. అయితే ఎక్స్‌ట్రా బౌన్స్ అయిన బంతిని ఆడేందుకు వారు ఛాన్స్ తీసుకోరు. ఇదే విషయంపై నేను కెప్టెన్‌తో మాట్లాడా. అప్పుడే రెండు వికెట్లు ఒకే ఓవర్‌లో వచ్చాయి. సిరాజ్ బౌలింగ్‌లో బాబర్ వికెట్ రావడమే టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడంతో వారు కోలుకోలేకపోయారు. అయితే, ఇంత స్కోరుకే పరిమితంచేయాలని అనుకోలేదు. పిచ్‌ను బట్టి 270 పరుగులైనా ఛేదించవచ్చు. సింగిల్స్ చాలా సులువుగా వస్తాయి. వికెట్ తీయడమే చాలా కష్టం. ఫుల్లర్ డెలివరీలతో బ్యాటర్లు సులభంగా బౌండరీలు కొట్టేయగలరు. దీంతో లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశాం. మరీ ఎక్కువగా సీమ్‌కైనా, స్పిన్‌కైనా పిచ్ సహకారం లభిహించలేదు. అయితే, సింగిల్స్‌ను కట్టడి చేయడంతో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెరిగిపోయింది. ఆ తర్వాత వికెట్లు వాటంతటవే వచ్చేశాయి' అని కుల్‌దీప్ తెలిపాడు.

# ఇన్వెస్టర్ల కోసం 'ఫ్రేమ్‌వర్క్'ను తీసుకొచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 15:** జీవిత బీమా పథకాలు, ఎఫ్‌డి పెట్టుబడులు, షేర్ మార్కెట్లో పెట్టుబడులు ఇవన్నీ మన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం పెడుతూ ఉంటారు. అయితే ఈ పెట్టుబడుల నిర్వహణ, విత్‌డ్రా వంటి ఖాతాదారుడు బతికి ఉన్నంత వరకూ పర్లేదు కానీ, అనుకోని పరిస్థితుల్లో ఖాతాదారుడు మరణిస్తే వాటిని



ఉపసంహరించుకోవడం కష్టంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సెబి కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ ద్వారా పెట్టుబడిదారుడి మరణాన్ని నివేదించడానికి ఒక యంత్రాంగాన్ని ప్రవేశ పెట్టింది. కొత్త ఫ్రేమ్ వర్క్ జనవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి సహజ వ్యక్తులు అయిన పెట్టుబడిదారులు లేదా ఖాతాదారులతో ఇంటర్‌ఫేస్‌లను కలిగి ఉన్న నియంత్రిత సంస్థలు, నమోదిత మధ్యవర్తుల బాధ్యతలతో సహా కార్యాచరణ నిబంధనలను ఉంచింది. పెట్టుబడిదారుడి మరణాన్ని మరణించిన పెట్టుబడిదారుడి మరణ ధ్రువీకరణ పత్రం, పాన్‌తో పాటు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి ఏజెన్సీలకు నివేదించాలి. సెబి యొక్క తాజా నిబంధనల ప్రకారం పెట్టుబడిదారుడి మరణాన్ని జాయింట్ అకౌంట్ హోల్డర్లు, నామినీలు, న్యాయ ప్రతినిధి, కుటుంబసభ్యులు నివేదించవచ్చు. పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారం అందుకున్న తర్వాత సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పాన్‌తో పాటు మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ మోడ్ ద్వారా మరణ ధ్రువీకరణ పత్రాన్ని ధ్రువీకరించాలి. సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారాన్ని స్వీకరించిన తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం పొందే స్థితిలో లేకుంటే మరణించిన పెట్టుబడిదారుడికి సంబంధించి కెవైసి స్థితి ఫ్లాగ్ చేశారని, అది నామినీకి తెలియ చేయాలి. మరణ ధ్రువీకరణ పత్రం ధ్రువీకరణ తర్వాత కెఆర్ఎ కెవైసి రికార్డ్‌ను సిస్టమ్‌లో 'శాశ్వతంగా బ్లాక్ చేస్తుంది. అలాగే ఈ అప్ డేట్‌ను అన్ని లింక్ చేసిన మధ్యవర్తులకు తెలియ చేస్తుంది. కెఆర్ఎ బ్లాకింగ్‌కు సంబంధించిన ధ్రువీకరణ పొందాక అదే రోజున మరణించిన పెట్టుబడిదారుడి ఫోలియో ఖాతాలోని అన్ని డెబిట్ లావాదేవీల ను బ్లాక్ చేయాలి. షేర్ల బదలీ ప్రక్రియ గురించి కుటుంబ సభ్యుడు లేదా నామినీ ఏదైనా ఇతర నోటిఫైయర్‌కు 5రోజుల పాటు తెలియ చేస్తుంది. మరణ ధ్రువీకరణ పత్రం సమర్పణలో ఆలస్యమైతే సంబంధిత మధ్యవర్తి, సమా చారానికి సంబం ధించిన తదుపరి పని దినం నాటికి కెఆర్ఎ సిస్టమ్‌లో కెవైసి సవరణ అభ్యర్థనను సమర్పించాలి. పెట్టుబడిదారుడి మరణంపై సమాచారం స్వీకరించబడింది. నిర్ధారణ వేచి ఉంది అని వస్తుంది. తాజా సెబి సర్క్యులర్ ప్రకారం భౌతిక రూపంలో సెక్యూరిటీలను కలిగిఉన్న తమ పెట్టుబడిదారులకు అలాంటి కేంద్రీకృత యంత్రాంగానికి ప్రయోజనకరమైన ప్రాప్యతను అందించాలనుకునే లిస్టెడ్ కంపెనీలు తమ ఆర్‌టిఎల ద్వారా కెఆర్ఎతో కెనెక్టివిటీని ఏర్పాటు చేసుకోవచ్చు.

# మూడింతల రాబడినిచ్చిన 'ఫండ్స్'

**ముంబై, అక్టోబరు 15:** ప్రస్తుత కాలంలో చాలామంది స్టాక్ మార్కెట్‌లో తమ డబ్బును ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నప్పటికీ భయంతో వెనకడుగువేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకుంటున్నారు. చిన్న ఇన్వెస్టర్లు కూడా సిప్ రూపంలో పొదుపుకు అలవాటు పడుతున్నారు. పిల్లల చదువులు, సొంతింటి కల, వివాహం లేదా ఇతర అవసరాలకు డబ్బును దాచుకుంటున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చుల కారణంగా పిల్లల భవిష్యత్తు కోసం చాలా మంది మంచి ఫండ్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎస్‌బిఐ మాగ్నమ్ చిల్డ్రన్స్ బెనిఫిట్ ఫండ్ మూడేళ్లలోనే 3 రెట్లు రాబడిని అందించింది. ఇది లాక్ ఇన్ పిరియడ్ కలిగి ఉంటుంది. కనిష్టంగా 5 యేళ్లు దీనికి లాక్ ఇన్ పిరియడ్ ఉంటుంది. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు మంచి రాబడులను అందించేందుకు ఫండ్ మొత్తాన్ని ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడి పెడుతోంది. దీని ఎక్స్‌పెన్స్ రేషియో డైరెక్ట్ ప్లాన్ కింద 0.94 శాతంగా ఉంది. యేడాదిలోపు ఫండ్ నుంచి నిష్క్రమిస్తే 3 శాతం ఎగ్జిట్ లోడ్ చెల్లించాల్సి ఉంటుంది. ఎవరైనా ఇన్వెస్టర్ దీనిలో అత్యల్పంగా రూ.500 నుంచి తన సిప్‌ని ప్లాన్ చేసుకోవచ్చు. ఆగస్టు 31, 2023 నాటికి ఫండ్ కింద ఎసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ రూపంలో రూ.1,182.26 కోట్లను నిర్వహిస్తున్నారు. ఈ స్కీమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, కెమికల్, ఎఫ్ఎంసిజి, వాటి రంగాల్లో 29 కంపెనీల్లో పెట్టుబడులను కలిగి ఉంది. అలాగే 0.85శాతం డెట్ కింద ఇన్వెస్ట్ చేసింది. 16.28శాతం ఇతర అసెట్ క్లాస్‌లలో పెట్టుబడి పెట్టబడింది. ఫండ్ పనితీరును గమనిస్తే 29 సెప్టెంబరు 2020న స్కీమ్ ప్రారంభమైనప్పుడు ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టినట్లయితే, ప్రస్తుతం దాని విలువ రూ.30.10 లక్షలుగా ఉంది. అలాగే సిప్ ద్వారా నెలకు రూ.10వేల పెట్టుబడి పెట్టిన వ్యక్తి మొత్తం రూ.3.60 లక్షల పెట్టుబడితో మూడేళ్లలో రూ.5.41 లక్షలు పొందేవారు.




# బ్యాంకు లాకర్‌లో ఇవి పెట్టడం నిషేధం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** మనలో చాలా మంది బ్యాంకు లాకర్లను వినియోగిస్తుంటారు. విలువైన బంగారం వస్తువులు, డాక్యుమెంట్ల కోసం ఎక్కువ మంది వీటిని తీసుకుంటూ ఉంటారు. కొందరు కరెన్సీ నోట్ల కట్టలను కూడా ఉంచుతారు. లాకర్ నిబంధనలను ఆర్‌బిఐ ఇటీవల సవరించింది. ఈ మేరకు కస్టమర్లతో నూతన లాకర్ ఒప్పందం చేసుకోవాలంటూ 2023 డిసెంబరు 31 వరకు గడువు ఇచ్చింది. చట్టబద్ధమైన వాటి నిల్వ కోసమే బ్యాంకు లాకర్ వినియోగించుకోవాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అందుకని లాకర్ వినియోగదారులు, నిబంధనల మేరకే నడుచుకోవాలి. నిబంధనల ప్రకారం, ఆభరణాలు, డాక్యుమెంట్లను లాకర్లలో పెట్టుకోవచ్చు. కానీ నగదును ఉంచకూడదు. అలాగే ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ వంటి వాటిని కూడా లాకర్లలో పెట్టకూడదు. లాకర్‌లో పెట్టడానికి అనుమతి ఉన్నవి కూడా జాగ్రత్తగా పదిల పరచుకోవాలని లాకర్ నిబంధనలు సూచిస్తున్నాయి. డాక్యుమెంట్లు అయితే లామినేట్ చేసి పెట్టుకోవాలి. జ్యుయెల్లరీ అయితే ప్లాస్టిక్ లేదా మెటల్ బ్యాక్సుల్లో పెట్టి ఉంచుకోవచ్చు. లాకర్‌లో ఉంచినవాటికి నష్టం ఏర్పడితే అన్ని సందర్భాల్లోనూ బాధ్యత బ్యాంకులపై వేయడానికి కుదరదు.



బ్యాంకు నిర్లక్ష్యం, ఉద్యోగుల మోసం వల్ల నష్టం ఏర్పడితే పరిహారం పొందొచ్చు. దోపిడీ, అగ్ని ప్రమాదాల వంటి వాటి కారణంగా లాకర్‌లో ఉంచిన వాటికి నష్టం జరిగితే పరిహారం పొందొచ్చు.

# వాణిజ్యం

# ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో డబ్బు ఆదా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఈ రోజుల్లో చాలా మంది ఉద్యోగులు చేస్తున్న తరుణంలో తమ బ్యాంకుల నుంచి క్రెడిట్ కార్డులను పొందుతున్నారు. వీటి ద్వారా బహుమతులు, తగ్గింపులను పొందుతున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ఇంధన భారాన్ని తగ్గించుకునేందుకు ఫ్యూయెల్ కార్డులను ఎంపిక చేసుకుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మారేంత వరకు కార్లు, టూవీలర్లకు తప్పకుండా పెట్రోల్, డీజిల్ కొనుగోలు తప్పనిసరి. అయితే మీరు ఇంధన క్రెడిట్ కార్డుని ఉపయోగించడం ద్వారా కచ్చితంగా ఇంధన ఖర్చులను తగ్గించుకోవచున. ఇవి తగ్గింపులు, ఉత్తేజకరమైన రివార్డులు, ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపులను పొందడంలో వాహనదారులకు సహాయపడతాయి. బిపిసిఎల్, ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం వంటి చమురు కంపెనీలు బ్యాంకుల భాగస్వామ్యంతో ఫ్యూయెల్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో ప్రయాణ బీమా, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, హోటల్ స్టే, డైనింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా కస్టమర్‌లు పొందవచ్చు. ఇంధన క్రెడిట్ కార్డులను పొందడానికి వేర్వేరు బ్యాంకులు వివిధ అర్హత ప్రమాణాలను కలిగి ఉన్నాయి. కాబట్టి ముందుగాబ్యాంకును సంప్రదించి మీరు అర్హులో కాదో తెలుసుకోవడం ఉత్తమం. వీటి ప్రయోజనాలను పరిశీలిస్తే, ఫ్యూయెల్ కార్డులు మీరు ఇంధనాన్ని కొనుగోలు చేసిన ప్రతిసారీ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఉచిత ఇంధనం, గిఫ్ట్ వోచర్‌లు, ట్రావెల్ రివార్డులు, క్యాష్‌బ్యాక్‌తో పాటు మరిన్నింటిని పొందడానికి రీడీమ్ చేయగల రివార్డ్ పాయింట్‌లను అందిస్తాయి. ఈకార్డులు సర్‌ఛార్జ్ మినహాయింపులను కూడా అందిస్తాయి. వీటిలో ప్రతి ఇంధన చెల్లింపులపై ఒకశాతం నుంచి 2.5శాతం వరకు ఆదా చేసుకోవచ్చు. ముందుగా ఆఫర్‌లు,ప్రయోజనాలు, వడ్డీరేటు, ఫీజులు అర్హత ప్రమాణాలను సరిపోల్చడం ఉత్తమ మార్గం.

# ఎన్ఆర్ఐలకు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలు!

**ముంబై, అక్టోబరు 15:** భారతీయ బీమా సంస్థలు ఏదైనా గ్లోబల్ లోకేషన్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు ప్రత్యేక బీమా పథకాలను అందిస్తున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, భారతీయ మూలాల ప్రజలు వారి కుటుంబ అవసరాలను తీర్చడానికి బీమా పథకాలు పొందేందుకు అవకాశం ఇస్తుంది. ఫెమా చట్టం ప్రకారం భారతీయ జీవిత బీమా కంపెనీల్లో బీమా పొందిన వ్యక్తులు భారతదేశంలో నివసించాల్సిన అవసరం ఉండదు. ఎన్ఆర్ఐల కోసం భారతీయ జీవిత బీమా కంపెనీలు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలను పొందేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ పథకాల వల్ల పాలసీ ఫీచర్లతో పాటు ప్రీమియం రేట్లు ఇతర కంపెనీలతో బేరీజు వేయడానికి ఉపయోగపడతాయి. అయితే ఎన్ఆర్ఐ జీవిత బీమా పొందాలంటే వారి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్యుమెంట్లు బీమా సంస్థకు అందించాల్సి ఉంటుంది. భారతదేశంలోని బీమా సంస్థల ద్వారా బీమా పొందిన ఎన్ఆర్ఐకు ప్రీమియం రేట్లు వారు నివసించే దేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. ఒక్కోసారి నివసించే దేశాన్ని ఒట్టి బీమా సంస్థలు పాలసీను కూడా తిరస్కరించే అవకాశం ఉంటుంది. తక్కువ రిస్క్ ఉండే దేశాల్లో నివసించే ఎన్ఆర్ఐలు ఎలాంటి అడ్డంకులు లేకుండా పాలసీను పొందవచ్చు. ప్రమాదకర దేశాలు నిత్యం




రాజకీయ అస్థిరతతో ఉంటాయి. అందువల్ల నివాసితులను ప్రభావితం చేసేలా పౌర సంఘర్షణలతో పాటు హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం ఉంటుంది. ఎన్ఆర్ఐలు భారతీయ బీమా సంస్థల్లో పాలసీను తీసుకుంటే కొన్ని మినహాయింపులను పరిశీలించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా పన్ను మినహాయింపులను సరి చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే బీమా మెచ్యూర్ అయ్యాక పన్ను మినహాయింపుల కారణంగా గణనీయమైన రాబడిని పొందవచ్చు. అయితే ఈ పన్ను మినహాయింపులు వాళ్ల నివసించే దేశానికి అనుగుణంగా ఉంటుంది. ప్రీమియం చెల్లింపులను ఖాతాదారులు విదేశీ కరెన్సీలో లేదా నాన్ రెసిడెంట్ ఆర్డనీరి ఖాతా (ఎన్ఆర్ఒ), నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నెల్ (ఎన్ఆర్ఇ), ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (ఎఫ్‌సిఎన్ఆర్) ఖాతాలతో సహా వివిధ భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా చేయవచ్చు. ముఖ్యంగా పాలసీ డాక్యుమెంట్లు మనం ప్రీమియాన్నిఎలా చెల్లించాలో నిర్ధారిస్తాయి. బీమా పాలసీ విదేశీ కరెన్సీలో నిర్ణయిస్తే ప్రీమియంలు ఎన్ఆర్ఐ ఖాతా ద్వారా సేకరిస్తారు. అలాగే డెత్ క్లెయిమ్ చేయాలంటే నామినీ పాలసీ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన తుది మెచ్యూరిటీలకు సంబంధించి అవి పేర్కొన్న కరెన్సీలో అందిస్తారు. డెత్ క్లెయిమ్‌కు సంబంధించి పేర్కొన్న అన్ని వివరాలను నామినీ అందించాలి. ముఖ్యంగా ఎన్ఆర్ఐ మరణించిన దేశంలోని భారత రాయబారి కార్యాలయం ధ్రువీకరించిన మరణ ధ్రువీకరణ పత్రం అందించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14